ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
శ్రీకాకుళం
epaper.vaartha.com WWW.VAARTHA.COM
: fb.com/vaartha Digital
Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
18-8-2026 మంగళవారం సంపుటి: 32 సంచిక: 199 పేజీలు: 16 వెల: 6.50

**ప్రజాప్రతినిధులపై 4,192 కేసులు**

**రాహుల్ గాంధీకి సుప్రీంలో ఊరట** 5లో



## దిగి వచ్చిన సోరెన్

**జార్ఖండ్‌లో ఉద్యోగార్థులు, విద్యార్థుల విజయం**

**జెపిఎస్‌సి- సిజిఎల్ పరీక్షలు రద్దు**



**రాంచి, ఆగస్టు 17:** ఉద్యోగార్థుల ఆందోళనల నేపథ్యంలో జార్ఖండ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జార్ఖండ్ స్టాఫ్ సెలెక్షన్ కమిషన్-కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవల్ పరీక్షలను రద్దు చేయాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ సోమవారం ప్రకటించారు. రాంచీలో మూడు వారాలకు పైగా ఆందోళన చేస్తున్న ఉద్యోగార్థుల ప్రధాన డిమాండ్లలో ఈ పరీక్షల రద్దు కూడా ఉంది. నేడు కేబినెట్ జెఎస్ఎస్‌సి సిజిఎల్ పరీక్షలను కూడా రద్దు చేయాలని నిర్ణయించింది. అంతేకాకుండా 2014 నుంచి ఇప్పటివరకు జరిగిన చిన్నా, పెద్దా అన్ని తప్పిదాలపై సమగ్ర విచారణ నిర్వహిస్తామని సోరెన్ తెలిపారు. గిదీశిలికు సంబంధించిన అన్ని కార్యకలాపాలు రద్దుఈ వ్యవహారంలో టిడిపిఎల్ సంస్థకు సంబంధించిన అన్ని కార్యకలాపాలను రద్దు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. టిడిపిఎల్ నిర్వహించిన పరీక్షలు, ప్రకటించిన ఫలితాలు, ఎంపికైన అభ్యర్థులు, పరీక్షలకు హాజరైన అభ్యర్థులు, అలాగే సంస్థ చేపట్టిన ఇతర అన్ని కార్యకలాపాలను రద్దు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు.

సమస్యకు సంబంధించిన అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని టిడిపిఎల్‌కు సంబంధించిన ప్రతిచర్యనూ రద్దు చేయాలని నిర్ణయించాం"అని హేమంత్‌సోరెన్ వెల్లడించారు. జిపిఎస్‌సి, జెపిఎస్‌సి సంస్కరణా మంచ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరసనలు సోమవారం 24వరోజుకు చేరుకున్నాయి. తమ డిమాండ్లను ఈనెల18 లోగా పరిష్కరించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని నిరసనకారులు ఇప్పటికే హెచ్చరించారు. ఇందులో భాగంగా ఈనెల 20నముఖ్యమంత్రి నివాసాన్ని ముట్టడిస్తామని కూడా ప్రకటించారు.

# ధైర్యముంటే అసెంబ్లీకి రండి



**వైసిపికి సిఎం చంద్రబాబు సవాల్**

**డిఎస్సీ నియామకాల్లో డీవియేషన్ లేదు**

**నియామక ప్రక్రియ వివరాలన్నీ ఆన్‌లైన్‌లోనే**

**డిఎస్సీపై వైసిపివి హిట్ అండ్ రన్ చర్యలు**

**ఒడిశా కూలీలు, 90యేళ్ల వృద్ధులు జెన్జీలతో జగన్ ఫేక్ ప్రదర్శనలు**

**శాసనసభలో మెగా డిఎస్సీ నియామకాలపై సిఎం చంద్రబాబు**

**విజయవాడ, ఆగస్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** మెగా డిఎస్సీ నియామకాల్లో ఎక్కడా డీవియేషన్ లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నియామక ప్రక్రియకు సంబంధించిన వివరాలన్నీ పారదర్శకంగా ఆన్ లైన్‌లోనే ఉంచామన్నారు. వైసిపి నేతలు హిట్ అండ్ రన్ చర్యలతో దీనిపై దుష్ప్రచారం చేస్తున్నారని సిఎం ఆక్షేపించారు. డిఎస్సీ నియామకాల అంశంపై శాసనసభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ "మంచి విద్య, నైపుణ్యాలు అందిస్తే అత్యుత్తమ మానవ వనరులుగా విద్యార్థులు తయారవుతారని మేం విశ్వసించాం. దానికి అనుగుణంగానే చర్యలు తీసుకున్నాం. ఐటీని ప్రోత్సహించటం ద్వారా టెక్నాలజీలో ప్రపంచంలోనే అత్యుత్తమ మానవ వనరుల్ని తయారు చేశాం. విద్య రంగాన్ని తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ప్రోత్సహించింది. రెసిడెన్షియల్ పాఠశాల ద్వారా నాడు ఎన్టీఆర్ సంస్కరణలు తెచ్చారు. మహిళలకు ఉన్నత విద్యావకాశాలు కల్పించేందుకు మహిళా యూనివర్సిటీ ఏర్పాటు చేసింది మొదట ఎన్టీఆరే. నేను సిఎం అయిన తొలినాళ్లలోనే ఉమ్మడి రాష్ట్రంలో పాఠశాల లేకపోవటంపై తక్షణ చర్యలు తీసుకున్నాం. ప్రతీ కిలోమీటరుకు ఓ ప్రాథమిక పాఠశాల, ప్రతీ మండలానికి ఓ జూనియర్ కాలేజి, ఇంజనీరింగ్ కాలేజీ, జిల్లాకు మెడికల్ కాలేజిని ఏర్పాటు చేశాం. విద్యా ప్రమాణాలు పెంచితేనే అభివృద్ధి సాధ్యం అవుతుంది. ఉపాధ్యాయుల నియామకాలు చేయని 2019-24 మధ్య ఉన్న పాలకులు విద్యారంగంపై డబ్బాలు కొట్టుకున్నారు. ఇప్పటి వరకూ 14 డిఎస్సీలు జరిగితే, టిడిపి, ఎన్డీయే హయాంలో 11డిఎస్సీల ద్వారా ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాం. ఇంత వరకూ అవినీతి జరిగిందని ఒక్కరు కూడా ఫిర్యాదు చేయలేదు. పాఠశాలలకు విద్యార్థుల హాజరు పెంచాలనే లక్ష్యంతో గతంలో డ్రై రేషన్ కూడా అందించాం. మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా రాష్ట్రంలో నాడు టిడిపినే ప్రవేశపెట్టింది. ఇంటర్ విద్య వరకూ ఈ పథకాన్ని విస్తరించాం. మహిళలకు విద్యలో కూడా రిజర్వేషన్ కల్పించేలా నిర్ణయం తీసుకున్నాం. ఉపాధ్యాయుల బదిలీని పారదర్శకంగా చేసేందుకు ప్రత్యేకంగా ఓ చట్టమే తీసుకువచ్చాం. గడచిన 30 యేళ్లుగా విద్యారంగంలో వినూత్న సంస్కరణల ద్వారా మార్పులు తెచ్చాం. ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ స్కూళ్లలో ఐఐటీ, ఐఐఎం లాంటి విద్యా సంస్థలు సహా పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నాం. 2019-24 మధ్య 1012 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ స్కూళ్లకు రావటం మానేశారు. అందుకే తల్లికి వందనం పేరిట పిల్లలందరికీ ఆర్థికసాయం అందించేలా మేం నిర్ణయం తీసుకుని అమలు చేశాం. రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పెంచటంతో 1 లక్ష మందికి పైగా విద్యార్థులు ప్రైవేటు స్కూళ్ల నుంచి ప్రభుత్వ స్కూళ్లకు వచ్చార్ను అని వివరించారు.

"గత పాలకులు 5 ఏళ్ల పాటు ఒక్క టీచర్ నియామకాన్ని కూడా చేపట్టలేదు. మేం అధికారంలోకి వస్తూనే తొలి సంతకం చేసి మెగా డిఎస్సీతో 15,941 ఉద్యోగాలను భర్తీ చేశాం. కేవలం >>2

## బిజెపి జాతీయ ఉపాధ్యక్షులుగా పురందేశ్వరి, రామ్‌మాధవ్



**కొత్త కార్యవర్గంలో ఎపి నేతలకు చోటు**

**అన్ని విభాగాల సంయుక్త కార్యదర్శిగా విష్ణువర్ధన్ రెడ్డి**

**13 మంది ఉపాధ్యక్షులు, 8 మంది ప్రధానకార్యదర్శులు**

**జాబితా విడుదల చేసిన అధ్యక్షుడు నితిన్ నబీన్**





విష్ణువర్ధన్ రెడ్డి

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సోమవారం పార్టీ కొత్త జాతీయ పదాధికారులను ప్రకటించారు. వసుంధర రాజే సింధియా, తీర్థ్ సింగ్ రావత్, రామ్‌మాధవ్, బైజయంత్ పాండా, దగ్గుబాటి పురందేశ్వరి, రేఖా వర్మ, వర్షాబెన్ నరేంద్రభాయ్ దోషి, భారతి ప్రవీణ్ పవార్, మన్ప్రీత్ సింగ్ బాదల్, లాల్ సింగ్ ఆర్య, ఎం.నాగరాజా, తారిఖ్ మన్సూర్, మధుచంద్రకర్‌లను జాతీయ ఉపాధ్యక్షులుగా నియమించారు. వినోద్ తావ్డే, స్మృతి ఇరానీలను జాతీయ ప్రధాన కార్యదర్శులుగా నియమించారు. పీయూష్ గోయల్‌కు జాతీయ కోశాధికారి బాధ్యతలు అప్పగించారు. జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత వ్యవహారాలు)గా బీఎల్ సంతోష్‌ను కొనసాగించారు. మొత్తం ఎనిమిది మంది జాతీయ ప్రధాన కార్యదర్శులతో కూడిన కొత్త బృందంలో మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ, మాజీ త్రిపుర ముఖ్యమంత్రి బిప్లబ్ కుమార్ >>2

## ఎల్‌నినోతో వర్షాభావం

**సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు**

**ఎల్‌నినోపై ప్రజలకు అవగాహన కల్పించాలి**

**తాగునీటికే తొలి ప్రాధాన్యం.. ఆతర్వాతే సాగుకు..**

**శాసనసభలో ఎల్ నినోపై స్వల్పకాలిక చర్చలో సిఎం చంద్రబాబు** 3లో

# యేటా డిఎస్సీ

**ఉపాధ్యాయ నియామకాలు చేపడతాం**

**అసెంబ్లీలో మంత్రి నారా లోకేష్ ప్రకటన**

**మెగా డిఎస్సీ 2025పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్**

**సభకు వస్తే, డిఎస్సీపై చర్చకు సిద్ధమని జగన్‌కు సవాల్**



**విజయవాడ, ఆగస్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** మెగా డిఎస్సీ జరుగకుండా చేయాలని ప్రత్యర్థి రాజకీయ పార్టీల నేతలు కుట్రలపై కుట్రలు చేశారని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆరోపించారు. డిఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత వైఎస్సార్సీపీ నాయకులు కావాలని 141 కేసులు పెట్టారని మంత్రి లోకేశ్ ధ్వజమెత్తారు. అయినా పారదర్శకంగా నిర్వహించడం వల్ల డిఎస్సీని పూర్తి చేశామని వెల్లడించారు. మెగా డిఎస్సీ 2025 నిర్వహణపై సోమవారం మంత్రి లోకేశ్ శాసనసభలో పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. కూటమి సర్కార్ టీచర్లను సింగపూర్, ఫిన్లాండ్ దేశాలకు పంపిస్తే గత వైఎస్సార్సీపీ సర్కార్ వైన్ షాప్‌ల ముందు నిలబెట్టిందని మండిపడ్డారు.

అనంతరం మెగా డిఎస్సీ 2025 నియామక ప్రక్రియపై మంత్రి లోకేశ్ అసెంబ్లీలో మాట్లాడుతూ, ఈ ప్రక్రియను అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించామని తెలిపారు. ఎన్నికలకు ముందే తాము ప్రతి యేటా డిఎస్సీ నియామకాలు చేపడతామని హామీ ఇచ్చామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. కేవలం 148 రోజుల్లోనే మొత్తం డీఎస్సీ నియామక ప్రక్రియను పూర్తి చేశామని ఆయన చెప్పారు.

విద్యాశాఖలో టీడీపీ ప్రభుత్వం అనేక సంస్కరణలను అమలు చేసిందని, ఉపాధ్యాయుల నియామకాలు, బదిలీలలో పారదర్శకత ఉండాలని ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ వహించారని ఆయన వెల్లడించారు. ఇప్పటివరకు తమ ప్రభుత్వం 1.80 లక్షల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిందని ఆయన గుర్తు చేశారు. తమ ప్రభుత్వం ఉపాధ్యాయులను శిక్షణ కోసం సింగపూర్, ఫిన్లాండ్ దేశాలకు పంపితే, గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం మాత్రం వారిని మద్యం దుకాణాల >>2

## గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్‌గా కొణిదెల నాగబాబు



**కేబినెట్ హోదా కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు**

**విజయవాడ, ఆగస్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో పచ్చదనం, అటవీ విస్తీర్ణం, పర్యావరణ పరిరక్షణకు మరింత ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 'ఆంధ్రప్రదేశ్ సొసైటీ ఫర్ గ్రీనింగ్ అండ్ రీఫారెస్టేషన్ ఫర్ ఎకలాజికల్ ఎన్‌రిచ్‌మెంట్ (ఎపి గ్రీన్) ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు కొణిదెల నాగేంద్రరావు (నాగబాబు)ని నామినేట్ చేస్తూ రాష్ట్ర పర్యావరణ, అటవీ శాఖ సోమవారం జిఒ ఆర్‌టి నం.93 జారీ చేసింది. ఈ నియామకంతోపాటు, ఎపి గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్‌పర్సన్‌గా నాగేంద్రరావుకి క్యాబినెట్ హోదా కల్పిస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

**2047 నాటికి 50శాతం గ్రీన్ కవర్ లక్ష్యం:** ఆంధ్రప్రదేశ్‌లో అటవీ పరిరక్షణ, పచ్చదనం పెంపు కలిపి రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో 50 శాతానికి పెంచడం ఎపి గ్రీన్ ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించింది. ఈ లక్ష్యాన్ని 2047 నాటికి సాధించే దిశగా ఎపి గ్రీన్ పనిచేయనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ఎపి గ్రీన్ గవర్నింగ్ బోర్డు, ఎగ్జిక్యూటివ్ కమిటీతో పాటు జిల్లాస్థాయిలో పాలక మండళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. >>2

**పంచాయతీరాజ్ ఎఇ ఫ్యామిలీ**

## గోదావరిలో దూకి ఆత్మహత్యాయత్నం

**మనవడిని కాపాడిన మత్స్యకారులు**

**నూకరాజు, భార్య మీనా, కూతురు సౌజన్య గల్లంతు**

**సూసైడ్ లెటర్ కలకలం..**

**సమగ్ర విచారణ జరపాలని డి.సిఎం పవన్ ఆదేశం**



నూకరాజు(ఫైల్)

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, ఆగస్టు17,ప్రభాతవార్త:** తూర్పుగోదావరి జిల్లాలో సంచలనం సృష్టించిన పంచాయతీ రాజ్ ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్యాయత్నం ఘటనలో కీలక పరిణామం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులతో కలిసి గోదావరిలోకి దూకిన నూకరాజు రాసినట్లు చెబుతున్న సూసైడ్ లెటర్ వెలుగులోకి రావడం తీవ్ర కలకలం రేపుతోంది. లేఖలో పేర్కొన్న అంశాలు ప్రస్తుతం పోలీసుల దర్యాప్తులో కీలకంగా మారాయి. రాజమహేంద్రవరం సమీపంలోని గోదావరి నదిలోకి పంచాయతీరాజ్ >>2

## చర్చలు విఫలం

**మూడో దశకు జూడాల సమ్మె**

**అత్యవసర సేవలు నిలిపివేత**

**ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టిన సర్కార్**

**గుంటూరు మెడికల్ , ఆగస్టు 17, ప్రభాత వార్త:** పీజీ వైద్యులకు సముచితమైన ఉపకార వేతనం పెంపుతోపాటు ఇతర న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ జూనియర్ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న రాష్ట్రవ్యాప్త సమ్మె సోమవారం ఎనిమిదో రోజుకు చేరుకుంది. మూడో దశ ఆందోళన తొలిరోజు కావడంతో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలలు, బోధనాసుపత్రుల్లో జూనియర్ వైద్యులు అత్యవసర సేవల నుంచి కూడా వైదొలిగారు. ఇప్పటివరకు అత్యవసరం కాని వైద్య సేవలను మాత్రమే నిలిపివేసిన జూనియర్ వైద్యులు అత్యవసర వైద్య సేవలను యథావిధిగా అందించారు. అయితే ఆగస్టు11న ప్రభుత్వ అధికారులతో జరిగిన చర్చలు విఫలం కావడంతోపాటు, తదుపరి చర్చలకు ప్రభుత్వం నుంచి ఎలాంటి పిలుపు రాకపోవడంతో మూడో దశ ఆందోళనకు శ్రీకారం చుట్టారు.

**గుంటూరులో కొనసాగిన ఆందోళన:** గుంటూరు వైద్య కళాశాలలో అంతర్గత వైద్య శిక్షణార్థులు, పీజీ వైద్యులు, ప్రత్యేక వైద్య విభాగాల పీజీ వైద్యులు, సీనియర్ నివాస వైద్యులు సమ్మెలో పాల్గొన్నారు. గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల పర్యవేక్షకుల కార్యాలయం సమీపంలో ఆందోళన కొనసాగించారు. సమ్మెలో భాగంగా చేపట్టిన స్వచ్ఛంద రిలే నిరాహార దీక >>2





## గేట్‌వే ఆఫ్ ది ఈస్ట్

**ఇక విమానయానానికి సిద్ధం**

**అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంలో వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభం**

**ఉత్తరాంధ్ర అభివృద్ధి గమ్యానికి కొత్త రెక్కలు: డి.సిఎం పవన్ కల్యాణ్**

**విజయనగరం, ఆగస్టు 17 ప్రభాతవార్త:** జీఎంఆర్ విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ అభివృద్ధి చేసిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభించింది. దీంతో ఉత్తర ఆంధ్రప్రదేశ్‌లో కనెక్టివిటీ, ఆర్థిక అవకాశాలు, ప్రాంతీయ అభివృద్ధిలో నూతన శకం ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్ విమానయాన రంగంలో ఇది ఒక కీలక మైలురాయిగా నిలిచింది. దేశీయ, అంతర్జాతీయ విమాన ప్రయాణాలకు రాష్ట్రాన్ని తూర్పు ముఖద్వారంగా మరింత బలోపేతం చేస్తోంది. విమానాశ్రయం వాణిజ్య కార్యకలాపాల ప్రారంభం పలు చారిత్రాత్మక తొలి విమాన సర్వీసులతో ఘనంగా జరిగింది. దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసుల ద్వారా >>2

**వెలుగొండ ప్రాజెక్టు టన్నెల్-2లో విషాదం**

## హైడ్రాలిక్ వాహనం తగిలి కార్మికుడు మృతి



మోంటిలాల్(ఫైల్)

**పెద్దదోర్నాల, ఆగస్టు 17, ప్రభాతవార్త:** వెలిగొండ ప్రాజెక్టు టన్నల్ - 2 లో సోమవారం తెల్లవారుజామున విషాదకర ఘటన చోటు చేసుకుంది. టన్నల్లో చిక్కుపోయిన టన్నెల్ బోరింగ్ మిషన్(టిబిఎం) జరుగుతున్న సమయంలో సోమవారం తెల్లవారుజామున ప్రమాదం జరిగింది. టిబి ఎం పనుల్లో ఉపయోగిస్తున్న హైడ్రాలిక్ మిషన్ వాహనం అక్కడ పడు కొని ఉన్న కార్మికుని ఢీకొని తొక్కటముతో శరీరము లోపల తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ప్రమాదంలో ఉత్తరప్రదేశ్ కు చెందిన కార్మికుడు మోంటిలాల్ (18) తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే తోటి కార్మికులు, ఇంజనీరింగ్ అధికారులు దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యులు అత్యవసర చికిత్స అందించినప్పటికీ పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మోంటిలాల్ మృతి చెందాడు. ఈనెల 22న కృష్ణా జలాలను సొరంగాలద్వారా నల్లమల సాగర్ రిజర్వాయర్‌కు చేరవేసేందుకు ట్రయల్ రన్ చేసినందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈలోగా మిగిలి ఉన్న పనులను యుద్ధప్రాతిపదికన రేయింబవళ్లు పనులు వేగవంతముగా చేస్తున్న తరుణంలో ఈ ప్రమాదం చోటుచేసుకోవడం కార్మిక వర్గాల్లో ఆందోళనకు కారణమైంది. మృతుని కుటుంబానికి తగిన పరిహారం అందించి బాదిత కుటుంబాన్ని ఆదుకోవాలని కార్మికులుకోరుతున్నారు. సమాచారం అందుకున్న ఎర్రగొండపాలెం సిఐ కే.అజయ్‌కుమార్, ఎస్సై ఎస్ వెంకటరమణయ్య ఆస్పత్రిలో మాంటిలాల్‌ను, సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్కాపురం ఏరియా వైద్యశాలకు తరలించారు.

18-8pg2exHMNWJQE.qxd:18-8pg2exHMNWJQE.qxd 1/1/02 6:51 AM Page 1



# బిజెపి జాతీయ ఉపాధ్యక్షులుగా పురందేశ్వరి, రామ్‌మాధవ్

>> దేబ్‌లకు చోటు కల్పించారు.బీఎల్ సంతోష్‌కు ముంబై కేంద్రంగా పనిచేసే సంయుక్త ప్రధాన కార్యదర్శి శివ్ ప్రకాశ్, చండీగఢ్ కేంద్రంగా పనిచేసే సౌదాన్ సింగ్ సహకారం అందించనున్నారు. ఇటీవల ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కు రాజీనామా చేసిన సందీప్ పాఠక్‌ను బీజేపీ జాతీయ కార్యదర్శిగా నియమించడం కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈశాన్య రాష్ట్రాల సమన్వయకర్తగా సంబిత్ పాత్రాకు బాధ్యతలు అప్పగించారు.2027 ఎన్నికలే లక్ష్యంగా పునర్వ్యవస్థీకరణ2027లో జరగనున్న కీలక రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ సన్నద్ధమవుతున్న నేపథ్యంలో ఈ సంస్థాగత మార్పులు చోటుచేసుకున్నాయి. ఉత్తరప్రదేశ్, పంజాబ్ సహా పలు రాష్ట్రాల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ నాయకత్వం కొత్త బృందాన్ని ఏర్పాటు చేసింది. 2029 లోక్‌సభ ఎన్నికలకు దీర్ఘకాలికంగా పార్టీని సిద్ధం చేసే వ్యూహంలో భాగంగానూ ఈ మార్పులను పరిశీలిస్తున్నారు. ఇప్పటికే బీజేపీ రాష్ట్ర స్థాయిలోనూ సంస్థాగత మార్పులకు శ్రీకారం చుట్టింది. పంజాబ్‌లో 2027 అసెంబ్లీ ఎన్నికలకు సన్నద్ధమవుతున్న పార్టీ ఇటీవల మొత్తం 36 సంస్థాగత జిల్లాలకు ఇన్‌చార్జ్‌లను నియమించింది.కొత్తగా నియమితులైన జాతీయ పదాధికారులకు ప్రధాని నరేంద్ర మోడీ అభినందనలు తెలిపారు. సంస్థాగత అనుభవం, ఉత్సాహం, క్షేత్రస్థాయి అనుసంధానం కలిగిన కొత్త బృందం పార్టీని మరింత బలోపేతం చేస్తుందని, ప్రజాసేవపై దృష్టి సారిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.అనుభవజ్ఞులతో పాటు యువతకు చోటుబీజేపీ కొత్త జాతీయ బృందంలో అనుభవజ్ఞులైన నేతలతో పాటు యువతకు కూడా ప్రాధాన్యం ఇచ్చారు. ప్రాంతీయ ప్రాతినిధ్యానికి పెద్దపీట వేశారు. 16 మంది జాతీయ కార్యదర్శుల బృందంలో కవితా పాటిదార్, కె. సురేంద్రన్, సందీప్ పాఠక్, మనోజ్ తిగ్గా తదితర కొత్త ముఖాలకు చోటు కల్పించారు.మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ కీలక సంస్థాగత బాధ్యతలోకి తిరిగి రావడం విశేషం. రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజే సింధియాను జాతీయ ఉపాధ్యక్షురాలిగా కొనసాగించారు.13 మంది జాతీయ ఉపాధ్యక్షుల్లో ఆరుగురు మహిళలు ఉండటం ద్వారా పార్టీ అగ్రస్థాయి సంస్థాగత పదవుల్లో మహిళలకు మరింత ప్రాధాన్యం ఇచ్చినట్లు స్పష్టమవుతోంది. కొత్త బృందంలో నలుగురు మహిళా కార్యదర్శులు, ఒక మహిళా ప్రధాన కార్యదర్శి ఉన్నారు. ముస్లిం సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు నేతలకు కూడా కొత్త బృందంలో స్థానం కల్పించారు.

భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ కార్యవర్గంలో ఆల్ సెల్స్ జాయింట్ కోఆర్డినేటర్‌గా ఎస్. విష్ణువర్ధన్ రెడ్డికి బాధ్యతలు దక్కాయి. జాతీయ స్థాయిలో పార్టీ కీలక పదవికి ఎదిగిన ఆయన కృషి వెనుక దశాబ్దాల పాటు ఆయన సాగించిన నిరంతర , సంస్థాగత శ్రమ దాగి ఉంది. 1978 అక్టోబర్ 2న ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధమున్న కుటుంబంలో జన్మించిన ఆయన, అఖిల భారత విద్యార్థి పరిషత్ ద్వారా అతి చిన్న వయసులోనే ప్రజాజీవితంలోకి అడుగుపెట్టారు. 1992లో కదిరి తాలూకా కార్యదర్శిగా ప్రారంభమై అనంత్ పూర్ జిల్లా కన్వీనర్, ఉమ్మడి ఏపీ కార్యదర్శిగా మరియు ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా 1998 వరకు విద్యార్థి ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారు.

## గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్‌గా కొణిదెల నాగబాబు

>> ఏపి గ్రీన్ లక్ష్యాలు, కార్యక్రమాల అమలులో వివిధ శాఖలు, జిల్లాస్థాయి సంస్థల మధ్య సమన్వయం సాధించడం, కార్యక్రమాల అమలును వేగవంతం చేయడం, వాటి పురోగతిని పర్యవేక్షి ంచడం వంటి కీలక బాధ్యతలను ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్‌పర్సన్‌గా నాగబాబు నిర్వహించనున్నారు. ప్రత్యే కంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే పచ్చదనం పెంపు, పునర్వనీకరణ, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలకు జిల్లాస్థాయి వ్యవస్థలను అనుసంధానిస్తూ సమర్థవంతమైన అమలు వ్యవస్థను బలోపేతం చేయడంలో ఈ నియామకం కీలకంగా నిలవనుంది. రాష్ట్ర భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పర్యావరణ సమతుల్యతను కాపాడటం, అడవులు, చెట్ల విస్తీర్ణాన్ని పెంచడం, పునర్వనీకరణ కార్యక్రమాలను విస్తృత స్థాయిలో చేపట్టడం వంటి అంశాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నదనడానికి ఏపి గ్రీన్ ఏర్పాటు, దాని ఎగ్జిక్యూటివ్ కమిటీకి చైర్‌పర్సన్ నియామకం నిదర్శనంగా నిలుస్తుంది. నాగబాబు నాయకత్వంలో ఏపి గ్రీన్ కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా మరింత సమర్థవంతంగా ముందుకు సాగుతాయని, "పచ్చని ఆంధ్రప్రదేశ్ - ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్" లక్ష ్య సాధనకు ఈ వ్యవస్థ దోహ దపడుతుందని కూటమి



సోమవారం ఖట్మాండులోని అధ్యక్షభవనంలో అధ్యక్షుడు రామచంద్ర పోడ్వాల్‌తో భారత్ ఆర్మీ చీఫ్ జనరల్ ధీరజ్ సేథ్ కరచాలనం దృశ్యం

## రచయిత్రిపై లైంగిక దాడికేసులో ట్రంప్‌నకు సుప్రీం షాక్

**వాషింగ్టన్, ఆగస్టు 17:** రచయిత్రి జీన్ కారోల్పై లైంగిక దాడికి పాల్పడి, అనంతరం ఆమెను పరువు నష్టం కలిగించేలా వ్యాఖ్యానించారంటూ న్యూయార్కులోని జ్యూరీ విధించిన 5 మిలియన్ డాలర్ల పరిహారం తీర్పును కొట్టివేయాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రయత్నానికి మరోసారి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది.జ్యూరీ ఇచ్చిన తీర్పుపై ట్రంప్ దాఖలు చేసిన అప్పీల్ను విచారించేందుకు నిరాకరించినసుప్రీంకోర్టు నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని ఆయన తరఫు న్యాయ వాదులు కోరారు. అయితే, ఈ పిటిషన్‌తోపాటు మరికొన్ని పిటిషన్లను కూడా సోమవారం సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఇలాంటి పునఃపరిశీలన అభ్యర్థనలను సుప్రీంకోర్టు స్వీకరించడం చాలా అరుదు. అయితే గతంలో కొన్ని సందర్భాల్లో అలా చేసిన ఉదాహరణలు ఉన్నాయి. జూన్లో కారోల్ కేసులో తన అప్పీల్‌ను విచారించేందుకు కోర్టు నిరాకరించిన కొద్దికాలానికే ట్రంప్ ఆ తీర్పు కింద చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించారు. ఇదిలా ఉండగా, కారోల్‌కకు సంబంధించిన మరో కేసులో వచ్చిన 83 మిలియన్ డాలర్ల పరిహారం తీర్పును కూడా రద్దు చేయాలని ట్రంప్, అమెరికా న్యాయశాఖ సుప్రీంకోర్టును కోరుతున్నాయి.2019లో ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కారోల్పై చేసిన వ్యాఖ్య లకు సంబంధించి తనపై దావా వేయలేరని, అధ్యక్షుడిగా తనకు రక్షణ ఉందని వారు వాదిస్తున్నారు. ఈ అప్పీలుపై సుప్రీంకోర్టు ఇంకా నిర్ణయం తీసుకోలేదు. కారోల్ చాలాకాలంగా సలహా కాలమిస్టుగాను, టివి టాక్‌షో మాజీ వ్యాఖ్యాతగా పనిచేసారు.2023లో జరిగిన విచారణసందర్భంగా ఆమె సాక్ష్యమిస్తూ 1990లలో 'ట్రంప్‌తో జరిగిన స్నేహపూర్వకపరిచయం మన్‌హట్టన్‌లోని డిపార్టుమెంటల్‌స్టోర్ బెర్గ్ డార్ఫ్‌గుడ్‌మాన్ డ్రెస్సింగ్‌రూమ్‌లో హింసాత్మక దాడిగా మారిందని తెలిపారు. ట్రంప్ టవర్‌కు ఎదురుగా ఉన్న ఈ లగ్జరీ రిటైలర్‌లో ఈదుర్ఘటన జరిగిందని ఆమె వాంగ్మూలంలో పేర్కొన్నారు. 2022లోకారోల్ చేసిన ఆరోపణలను ట్రంప్ ఖండించడంతో, ఆమెను పరువునష్టం కలిగించేలా వ్యా ఖ్యానించినందుకు కూడా ట్రంప్‌బాధ్యుడేనని జ్యూరీ తేల్చింది.అయితే ట్రంప్ తనపై వచ్చిన ఆరో పణలను, తానుఎలాంటి తప్పు చేయలేదన్న వాదనను కొనసాగిస్తున్నారు. కారోల్ స్వయంగా బహిరం గంగా తనపై జరిగిన లైంగిక దాడి గురించి వెల్లడించినందున,మీడియా కూడా ఆమె పేరును వెల్లడించింది.

## యెమెన్ సమీపంలో సౌదీ నౌకలపై క్షిపణి దాడి: హౌతీల వెల్లడి

**సనా, ఆగస్టు 17:** యెమెన్‌కు చెందిన ఇరాన్ అనుకూల హౌతీ తిరుగుబాటు గ్రూపు సోమవారం ఎర్ర సముద్రంలో యెమెన్ మొఖా తీరానికి సమీపంలో సౌదీ సైనిక నౌకతో పాటు దానికి అనుబంధంగా ఉన్న నాలుగు నౌకలపై క్షిపణి దాడి చేసినట్లు ప్రకటించింది. హౌతీ సైనిక ప్రతినిధి యాహ్యా సరీ ఈ దాడిని ప్రకటించారు.సౌదీ అధికారులు మాత్రం ఈ ఘటనపై తక్షణం ఎలాంటి ధ్రువీకరణ ఇవ్వలేదు. మొఖా వ్యూహాత్మకంగా కీలకమైన ఎర్ర సముద్ర నౌకాశ్రయం. ఇది ఎర్ర సముద్రాన్ని గల్ఫ్ ఆఫ్ ఏడెన్‌తో అనుసంధానించే కీలకమైన బాబ్ ఎల్‌మందెబ్ జలసంధికి సమీపంలో ఉంది. అంతర్జాతీయ వాణిజ్య నౌకల రాకపోకలకు ఈ జలమార్గం అత్యంత ప్రాధాన్యమైనది.ఎర్ర సముద్రంలో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో హౌతీల తాజా ప్రకటన వెలువడింది. సౌదీ అరేబియాతో తమ ఘర్షణలో భాగంగా హౌతీలు గతంలోనూ ఈ ప్రాంతంలోని నౌకలను లక్ష్యంగా చేసుకుని దాడులు, హెచ్చరికలు జారీ చేశారు.గత మంగళవారం కూడా బాబ్ ఎల్‌మందెబ్ జలసంధి సమీపంలో ఓ నౌకపై హౌతీలు దాడి చేసినట్లు సమాచారం. ఈ ఘటనలో నలుగురు సిబ్బంది మరణించినట్లు యెమెన్ రవాణా మంత్రిత్వ శాఖ తెలిపింది.యెమెన్‌పై సౌదీ అరేబియా విధించిన దిగ్బంధానికి ప్రతిస్పందనగా జూలైలో సౌదీ అరేబియాను లక్ష్యంగా చేసుకుని నౌకా దిగ్బంధాన్ని ప్రారంభిస్తున్నట్లు హౌతీలు ప్రకటించారు.సౌదీ అరేబియా ఈ ఆరోపణలను ఖండించింది.ఇదిలా ఉండగా, సోమవారం అంతకు ముందు యెమెన్‌లోని అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ప్రభుత్వానికి చెందిన ఇద్దరు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం బాబ్ ఎల్‌మందెబ్ జలసంధిలో ఓ నౌకపై హౌతీలు ఆరు క్షిపణులను ప్రయోగించారు.

# ధైర్యముంటే అసెంబ్లీకి రండి

>>148 రోజుల్లోనే ప్రక్రియ అంతా పారదర్శకంగా పూర్తి చేసి నియామకాలు పూర్తి చేశాం. టెట్, డీఎస్సీ నోటిఫికేషన్లు సహా హారిజాంటల్, వర్టికల్ రిజర్వేషన్ల ప్రక్రియను కట్టుదిట్టంగా చేపట్టాం. 13 సబ్జెక్టుల్లో 42 వేల ప్రశ్నల్ని ఎంపిక చేసి అత్యుత్తమ విధానంలో పరీక్ష నిర్వహించాం. 154 సెంటర్లలో పరీక్షలు సిబిటి విధానంలో చేపట్టి ఫలితాలను కూడా పారదర్శకంగా విడుదల చేశాం. పూర్తి ప్రతిభ ప్రకారం 15,941 మందిని ఎంపిక చేసి నియామకాలు చేశాం. జోనల్, రాష్ట్రస్థాయి కమిటీతో పాటు అప్పిలేట్ అథారిటీనీ కూడా పెట్టి ఫిర్యాదులను పరిష్కరించాం. స్పోర్ట్స్ కోటా కింద కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన నిబంధనల్నే అమలు చేశాం. ఉద్యోగాలు వచ్చిన వారంతా అత్యుత్తమ ప్రతిభ కలిగిన వ్యక్తులు, ఎంతో కష్టపడి ఉద్యోగం సంపాదించుకున్నారు. మెగా డీఎస్సీ ద్వారా తమ కష్టానికి ఫలితం దక్కిందని టీచర్లు చెప్పారు. మెరిట్ కమ్ రోస్టర్ విధానంలోనే రిజల్ట్స్ ఇచ్చాం. ఎంపిక ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లోనే ఉంది. ఇంతకంటే పారదర్శకత ఎక్కడ ఉంటుంది.? ప్రభుత్వంలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన ఓ ఐఎఎస్ అధికారి, ఓ మాజీ మంత్రి ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. నోటిఫికేషన్‌లో నియామక ప్రక్రియలో ఒక్క డీవియేషన్ కూడా లేదు. లిటిగెంట్ పార్టీకి చెందిన వ్యక్తులు వందల కేసులు వేసి అడ్డంకులు సృష్టించారు. అధికారికంగా వివరణ ఇచ్చినా రోజుకో కుట్ర చేస్తూనే ఉన్నారు. డీఎస్సీపై గొడ్డలిపార్టీ ఒడిశా కూలీలతో, 90యేళ్ల జగన్ జెన్ జీ వ్యక్తులతో ధర్నాలు చేయించింది. ఈ ఆరోపణల్ని ఇక సహించలేక ఇప్పుడు టీచర్లే రోడ్డుపైకి వచ్చారు. మొన్న కర్నూలులో, నిన్న విజయవాడలో పెద్ద ఎత్తున టీచర్లు ఆందోళన చేశారు. పిల్లలకు పాఠాలు చెబుతాం, ప్రతిభను కించ పరిస్తే గుణపాఠం కూడా చెబుతామని వారు నినదించార్లు అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**అసెంబ్లీకి రాకుండా పబ్జీలు:** "మా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీ, కుట్రలు చేసే పార్టీలకు, వ్యక్తులకు కాదు. ధైర్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని సవాల్ విసురుతున్నాను. అసెంబ్లీకి వస్తే అడ్డంగా దొరికిపోతారనే వాళ్లు రావటం లేదు. రోడ్డుపై హిట్ అండ్ రన్ తరహాలో వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో ఏ కుట్రలూ పనిచేయవని డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు సాధించిన వారికి చెబుతున్నాను. పూర్తి పారదర్శకతతో బాధ్యతతో, పూర్తి జవాబు దారీతనంతో నియామకాలు జరిగాయి. విద్యావిధానంలో సంస్కరణలతో పాటు పరీక్షల్లోనూ మరింత పారదర్శకత తీసుకువస్తాం. సిగ్గులేని ఆ పార్టీ అసెంబ్లీకి రాకుండా బయట పబ్జీలు ఆడుకుంటున్నారు. బాధ్యత కలిగిన వ్యక్తులు శాసనసభకు వచ్చి డిమాండ్ చేయాలి. రెండున్నర యేళ్ల నుంచి అసెంబ్లీకి రాని పార్టీని చూడటం నా జీవితంలో ఇదే తొలిసారి. అసెంబ్లీకి రాకుండానే జీతాలు, ప్రివిలేజెస్ తీసుకుంటున్నారు. అనే నేనుగా నాకు ప్రజలపై పూర్తి బాధ్యత ఉంది. వారికి ఏముందో ప్రజలే చెప్పాల్లి అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

## గేట్‌వే ఆఫ్ ది ఈస్ట్

>>విశాఖపట్నం భారతదేశంలోని కీలక నగరాలతో పాటు మధ్యప్రాచ్యం, ఆగ్నేయాసియాలోని ముఖ్య గమ్యస్థానాలకు అనుసంధానమైంది. ఈ తొలి విమాన సర్వీసులు ఉత్తర ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచంతో అనుసంధానించే వ్యూహాత్మక విమానయాన కేంద్రంగా విమానాశ్రయం సిద్ధంగా ఉందని చాటి చెప్పాయి. పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఉన్నతాధికారులు, ఇతర ప్రముఖులు, విమానాశ్రయ వర్గాలకు చెందిన భాగస్వాములతో కలిసి ఈ చారిత్రాత్మక మైలు రాయి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా, తొలి ఇండిగో, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానాల్లో ప్రయాణించే ప్రయాణికులకు ఆయన లాంఛనంగా బోర్డింగ్ పాస్‌లను అందజేశారు. అలాగే, విమానాశ్రయ కార్యకలాపాల ప్రారంభానికి గుర్తుగా జ్ఞాపికలను అందజేశారు.

**తొలి రోజున చారిత్రాత్మక విమాన సర్వీసులు :** ఇండిగో విమానం 6ఈ 6408: హైదరాబాద్ - విశాఖపట్నం - అరైవల్స్

ఇండిగో విమానం 6ఈ 9051: విశాఖపట్నం - హైదరాబాద్ - డిపార్చర్స్, తొలి భారతీయ విమానయాన సంస్థ అంతర్జాతీయ విమానం

ఇండిగో విమానం 6ఈ 1443: అబుదాబి (ఎయుహెచ్) - విశాఖపట్నం (విటిజెడ్) - అరైవల్స్

ఇండిగో విమానం 6ఈ 1444: విశాఖపట్నం (విటిజెడ్) - అబుదాబి (ఎయుహెచ్) - డిపార్చర్స్

తొలి అంతర్జాతీయ విమానయాన సంస్థ విమానం

స్కూట్ విమానం టిఆర్ 784: సింగపూర్ (ఎస్ఐఎన్) - విశాఖపట్నం (విటిజెడ్) - అరైవల్స్

స్కూట్ విమానం టిఆర్ 785: విశాఖపట్నం (విటిజెడ్) - సింగపూర్ (ఎస్ఐఎన్) - డిపార్చర్స్

రోజులో తొలి రాక విమానాలుగా వచ్చిన ఎయిర్ ఇండియా




ఎక్స్‌ప్రెస్, ఎయిర్ ఇండియా, ఇండిగో, స్కూట్, ఇండియా వన్ విమానాలకు సంప్రదాయబద్ధమైన వాటర్ క్యానన్ సెల్యూట్‌తో స్వాగతం పలికారు. ఇది ప్రాంతీయ విమానయానంలో నూతన అధ్యాయానికి నాంది పలికిన వేడుకగా నిలిచింది. తొలి రోజున 52 ఎయిర్ ట్రాఫిక్ మూవ్‌మెంట్స్ నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించడంతో, విమానాశ్రయం సందడిగా మారి తన కార్యకలాపాల ప్రయాణాన్ని ఉత్సాహభరితంగా ప్రారంభించింది. జీఎంఆర్ విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కన్వర్‌బీర్ సింగ్ కల్రా మాట్లాడుతూ, అల్లూరి సీతారామ రాజు అంతర్జాతీయ విమానాశ్రయంలో వాణిజ్య కార్యకలాపాల ప్రారంభం ఉత్తర ఆంధ్రప్రదేశ్‌కు ఒక పరివర్తనాత్మక ఘట్టం. ఇది ఈ ప్రాంత కనెక్టివిటీ ప్రయాణంలో ఒక నూతన అధ్యాయానికి నాంది.

మా బృందాలు, భాగస్వాములు సంవత్సరాలుగా చేసిన సమగ్ర ప్రణాళిక, ఇంజినీరింగ్ నైపుణ్యం, నియంత్రణ నిబంధనల అమలు, కార్యకలాపాల సన్నద్ధతకు ఇది ప్రతిబింబం. విమానాశ్రయం ద్వారా ఈ ప్రాంతానికి సేవలు అందించడం ప్రారంభిస్తున్న సందర్భంగా తొలి ప్రయాణికులు, విమానయాన భాగస్వాములకు స్వాగతం పలకడం ఎంతో ఆనందంగా ఉంది. సురక్షితమైన, సౌకర్యవంతమైన, ప్రపంచ స్థాయి ప్రయాణ అనుభవాన్ని అందించేందుకు మేము కట్టుబడి ఉన్నాము. ఈ విమానాశ్రయం నుంచి కనెక్టివిటీని మరింత విస్తరించేందుకు కృషి చేస్తాము. వాణిజ్యం, పర్యాటకం, పెట్టుబడులు, ఉపాధికి ఈ విమానాశ్రయం



శక్తివంతమైన ఉత్ప్రేరకంగా నిలుస్తుంది. అదే సమయంలో ప్రాంతీయ, అంతర్జాతీయ కనెక్టివిటీని బలోపేతం చేస్తూ, ఉత్తర ఆంధ్రప్రదేశ్ దీర్ఘకాలిక ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుంది" అని ఆయన తెలిపారు. ఈ విమానాశ్రయాన్ని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2026 ఆగస్టు 1న ప్రారంభించారు.

ఏటా ప్రారంభంగా 60 లక్షల మంది ప్రయాణికుల సామర్థ్యంతో రూపొందించిన ఈ విమానాశ్రయాన్ని దశలవారీ విస్తరణకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్ చేశారు. భవిష్యత్తులో ఏటా 4 కోట్లకు పైగా ప్రయాణికులను నిర్వహించేలా విస్తరించేందుకు అవకాశం ఉంది. 3,800 మీటర్ల కోడ్ 4ఈ రన్‌వే వైడ్‌బాడీ విమానాలను సైతం నిర్వహించగల సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఇది భవిష్యత్తులో దేశీయ, అంతర్జాతీయ విమాన కనెక్టివిటీ విస్తరణకు తోడ్పడటంతో పాటు, విమాన కార్గో సామర్థ్యాలను బలోపేతం చేసి, భారత తూర్పు తీరంలో ఆంధ్రప్రదేశ్‌ను ఒక ప్రధాన విమానయాన మరియు లాజిస్టిక్స్ హబ్‌గా మరింత స్థిరపరచనుంది.

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి గమ్యానికి కొత్త రెక్కలు తొడుగుతూ భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంలో సోమవారం నుంచి సేవలు ప్రారంభం కావడం ఎంతో ఆనందదాయకంగా ఉందని డి.సిఎం పవన్ కల్యాణ్ "ఎక్స్" వేదికగా వ్యాఖ్యానించారు. "హైదరాబాద్ నుంచి వచ్చిన ఇండిగో విమానం విజయవంతంగా ల్యాండ్ కావడంతో రాష్ట్ర ప్రగతి చరిత్రలో ఒక అద్భుత ఘట్టంగా ఆవిష్కృతమైంది. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పేరుతో నిర్మితమైన ఈ అంతర్జాతీయ విమానాశ్రయం కేవలం రవాణా సౌకర్యాల విస్తరణ మాత్రమే కాదు, ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల ఆకాంక్షలకు నిలువెత్తు రూపమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## చర్చలు విఫలం

>>నాలుగోరోజుకు చేరుకుంది.సోమవారం 15 మంది పీజీ వైద్యులు ఉదయం 9నుంచి రాత్రి 9 గంటల వరకు దీక్షలో పాల్గొన్నారు.

**జూనియర్ వైద్యులకు వైద్యుల సంఘం మద్దతు:** జూనియర్ వైద్యుల ఆందోళనకు భారత వైద్యుల సంఘం గుంటూరు విభాగం ప్రతినిధులు సంఘీభావం తెలిపారు. ఆందోళన శిబిరాన్ని సందర్శించిన వారిలో మాజీ అధ్యక్షుడు, మాజీ వైద్య మండలి సభ్యుడు డాక్టర్ నాగళ్ల కిశోర్, గుంటూరు విభాగం అధ్యక్షుడు డాక్టర్ సేవా కుమార్, కార్యదర్శి, జీర్ణకోశ వ్యాధుల నిపుణుడు డాక్టర్ సాయి కృష్ణ, చెవి-ముక్కు-గొంతు వైద్య నిపుణుడు, సంయుక్త కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, నరాల వైద్య నిపుణుడు, రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యుడు డాక్టర్ రాజేంద్ర ఉన్నారు.

జూనియర్ వైద్యులు తమ న్యాయబద్ధమైన డిమాండ్ల సాధన కోసం చేస్తున్న పోరాటానికి వైద్య సమాజం ఐక్యంగా అండగా నిలవాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.

**సృజనాత్మక నిరసన:** ఆందోళనలో భాగంగా సోమవారం కళలు, చిత్రలేఖన కార్యక్రమాన్ని నిర్వహించారు. జూనియర్ వైద్యులు తమ డిమాండ్లు, నిరసన భావాలను చిత్రాలు, కళారూపాల ద్వారా వ్యక్తం చేశారు.ఆందోళన తీవ్రతరం కావడంతో రోగులకు కలుగుతున్న అసౌకర్యానికి జూనియర్ వైద్యుల సంఘం విచారం వ్యక్తం చేసింది. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు వస్తే స్నేహపూర్వకంగా, పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారం కోసం చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సంఘం ప్రకటించింది. ప్రభుత్వం జూనియర్ వైద్యుల డిమాండ్లను సానుకూలంగా పరిశీలించి, త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని కోరింది. సమస్య పరిష్కారమై సమ్మె విరమించి, తిరిగి పూర్తి స్థాయిలో రోగులకు వైద్య సేవలు అందించే అవకాశం లభించాలని ఆకాంక్షి ంచింది.

## ఆత్మహత్యాయత్నం

>> ఏఈ నూకరాజు, ఆయన భార్య మీనా, కుమార్తె సౌజన్య, మనవడు కలిసి దూకినట్లు సమాచారం. ఈ ఘటనలో నూకరాజుతో పాటు భార్య మీనా, కుమార్తె సౌజన్య గల్లంతయ్యారు. నదిలో కొట్టుకుపోతున్న నూకరాజు మనవడిని మత్స్యకారులు గుర్తించి ప్రాణాలతో కాపాడారు. గల్లంతైన ముగ్గురి కోసం పోలీసులు, గజ ఈతగాళ్లు, మత్స్యకారులు గాలింపు చర్యలు చేపట్టారు.ఆత్మహత్యకు ముందు నూకరాజు రాసినట్లు భావిస్తున్న లేఖలో షేక్ సాధిక్ ఖాన్ అనే వ్యక్తిపై ఆరోపణలు చేసినట్లు తెలుస్తోంది. తన కుమార్తెను సాధిక్ ఖాన్ వేధిస్తున్నాడని, ఆ వేధింపుల కారణంగానే తాము ఈ తీవ్ర నిర్ణయం తీసుకుంటున్నామని నూకరాజు ఆలేఖలో పేర్కొన్నట్లు సమాచారం. దీంతో కుటుంబం ఆత్మహత్యాయత్నం వెనుక అసలు కారణాలపై తీవ్ర చర్చ జరుగుతోంది. కాగాసూసైడ్ లెటర్‌లో ప్రస్తావించిన షేక్ సాధిక్ ఖాన్ నిర్వహిస్తున్న రైఫిల్ షూటింగ్ అకాడమీలో నూకరాజు మనవడు షూటింగ్ నేర్చుకుంటున్నట్లు సమాచారం. ఈ పరిచయం కుటుంబ సమస్యకు దారితీసిందా? కుమార్తెను వేధించినట్లు లేఖలో పేర్కొన్న ఆరోపణలకు సంబంధించిన పూర్తి వివరాలు ఏమిటి? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే గోదావరిలో గల్లంతైన నూకరాజు, ఆయన భార్య మీనా, కుమార్తె సౌజన్య ఆచూకీ కోసం విస్తృతంగా గాలిస్తున్నారు. నది ప్రవాహం, నీటి ఉధృతి, గాలింపు ప్రాంతాలను పరిగణనలోకి తీసుకుని సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కుటుంబ సభ్యులు తీసుకున్న నిర్ణయం వెనుక ఉన్న పూర్తి కారణాలను వెలికితీసేందుకు పోలీసులు సూసైడ్ లెటర్‌ను ఆధారంగా చేసుకుని దర్యాప్తు చేపట్టే అవకాశం ఉంది. ఈ ఘటనతో నూకరాజు కుటుంబం, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ సంఘటన పై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికి తీయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికార యంత్రాంగం ని ఆదేశించారు.

గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు వేగవంతం చేయాలని కోరారు. జరిగిన విషయం పై విచారం వ్యక్తం చేస్తూ బాధ్యులుగా తేలిన వారిపై చట బద్ధంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిసిఎం పవన్ ఆదేశించారు.

## యేటా డీఎస్సీ

>> వద్ద కాపలా ఉంచిందని ఆయన విమర్శించారు.ఈ ప్రజా ప్రభుత్వంలో పౌరులకు స్వేచ్ఛ ఉందని, ఎవరైనా వ్యవస్థను ప్రశ్నించవచ్చని లోకేశ్ తెలిపారు. భిన్నాభిప్రాయాలు ఉన్నవారు కోర్టులో 336 కేసులు వేశారని, వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్ విధానాలను అమలు చేయాలని కోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. దేశ చరిత్రలోనే డీఎస్సీ నియామక ప్రక్రియలో ఇలాంటి రిజర్వేషన్ విధానాన్ని అమలు చేయడం ఇదే మొదటిసారని ఆయన స్పష్టం చేశారు. తాము నియామకాలను పారదర్శకంగా నిర్వహించామని, అందుకే వేలాది మంది ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రభుత్వానికి మద్దతు తెలిపారని ఆయన వివరించారు. డీఎస్సీ ప్రక్రియపై జగన్ బృందం నిరాధారమైన ఆరోపణలు చేస్తోందని లోకేశ్ ఆరోపించారు. వైఎస్సార్సీపీ కుల, మత ప్రాతిపదికన రాష్ట్రంలో చిచ్చు పెడుతోందని ఆయన మండిపడ్డారు. జగన్ అసెంబ్లీకి వస్తే చర్చకు తాను సిద్ధమని, ఎక్కడైనా సరే దీనిపై చర్చించడానికి తాను సిద్ధంగా ఉన్నానని మంత్రి లోకేశ్ సవాల్ విసిరారు .

## జూడాల సమ్మె.. వైద్యసేవలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

**విజయవాడ.ఆగస్టు 17,ప్రభాతవార్తప్రతినిధి:** జూనియర్ డాక్టర్ల (జూడాల) సమ్మె నేపథ్యంలో రోగులకు వైద్యసేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రభుత్వం అన్ని రకాల ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా జిల్లా పరిధిలోని ఆసుపత్రుల్లో (డీఎస్‌హెచ్) పనిచేస్తున్న సీనియర్ రెసిడెంట్లు, డీఆర్‌పీలను వెంటనే రిలీవ్ చేసి, సంబంధిత వైద్య కళాశాలల ప్రిన్సిపల్ల వద్ద రిపోర్టు చేయాల్సిందిగా వైద్యశాఖ డైరెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అలాగే ప్రస్తుత అత్యవసర పరిస్థితుల్లో సెలవులో ఉన్నవారితో పాటు, అనధికారికంగా విధులకు రాని వైద్య సిబ్బందిని కూడా వెంటనే విధుల్లోకి రప్పించేలా చర్యలు తీసుకుంటున్నారు. సాధారణ ఆస్పత్రులపై అదనపు భారం పడకుండా ఉండేందుకు వీలైనంత వరకు రిఫరల్స్‌ను తగ్గించాలని, కేవలం అత్యవసర కేసులనే ప్రభుత్వ, బోధనాసుపత్రులకు పంపాలని స్పష్టం చేశారు. వైద్య రంగానికి ముందస్తు ఊరటనిచ్చేలా వైద్యాధికారులకు సాధారణ సెలవులు మంజూరు చేయవద్దని ఉన్నతాధికారులను ఆదేశించడంతో పాటు, అవసరమైతే ప్రైవేట్, ఐఎంఏ వైద్యుల సేవలను తాత్కాలికంగా వినియోగించుకోవాలని సూచించారు.




## తిరుపతిలో అత్యవసరసేవలు బంద్

**తిరుపతి,ఆగస్టు 17ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమలోనే ప్రఖ్యాతిగాంచిన వైద్యశాల తిరుపతి రుయాలో జూనియర్ డాక్టర్ల సమ్మె ఉధృతమైంది. ఫేజ్3లో భాగంగా సోమవారం ఉదయం నుండి అత్యవసర సేవలను కూడా నిలిపివేశారు. రెండేళ్లకోసారి 15శాతం స్టైపెండ్ పెంచాలన్నా ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయాలని కలెక్టర్‌కు వినతి సమర్పించారు. ఎస్వీ మెడికల్ కళాశాల పీజీలు, ఇంటర్న్‌లు, సీనియర్ రెసిడెంట్లు ఆందోళనలో పాల్గొన్నారు. మరోవైపు రుయాలో ఇబ్బందులు లేకుండా సర్వీస్ డాక్టర్లతో సేవలు అందిస్తున్నామని వైద్యవర్గాలు తెలిపాయి. వారం రోజులుగా దశలవారీగా నిరసనలు తెలిపినప్పటికీ సర్కార్ నుంచి స్పందన కరువవడంతో, సోమవారం ఉదయం నుంచి క్యాజువాల్టీ, ఐసీయూ, ఆపరేషన్లు సహా అన్ని రకాల అత్యవసర సేవలను బహిష్కరిస్తున్నట్లు అసోసియేషన్ సభ్యులు ప్రకటించారు. ఫలితంగా సర్కారీ ఆస్పత్రుల్లో వైద్య సేవలు కుదేలయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

## విషాద సంఘటన దురదృష్టం: మంత్రి నిమ్మల

**పెద్దదోర్నాల, ఆగస్టు 17, ప్రభాతవార్త:** వెలిగొండ ప్రాజెక్టు రెండో సొరరంగములో ఇరుక్కుపోయిన టీబీఎం పనులు తొలగింపు పనుల్లో జరిగిన ప్రమాదంపై రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రాజెక్టు పనులు చివరి దశకు చేరుకున్న సమయంలో దురదృష్టవశాత్తు ఇటువంటి విషాదకర సంఘటన చోటు చేసుకోవడం బాధాకరమన్నారు. ప్రమాదంలో కార్మికుడు మృతి చెందడం పట్ల మంత్రి నిమ్మల రామానాయుడు విచారం వ్యక్తం చేశారు. మృతుని కుటుంబానికి తన ప్రగాడ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వము, ప్రాజెక్టు యాజమాన్యం తరపున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని అధికారులు, ఏజెన్సీ సంస్థ ప్రతినిధులను మంత్రి ఆదేశించారు. వెలుగొండ ప్రాజెక్టు పనులు తుది దశలో ఉన్న నేపథ్యంలో అధికారులు, ఇంజనీర్లు నిర్మాణ సంస్థ ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మిగిలిన పనులను భద్రతతో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. టన్నల్స్ పనులలో కార్మికుల భద్రతకు మొదటి ప్రాధాన్య ఇవ్వాలని అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులను మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు.

## వారం - వర్జ్యం

18-08-2026, మంగళవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
శ్రావణం మాసం, దక్షిణాయణం,
వర్ష ఋతువు, శుక్లపక్షం, మఖకార్తె
తి.షష్ఠి సా.5.55
న.స్వాతి పూర్తి
వ.ఉ.11.00-మ.12.43
దు1.ఉ.8.23-ఉ.9.14
దు2. రా.11.34-రా.12.25
రాహు.మ.3.00-సా.4.30 శుభ లేదు

## వార్తాఫలం

**మేషం :** వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తత కలిగి ఉండండి. వృత్తి పరంగా అభివృద్ధి సాధిస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**వృషభం :** వీసా, పాస్‌పోర్ట్ అంశాలు ఒకింత పురోభివృద్ధి సాధిస్తారు. తనఖాలు విడిపిస్తారు. ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు తొలగుతాయి.

**మిథునం :** మీ వారెవరో మీకు అపకారం చేసే వారెవరో స్పష్టంగా తెలుస్తుంది. వాహన సౌఖ్యం. ముఖ్య వ్యవహారాలలో ఆచితూచి నిర్ణయాలు తీసుకొంటారు.

**కర్కాటకం :** ఇన్‌స్టాల్‌మెంట్స్ కట్టడంలో కాస్త జాప్యం జరుగుతుంది. నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. వాహన సౌఖ్యం.

**సింహం :** మీ మేధస్సు నలుగురిలో ప్రశంసించ బడుతుంది. బంధుత్వాలకు అతీతంగా వ్యవహరించండి. సభలలో పాల్గొంటారు.

**కన్య :** ఆర్థిక ఒడిదుడుకులు కొంత చికాకు గురి చేస్తాయి. పనులు నిదానంగా పూర్తి చేస్తారు. క్రయ విక్రయాలకు దూరంగా ఉండండి.

**తుల :** ఇంటా బయటా సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ఉద్యోగులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. నూతన విద్యావకాశాలు లాభిస్తాయి.

**వృశ్చికం :** దూరప్రాంత ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. వస్తు లాభం.

**ధనుస్సు :** కోర్ట్ కేసులు ఓ కొలిక్కి వస్తాయి. బాధ్యతలు సమర్థవంతంగా పూర్తి చేస్తారు. వస్త్రాలు కొనుగోలు.

**మకరం :** సంతానం కోసం అధికంగా ఖర్చు చేస్తారు. నూతన ప్రయత్నాలు కలిసి వస్తాయి. బంధువుల కలయిక. ఇంటా బయటా ప్రోత్సాహం.

**కుంభం :** నూతన పెట్టుబడులకు అనుకూల కాలం. జీవిత భాగస్వామి ద్వారా ధన లాభం పొందుతారు. వాహన యోగం.

**మీనం :** కొత్త కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేయటానికి విఫల యత్నం చేస్తారు. చర్చాగోష్ఠులలో పాల్గొంటారు.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అమరావతి రోడ్లన్నీ ఐఆర్ఆర్‌తో అనుసంధానం

## రూ.3200 కోట్లతో ప్రభుత్వం ప్రతిపాదనలు




**విజయవాడ, ఆగస్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి రాజధాని నగరంలో నిర్మిస్తున్న ట్రంకు రోడ్లను ఇంటర్నల్ రింగు రోడు (ఐఆర్‌ఆర్)కు అనుసంధానం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఈ ప్రాజెక్టు కోసం రూ.3,200 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసింది. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఆమోదం తెలిపారు. త్వరలోనే ఈ మేరకు పనులు ప్రారంభం కానున్నాయి. ఇంటర్నల్ రింగు రోడ్డుకు అవసరమైన భూమి కోసం ఇప్పటికే సిఆర్‌డిఎ ఆయా గ్రామాల్లో సభలు నిర్వహించింది. కంతేరు, తాడికొండ, మోతడక గ్రామాల్లో భూములు సమీకరణ పద్ధతిలో తీసుకునేందుకు అధికారులు సిద్ధమయ్యారు. దీనిలో భాగంగా మోతడకలో గతంలో గ్రామసభ ఆమోదం మేరకు పూలింగుకు తీసుకోవాలని అథారిటీ సమావేశంలో నిర్ణయించారు. ఇంటర్నల్ రింగురోడ్డును కంతేరు సమీపంలో నుండి వైకుంఠపురం వరకూ నిర్మిస్తున్నారు. రెండోదశ అభివృద్ధిలో భాగంగా తొలిదశలో ఉన్న ట్రంక్ లైన్లను ఐఆర్‌ఆర్‌కు కలపాలని గతంలోనే ప్రతిపాదనలు వచ్చాయి. వాటిల్లో ముఖ్యంగా తూర్పు పడమరలకు వేస్తున్న ఈ సిరీస్ రోడ్డు 2, 7, 8, 13, ఉత్తర దక్షి ణం వరకూ వేస్తున్న ఎన్ సిరీస్ రోడ్లలో 10, 12, 15, 17 రోడ్లను మరింత విస్తరించడంతో పాటు ఇంటర్నల్ రింగురోడ్డుకు అనుసంధానం చేయనున్నారు. దీనిపై సర్వే ప్రక్రియ కూడా పూర్తి చేశారు. ఇప్పటికే సీడ్ యాక్సిస్ రోడ్డును పాత జాతీయ రహదారికి కలిపిన నేపథ్యంలో మిగిలిన రోడ్లను కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. దీని ద్వారా రవాణా మెరగవుతుందని అంచనా వేస్తున్నారు. 2028 నాటికి రాజధాని పూర్తి చేసే సమయానికి రోడ్లను కూడా పొడిగించనున్నారు. ఇప్పటికే ఇ-13 రహదారిని వడ్డేశ్వరం వద్ద ఎన్‌హెచ్-16లో కలిపే పని ప్రారంభించారు. దీనికోసం ఎయిమ్స్ వెనుక కొండ ప్రాంతాలన్ని తొలిచారు. అలాగే ఇ-15వ రోడ్డును కూడా మంగళగిరి సమీపంలో జాతీయ రహదారికి కలపాలని నిర్ణయించారు. దానికి సంబంధించిన పనులూ ప్రారంభం అవుతున్నాయి. ప్రస్తుతం ఉన్న ఎన్6ను జాతీయ రహదారికి ఇచ్చేశారు. ఈ రోడ్డు నిర్మాణ సమయంలోనూ మాస్టర్ ప్లాను ప్రకారం ఉన్న రోడ్లు దాదాపు దెబ్బతిన్నాయి. నేరుగా కనెక్టివిటీ లేకుండా పోయింది. దీంతో జాతీయ రహదారికి అండర్ పాస్‌లు, ఫ్లైఓవర్లు నిర్మించాల్సి ఉంది. దీనిపై గతంలోనే కేంద్రానికి లేఖ రాశారు. మరో ఏడాదికాలంలో అమరావతి రాజధాని నగరంలో రోడ్లను పూర్తి చేయడంతోపాటు ఇంటర్నల్ రింగు రోడ్డుకు అనుసంధానం చేసే ప్రక్రియను కొలిక్కి తీసుకురానున్నారు.

# ఎల్ నినోతో వర్షాభావం

- సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు
- ఎల్‌నినోపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- తాగునీటికే తొలి ప్రాధాన్యం
- శాసనసభలో ఎల్ నినోపై స్వల్పకాలిక చర్చలో సిఎం చంద్రబాబు



**విజయవాడ, ఆగస్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎల్‌నినో ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉందని, తద్వారా రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. అన్ని జిల్లాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు కానుందని తెలిపారు. కొన్ని జిల్లాల్లో జులై నెలలో 68 శాతం లోటు వర్షపాతం నమోదైందని వివరించారు. ఈ యేడాది 35.5శాతం లోటు వర్షపాతం ఉంటుందని చెబుతున్నారని, కొన్ని జిల్లాల్లో అయితే 42శాతం లోటు వర్షపాతం ఉంటుందని అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు.

ఎల్‌నినోపై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావం, పరిష్కారాలపై సోమవారం శాసనసభలో చంద్రబాబు మాట్లా డుతూ, "నీటిపంపకాల్లో రాష్ట్రాల మధ్య విభేదాలు పెరుగుతున్నాయి. కావేరి జలాలపై తమిళనాడు-కర్ణాటక మధ్య వివాదం నెలకొంది. ఈ వివాదంపై సుప్రీంకోర్టు కూడా జోక్యం చేసుకుంది. గ్రామాలు, రాష్ట్రాలు, దేశాల మధ్య కూడా నీటి గొడవలు వస్తున్నాయి. కర్ణాటక, మహారాష్ట్రలోనూ లోటు వర్షపాతం ఉంది. పైనుంచి నీళ్లు రాకుంటే శ్రీశైలం, నాగార్జున సాగర్‌పై తీవ్ర ప్రభావం ఉంటుంది. ప్రాజెక్టులు, జలాశయాల్లో నీటినిల్వలు తగ్గిపోతున్నాయి. గోదావరి నదికి మాత్రం కాస్త నీళ్లు వస్తున్నాయి. పెన్నా బేసిన్ కూడా ప్రమాదంలో ఉంద్ని అని పేర్కొన్నారు. 'జలధార ద్వారా నీటి సంరక్షణ చర్యలు చేపట్టాం. ఈ కార్యక్రమాన్ని ప్రధాని మోడీ కూడా ప్రశంసించారు. మరో మూడేళ్లలో రూ.35,555 కోట్లతో 36 ప్రాజెక్టులు నిర్మించేలా ప్రణాళికలు రూపొందించాం. ఇవన్నీ పూర్తయితే 19.16 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరు అందించవచ్చు. ఎల్‌నినోపై పోరాటానికి పంచ సూత్రాలు పెట్టుకున్నాం. భూగర్భజలాలు పెరిగేలా చర్యలు చేపడుతున్నాం. రైతులంతా వర్షపు నీటిని ఎక్కడికక్కడ పొదుపు చేసుకోవాలి. నేరేడు, మద్దువలస ఫేజ్2 ప్రాజెక్టులను త్వరలోనే పూర్తి చేస్తాం. నాగావళి, చంపావతి లింక్‌ను వచ్చే జూన్ నాటికి, తోటపల్లి బ్యారేజ్‌కు రూ.249 కోట్లు ఖర్చు చేసి జులైలోగా పూర్తి చేస్తాం. వంశధార, గోదావరి, కృష్ణా నదుల అనుసంధానం పూర్తి చేస్తాం. ఇవి పూర్తయితే రాష్ట్రంలో కరవు అనే మాటే ఉండద్ను అని సిఎం చంద్రబాబు అన్నారు. మరోవైపు పొగాకు రైతులకు వడ్డీ లేని రుణాలు ఇప్పించామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. నష్టపోయిన మామిడి, కోకో, ఉల్లి రైతులను ఆదుకున్నామని గుర్తుచేశారు. పశుగ్రాసానికి సమస్య రాకుండా ఏర్పాట్లు చేశామని, పశువుల కోసం గడ్డి బాగా పెంచేలా చర్యలు చేపట్టామన్నారు. అదేవిధంగా 15,300 గోకుల షెడ్లు నిర్మించామని, ఈ ఏడాది కూడా మరికొన్ని నిర్మిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. సంక్షోభం వచ్చినప్పుడు అందరూ కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. కష్టకాలంలో ఉన్నప్పుడు ప్రజలకు అవగాహన కల్పించాలని చంద్రబాబు అన్నారు. నీటిని తక్కువగా తీసుకునే పంటలను ప్రోత్స హిస్తున్నా మని చెప్పారు. సేంద్రియసాగు విధానంలో పంటలసాగు పెరగాలన్నారు. మెట్ట ప్రాంతాల రైతులకు మెరుగైన సాగు విధానం ప్రకృతి సేద్యమని తెలిపారు. మీ ప్రాంతాల్లో ప్రకృతి సేద్యాన్ని ప్రతి ఎమ్మెల్యే, మంత్రీ ప్రోత్స హించా లని కోరారు. అన్నదాతల నుంచి వచ్చే పంటలబీమా దరఖాస్తులు పెరిగాయని వివరించారు. పంటల బీమాలో దేశంలోనే ఐదో స్థానంలో ఉండటం మనకు గర్వకారణమని వెల్లడించారు. అయితే అన్ని రకాల పంటలకు బీమా చేయించడం కర్షకుల బాధ్యతని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## పాఠశాల ప్రహరీ గోడ కూలి విద్యార్థి మృతి

**పార్వతీపురం (సాలూరు), ఆగస్టు 17 ప్రభాతవార్త:** పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు పట్టణ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిపై స్కూల్ ప్రహరీగోడ కూలిపోయి మృతి చెందిన ఘటన చోటుచేసు కుంది. స్థానిక 5వ వార్డు రెల్లివీధికి చెందిన తుపాకుల వరుణ్ తేజ్(14) హైస్కూల్లో టెన్త్ క్లాస్ చదువుతున్నాడు. సోమవారం సప్లమెంటరీ పరీక్షలకు హాజర య్యాడు. అలాగే మధ్యాహ్న భోజన విరామ సమయంలో స్కూల్ వెనక భాగంలో ఉన్న మరుగుదొడ్ల వెనుక ప్రహరీగోడ వద్దకు తన స్నేహితుడు యాకోబ్‌తో కలిసి వెళ్ళాడు. ఈ నేపథ్యంలో అకస్మాత్తుగా గోడకూలి వరుణ్ తేజ్‌పై పడిపోవడంతో కొన ఊపితో ఉన్న ఆ బాలుడ్ని పక్కన ఉన్న ఏరియా ఆసుపత్రికి హుటాహుటిన పాఠశాల సిబ్బంది తరలిం చారు. తక్షణమే వైద్యులు చికిత్స అందించినప్పటికీ వరుణ్ తేజ్ మృతి చెందడంతో తల్లి తండ్రులు సుమన్ అశ్వినీ గుండెల అవిసెల రోదించారు. అలాగే వీరికి ఇద్దరు పిల్లలు అక్షయ, అక్షత ఉన్నారని తెలిసింది. రెల్లివీధిలో ఉంటున్న బాలుడి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నేరయ్యారు. పాఠశాల ఆవరణలో వరుణ్ తేజ్ మృతదేహంతో బయటాయించి ఆందోళన చేపట్టారు. టౌన్ సీఐ అప్పలనాయుడు, పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకుని ఉద్రిక్త వాతావరణాన్ని అదుపులోకి తెచ్చారు. అలాగే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు.

# ఈనామ్ భూ బాధితుల ఆందోళన

**జగ్గయ్యపేట, ఆగస్టు 17 ప్రభాతవార్త:** గడచిన దశాబ్దకాలంగా పలు రకాలుగా పోరాటాలు చేస్తున్న ఈనామ్ భూ బాధితులు సోమవారం పెద్దసంఖ్యలో భారీ ప్రదర్శన, తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈనామ్ భూ బాధితులు తమ భూములపై ఉన్న నిషేదాన్ని ఎత్తివేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. 1956 ఈనాం అబాలిషన్ యాక్టును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా తహసీల్దార్‌కు మొత్తం 160 అర్జీలను సమర్పించారు. రాష్ట్ర ఈనామ్ భూ బాధితుల సంఘం అధ్యక్షులు రాచకొండ కోటేశ్వరరావు, కన్వీనర్లు రంగాపురం నరసింహారావు, ప్రసాద్, సుధీర్, గట్టిడి దుర్గాప్రసాదు, వి.రామకృష్ణ, కెవి రమేష్, ఈనామ్ భూ బాధితులు పాల్గొన్నారు.

**లైఫ్ సైన్సెస్ ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకించిన గ్రామ ప్రజలు:** జగ్గయ్యపేట మండలం షేర్ మహ్మద్‌పేట గ్రామ సమీపంలో ఏర్పాటుచేయనున్న శ్రీసాయిరామ లైఫ్ సైన్సెస్ ఫ్యాక్టరీ ఏర్పాటును గ్రామసభలో ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకించారు. కాలుష్యంతో ఇప్పటికే సతమతమవుతున్న ప్రజలు అనారోగ్యాలతో, అర్ధాయుష్షుతో కుటుంబాలకు కుటుంబాలు నష్టపోతున్న పరిస్థితుల్లో కొత్త ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఎట్టిపరిస్థితిలోనూ అంగీకరించేది లేదంటూ నినాదాలు చేశారు. గ్రామ సచివాలయంలో గ్రామసభ ప్రత్యేక అధికారి పిఆర్ ఏఈ శ్రీనివాసరావు, గ్రామ ఇన్‌ఛార్జి కార్యదర్శి సాయిసంధ్య ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో ఆందోళకారులు మాట్లాడుతూ ప్రజామోదం పొందక ముందే సదరు ఫ్యాక్టరీ నిర్మాణ పనులు మొదలుపెట్టి 70 పనులు ఎలా చేశారని, అధికారులు ఏమిచేస్తున్నారని ప్రశ్నించారు. సిపిఎం నాయకులు సోమోజు నాగమణి, రామనాథం, కాకనబోయిన లింగారావు, కోట కృష్ణ, షేక్ గౌస్‌మియా, వెంకటేశ్వరరావు, పుల్లారావు, నరేంద్ర, ఎస్ ప్రణయ్‌తేజ, టిడిపి నాయకులు సుభాని, చెక్కా సుధాకర్, కమలేష్, నాగేశ్వరరావు, సిహెచ్ సుధాకర్, కాలుష్య వ్యతిరేక పోరాట సమితి ప్రతినిధి డాక్టర్ బొజ్జా రాజేష్ తదితరులు పాల్గొని తమ నిరసన వ్యక్తంచేశారు.



ఆందోళన చేస్తున్న ఈనామ్ భూ బాధితులు

# జోనల్‌స్థాయి స్కేటింగ్‌లో చిన్నారుల ప్రతిభ



**విజయవాడ, ఆగస్టు 17 ప్రభాతవార్త:** ఇటీవల రావులపాలెంలో జరిగిన సిఐఎస్‌స్ఐ బోర్డు జోనల్, రీజనల్‌స్థాయి స్కేటింగ్ పోటీలలో ఎన్‌టిఆర్‌జిల్లా చిన్నారులు ప్రతిభ కనపరచి బంగారుపతకాలు సాధించగా, పతకాలు సాధించిన చిన్నారులను కలెక్టర్ లక్ష్మీశా సోమవారం అభినందించారు. 11సంవత్సరాల లోపు బాలుర విభాగం రోడ్‌రేస్ పోటీలలో నడికట్ల బ్లెస్సన్ బంగారు పతకాన్ని సాధించగా, 14సంవత్సరాల లోపు బాలికల విబాగం రోడ్‌రేస్‌లో నడికట్ల ఘనత ఆనంద్ బంగారు పతకం, రింక్‌రేస్‌లో బంగారు పతకం సాధించింది. రీజనల్‌స్థాయి పోటీల్లో బ్లెస్సన్ రజిత పతకాన్ని సాధించింది. స్కేటింగ్‌లో పతకాలు సాధించిన వీరిద్దరిని విజయవాడ కలెక్టరేట్‌లో కలెక్టర్ అభినందిం చారు. స్కేటింగ్‌లో మరింత తర్ఫీదుపొంది జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించి జిల్లాకు గౌరవాన్ని తేవాలని కలెక్టర్ లక్ష్మీశా ఆకాంక్షించారు.

# కళ్ల ముందు నీళ్లు ఉన్నా వాడకూడదంటే ఎలా?!

- మిరప పంట వాడిపోతుంటే కడుపు తరుక్కుపోతోంది
- భార్యల నగలు తాకట్టుపెట్టి పంటలు సాగు చేశాం
- నీళ్లు ఇవ్వకుంటే ఎలా?
- విద్యుత్ కనెక్షన్లు తొలగించడంతో ధర్నాకు దిగిన రైతులు




**వజ్రకరూరు, ఆగస్టు 17 ప్రభాతవార్త:** ఎల్‌నినో ప్రభావం వల్ల హంద్రీనీవా నీటిని తాగునీటికి మాత్రమే వాడాలని, కెనాల్సి నుంచి అక్రమంగా సాగునీటికి వాడకూడదని అనంతపురం జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో ఆదేశాల అమలుకు అధికార యంత్రాంగం నడుం బిగించింది. ఈ క్రమంలో వజ్రకరూరు మండలం రైతులు ఆందోళనకు దిగడం చర్చని అంశంగా మారింది. రైతులకు విషమిచ్చి చంపండి. కళ్ళముందు పోతున్న నీటిని వాడుకోవద్దు అంటే ఆంక్షలు విధిస్తే ఎలా అంటూ ఆవేదనతో ఉరవకొండ గుంతకల్ ప్రధాన రహదారిపై రైతులు ధర్నాకు దిగిన సంఘటన సోమవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ ను ఏర్పాటు చేసినప్పటి నుంచి కృష్ణా జలాలను వాడుకుంటూ రైతులు పొలాలను సాగు చేస్తున్నారు. ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా మిరప పంటను కాలువ నీటిని నమ్ముకుని వందలాది ఎకరాలలో మండలంలో సాగు చేస్తున్నారు. ప్రస్తుత ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో తీవ్రవర్ష భావ పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. మెట్ట ప్రాంతా లలో వర్షాధారం క్రింద సాగు చేస్తున్న పంటలు వర్షం లేక ఎండిపోయే పరిస్థితి నెలకొంది. వారం రోజుల క్రితం హంద్రీనీవా నీరు రావడంతో రైతులు వందలాది ఎకరాలలో మిరప పంటను సాగు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో హెచ్ ఎన్ ఎస్ ఎస్ అధికారులు సోమవారం పొట్టిపాడు ఫీడర్ ఛానల్ లోని 11 కెవి జంపర్ ను కట్ చేశారు. రైతులకు సంబంధించిన విద్యుత్ కనెక్ష న్లకు త్రీ పేజ్ రాక విద్యుత్ మోటార్లు ఆడకుండా నిలిచిపోయాయి. మోటర్లు నిలిచిపోవడంతో పంటలకు నీరు అందలేదు. దీంతో ఆగ్రహించిన రైతన్నలు మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ వద్ద ఉరవకొండ గుంతకల్ ప్రధాన రహదారిపై 3 ఫేస్ కనెక్షన్ ను పునరుద్ధరించాలంటూ రహదారిపై ట్రాక్టర్ ను అడ్డంగా ఉంచి ధర్నాకు దిగారు. ఇరువైపులా పదుల సంఖ్యలో వాహనాలు రహదారిపై నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు ధర్నా వద్దకు చేరుకుని రైతులను ధర్నాను విరమింపచేసే ప్రయత్నం చేయగా.... రైతులు ఆవేదనతో లక్షలాది రూపాయలు వెచ్చించి పంటలను సాగు చేస్తే ఉన్నపలంగా విద్యుత్ కనెక్షన్లు ఎలా కట్ చేస్తారంటూ ప్రశ్నించారు. అప్పులు చేసి వారి భార్యల నగలను తాకట్టుపెట్టి పెట్టుబడులుగా పెట్టామన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో పంటలు పండక పోతే ఆత్మహత్య చేసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా కనెక్షన్ ఎలా కట్ చేస్తారు అంటూ అధికారులు నిలదీశారు. మూడు నెలలుగా నిద్రపోయారా అంటూ ప్రశ్నించారు. కళ్ళు ముందు నీళ్ళు పోతూ ఉంటే వాడుకోకుండా ఉండమంటే ఎలా అంటూ వాదనకు దిగారు. కళ్ళు ముందు వాడిపోయే పరిస్థితి చూడాలంటే కడుపు తరుక్కుపోతుందన్నారు. ఇలాంటి పరిస్థితులు కంటే రైతులకు విషమిచ్చి చంపాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఐ నాగ స్వామి చరవాణిలో రైతులతో మాట్లాడుతూ విద్యుత్ అధికారులతో మాట్లాడి త్రీఫేస్ కనెక్షన్ పునరుద్ధరిస్తానని హామీ ఇవ్వడంతో వారు ధర్నాను విరమించారు.

# దేశ అంతర్గత భద్రతా సేవల్లో సిఆర్‌పిఎఫ్ భేష్

- జవాన్ల సంక్షేమానికి మోడీ సర్కార్ అత్యంత ప్రాధాన్యం
- సిఆర్‌పిఎఫ్ బలగాల ఆధునీకరణపై కేంద్రం దృష్టి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్





**పీలేరు, ఆగస్టు 17 ప్రభాతవార్త:** తిరుపతి విమానాశ్రయంలో దిగిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు టిటిడి సభ్యులు భానుప్రకాశ్, ఇతర అధికారులు స్వాగతం పలికారు. అక్కడి నుండి నేరుగా రోడ్డు మార్గంలో బయలుదేరి కలికిరిలోని సిఆర్‌పిఎఫ్ కేంద్రానికి చేరుకున్నారు. తొలుత అమరవీరుల స్థూపాన్ని సందర్శించి నివాళి అర్పించారు. సిఆర్‌పిఎఫ్ ఉన్నతాధికారులు కేంద్రమంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రూ.26 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఆఫీసర్స్ మెస్, సబార్డినేట్ ఆఫీసర్స్ మెస్, రిక్రియేషన్ క్లబ్, స్టోర్, ట్రేడ్స్‌మెన్ బ్లాక్ భవనాల సముదాయాన్ని కేంద్ర మంత్రి ప్రారంభించారు. ఇందులో రూ.9.47 కోట్లతో ఆఫీసర్స్ మెస్, రూ.7.9 కోట్లతో సబార్డినేట్ మెస్, రూ.4.9 కోట్లతో రిక్రియేషన్ క్లబ్, రూ.4.55 కోట్లతో స్టోర్ బ్లాక్ భవనాలను నిర్మించారు. ఆయా భవనాలను నేడు కేంద్రమంత్రి బండి సంజయ్ జాతికి అంకితం చేయడం గమనార్హం. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఆర్‌పిఎఫ్ ఎడిజి సౌత్ జోన్ రవిదీప్ సింగ్ సాహి, ఐజీ దినేష్ ప్రతాప్ ఉపాధ్యాయ్, బ్రిగేడియర్ అనుపమ్ శర్మ, డిఐ సుభాష్ చంద్రశర్మ, చీఫ్ ఇంజనీర్ సీఎన్.సురేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిఆర్‌పిఎఫ్ జవాన్లను ఉద్దేశించి కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ, 'సిఆర్‌పిఎఫ్ బలగాలకు అందిస్తున్న మౌలిక వసతులను మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోంది. అందులో భాగంగా ఈ రోజు ఆఫీసర్స్ మెస్, సబార్డినేట్ ఆఫీసర్స్ మెస్, రిక్రియేషన్ క్లబ్, స్టోర్, ట్రేడ్స్‌మెన్ బ్లాక్‌ను ప్రారంభించాం. దేశ అంతర్గత భద్రత, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు 24గంటలు విధుల్లో ఉండే మన బలగాల సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అనే విషయం మనందరికీ తెలుసు. మీరు దేశ భద్రత, సార్వభౌమత్వం కోసం మీ ప్రాణాలను సైతం పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్నారు. అందుకే మీకు సాధ్యమైనంత మెరుగైన, ప్రపంచస్థాయి సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత. రిక్రియేషన్ క్లబ్‌లో మన జవాన్ల మానసిక, శారీరక ఆరోగ్యానికి వినోదానికి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ క్లబ్ మన వీర జవాన్లకు ఒత్తిడి తగ్గించుకోవడానికి, ఒకరితో ఒకరు కలిసిమెలిసి ఉండటానికి, ఆటలు, క్రీడల ద్వారా కొత్త ఉత్సాహం పొందడానికి సహాయపడుతుంది. ముఖ్యమైన వస్తువులు, వనరులను మరింత సురక్షి తంగా, క్రమబద్ధంగా నిర్వహించడానికి, భద్రపరచడానికి స్టోర్ బ్లాక్, ట్రేడ్స్‌మెన్ బ్లాక్ ఉపయోగపడతాయి. ఈ ఆధునిక భవనాలు బలగాల పనితీరు, కార్యాచరణ సామర్థ్యాలను మరింత బలోపేతం చేస్తాయి. ట్రేడ్స్‌మెన్ బ్లాక్ మన కష్టపడి పనిచేసే సిబ్బందికి మెరుగైన పని వాతావరణాన్ని అందిస్తుంది. ప్రధాని మోడీ నాయకత్వంలో, హోం మంత్రి అమిత్ షా మార్గదర్శనంలో బలగాల ఆధునీకరణకు అనేక చర్యలు చేపడుతున్నాం. దీంతోపాటు జవాన్ల, వారి కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి పూర్తిగా కట్టుబడి ఉన్నాం. మీరు దేశ అంతర్గత భద్రత కోసం విధుల్లో ఉన్నప్పుడు, మొత్తం దేశం సురక్షి తంగా ఉందనే నమ్మకంతో ఉంటుంది. అందుకే మీ ప్రతి అవసరాన్ని చూసుకోవడం మా బాధ్యత. ఈ ఆధునిక మౌలిక వసతుల నిర్మాణంలో పనిచేసిన ఇంజనీర్లు, కార్మికులు, అధికారులందరికీ, ఈ పనిని రికార్డు సమయంలో పూర్తి చేసినందుకు నా అభినందనలు. ఈ కొత్త సౌకర్యాలు మీ ఆత్మవిశ్వాసాన్ని, మనోధైర్యాన్ని మరింత పెంచుతాయని, దేశ సేవ పట్ల మిమ్మల్ని మరింత ప్రేరేపిస్తాయని పూర్తి నమ్మకం ఉంద్ని అని బండి సంజయ్ పేర్కొన్నారు.

## మోంట్ ఎల్‌బ్రస్ వెస్ట్ పీక్ శిఖరాన్ని అధిరోహించిన 72యేళ్ల విజయవాడవాసి

**విజయవాడ, ఆగస్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** యూరప్‌లోనే అత్యంత ఎత్తయిన మోంట్ ఎల్‌బ్రస్ వెస్ట్ పీక్ శిఖరాన్ని విజయవాడకు చెందిన లింగం రవీంద్రరావు 72సంవత్సరాల వయస్సులో అధిరోహించారు. ఆగస్టు 14వ తేదీ 5642 మీటర్ల ఎత్తులో ఉండే ఆ శిఖరాన్ని ఆయన తన 17 ఏళ్ల మనవడు పోకూరి అనురాగ్‌తో కలిసి అధిరోహించారు. ఆయన చేసిన ఈ సాహస యాత్రకు అందరూ ఆశ్చర్యానికి గురయ్యారు. మంచు శిఖరం అధిరోహించేంత ఆరోగ్యం ఉండటంతో అంతర్జాలికులు ఆశ్చర్యానికి గురవుతున్నారు. మోంట్ ఎల్‌బ్రస్ వెస్ట్ పీక్ శిఖరాన్ని అధిరోహించాలని లింగం రవీంద్రరావు, ఆయన మనవడు అనురాగ్ నిర్ణయించుకున్నారు. ఈ నెల 14వ తేదీన ఆ మంచు శిఖరాన్ని అధిరోహించి ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. 72 ఏళ్ల వయస్సులో తాత చేసిన సాహసానికి అందరూ హ్యాట్సాఫ్ చెప్పేశారు.లింగం రవీద్రరావు మనవడు అనురాగ్ పోకూరి ఇద్దరూ కలిసి ఎల్‌బ్రస్ వెస్ట్ పీక్, ఈస్ట్ పీక్‌లను అధిరోహించారు. అనురాగ్ ప్రముఖ నిర్మాత ఈతరం ఫిల్మ్ అధినేత పోకూరి బాబూరావు మనవడు.



## తిరుపతి జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎసిబి సోదాలు

- రూ.2.48 లక్షలు నగదు స్వాధీనం




**తిరుపతి(క్రైమ్), ఆగస్టు 17 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలో ఇటీవల సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అక్రమాలు, అవినీతిపై ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం తిరుపతి ఎసిబి అధికారులు డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. ఆకస్మిక తనిఖీల్లో సోమవారం జరిగిన లావాదేవీలతో సంబంధం లేకుండా అదనంగా ఉన్న రూ.2.48లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. సోమవారం ఆస్తి రిజిస్ట్రేషన్‌కు సంబంధించి 42 రిజిస్ట్రేషన్లు జరిగాయి. కార్యాలయంలో సిబ్బంది అలాగే ఉన్న సమయంలో చేపట్టిన తనిఖీల్లో సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. పలు ఆరోపణలు రావడంతో ప్రత్యేక దృష్టి పెట్టామని, కార్యాలయంలోని సిబ్బందిని విచారణ చేస్తున్నారు.

**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY**
Thulluru Mandal, Guntur District - 522237, Andhra Pradesh
NIT No. 21/MAU61-ADMN0STG(OTH)/12/2026/2nd call Dt: 14/08/2026
**E-PROCUREMENT TENDER NOTICE**
Name of Work: APCRDA - "Request for Proposal (RFP) for Selection of Consultant to Provide Comprehensive Multi-layered Third-Party Quality Assurance & Quality Control Services for infrastructure and construction works of development in Amaravati Capital City, Andhra Pradesh, India". The bid can be downloaded on AP e-procurement portal from **19.08.2026 to 03.09.2026 up to 14.00 Hrs.** Due date for submission of Bid is **03.09.2026 up to 15.00 Hrs**, Technical bid opening **03.09.2026 @ 16.00 Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in.**
Sd/- Commissioner, APCRDA, Amaravati

# ప్రజాప్రతినిధులపై 4,192 కేసులు

**326 మంది ఎంపిలు, 14 మంది సిఎంలపై క్రిమినల్ కేసులు**

**తెలంగాణ సిఎం రేవంత్‌పై 89, బెంగాల్ సిఎంపై 29, కర్ణాటక సిఎంపై 19**

**సుప్రీంకోర్టుకు అమికస్ క్యూరీ నివేదికలో వెల్లడి**

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** రాజకీయాల్లో నేరపూరిత ధోరణులపై సుప్రీంకోర్టుకు సమర్పించిన ఒక నివేదిక ప్రకారం, లోక్‌సభలోని 543 మంది సభ్యులలో 251 మందిపై, రాజ్యసభలోని 233 మంది సభ్యులలో 75 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఎంపిలు, ఎమ్మెల్యేలపై ఉన్న క్రిమినల్ కేసుల విచారణను వేగవంతం చేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంలో 'అమికస్ క్యూరీ'గా నియమితులైన సీనియర్ న్యాయవాది విజయ్ హన్సారియా సుప్రీంకోర్టులో సమర్పించిన అఫిడవిట్‌లో ఈ వివరాలు వెల్లడించారు. పార్లమెంటు సభ్యులు, శాసనసభ సభ్యులపై మొత్తం 4,000కు పైగా క్రిమినల్ కేసులు ఉన్నాయని అందులో పేర్కొన్నారు. దేశంలోని 28 రాష్ట్రాలకు గాను 14 రాష్ట్రాల ముఖ్యమంత్రులు తమపై తీవ్రమైన నేరాలతో సహా క్రిమినల్ కేసులు ఉన్నట్లు ప్రకటించారని ఆ అఫిడవిట్ తెలిపింది.

ఆ గణాంకాల ప్రకారం, తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిపై 89 కేసులు ఉన్నాయి. ఆ తర్వాతి స్థానాల్లో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి (29 కేసులు), కర్ణాటక ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ (19 కేసులు) ఉన్నారు. కేసుల విచారణ వేగంగా జరిగేలా సుప్రీంకోర్టు, హైకోర్టులు పర్యవేక్షిస్తున్న ప్పటికీ, 2018 నుండి ఎంపిలు, ఎమ్మెల్యేలపై పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసుల సంఖ్య దాదా పు ఒకే స్థాయిలో కొనసాగుతోందని హన్సారియా కోర్టుకు నివేదించారు. వివిధ హైకోర్టుల నుండి సమాచారాన్ని సేకరించిన అమికస్, 2025లో 1,243 క్రిమినల్ కేసుల పరిష్కారం జరిగిందని, అదే సమయంలో 1,050 కొత్త కేసులు నమోదయ్యాయని సుప్రీంకోర్టుకు తెలిపారు.

మాజీ, ప్రస్తుత ఎంపిలు/ఎమ్మెల్యేలపై మొత్తం 4,192 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని ఆయన కోర్టుకు వివరించారు. "అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎడిఆర్) నివేదికను ప్రస్తావిస్తూ సమర్పించిన అఫిడవిట్ ప్రకారం, లోక్‌సభలోని 543 మంది సభ్యులలో 251 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. వీరిలో 170 మందిపై తీవ్రమైన క్రిమినల్ కేసులు (ఐదేళ్లు లేదా అంతకంటే ఎక్కువ జైలు శిక్ష పడే అవకాశం ఉన్నవి) నమోదయ్యాయి.

అలాగే, రాజ్యసభలోని 233 మంది సభ్యులలో 75 మంది (33 శాతం) పై క్రిమినల్ కేసులు ఉన్నాయి. వీరిలో 40 మంది (18 శాతం)పై తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నాయి. అలహాబాద్ హైకోర్టు నుండి నివేదిక అందకపోవడంతో ఉత్తరప్రదేశ్ మినహా, వివిధ హైకోర్టులు సమర్పించిన నివేదికల విశ్లేషణను కూడా ఆ సీనియర్ న్యాయవాది దాఖలు చేశారు. న్యాయవాది స్నేహ కలిత ద్వారా దాఖలు చేసిన అఫిడవిట్ ప్రకారం, కేరళకు చెందిన 20 మంది ఎంపిలలో 19 మంది (95 శాతం) క్రిమినల్ ఆరోపణలను ఎదుర్కొంటున్నారు, వీరిలో 11 మందిపై తీవ్రమైన కేసులు ఉన్నాయి.

తెలంగాణకు చెందిన 17 మంది ఎంపీలలో 14 మంది (82 శాతం) పై క్రిమినల్ ఆరోపణలు ఉన్నాయి. అలాగే ఒడిశాలో 76 శాతం (21 మందిలో 16 మంది), జార్ఖండ్‌లో 71 శాతం (14 మందిలో 10 మంది), తమిళనాడులో 67 శాతం (39 మందిలో 26 మంది) ఎంపిలపై కేసులు ఉన్నాయి. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, బీహార్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ వంటి ఇతర ప్రధాన రాష్ట్రాల్లో దాదాపు 50శాతం మంది ఎంపిలపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. హర్యానా (10 మంది ఎంపిలు), ఛత్తీస్‌గఢ్ (11 మంది ఎంపిలు) రాష్ట్రాల్లో ఒక్కొక్క ఎంపిపై మాత్రమే క్రిమినల్ ఆరోపణలు ఉన్నాయి. పంజాబ్‌లో 13 మందిలో ఇద్దరు, అసోంలో 14 మందిలో ముగ్గురు, ఢిల్లీలో ఏడుగురిలో ముగ్గురు, రాజస్థాన్‌లో 25 మందిలో నలుగురు, గుజ రాత్‌లో 25 మందిలో ఐదుగురు, మధ్యప్రదేశ్‌లో 29 మం దిలో తొమ్మిది మంది ఎంపిలపై క్రిమినల్ ఆరోపణలు ఉన్నాయి.

ఎంపిలు/ఎమ్మెల్యేలపై ఉన్న క్రిమినల్ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు అత్యున్నత న్యాయస్థానం పర్యవేక్షణ అవసరమని 'అమికస్ క్యూరీ' పేర్కొన్నారు. ఎంపిలు/ఎమ్మెల్యేల కేసుల విచారణను ప్రత్యేక కోర్టులు మాత్రమే చేపట్టాలని, ఆ కేసుల విచారణ పూర్తయిన తర్వాతే ఇతర కేసులను చేపట్టాలని ఆయన కోరారు. అన్ని జిల్లాల ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జీలు, ప్రత్యేక కోర్టులకు సాధారణ కోర్టు విధులను కేవలం విచారణ.

సుమోటో రిట్ పిటిషన్లలో, హైకోర్టులు న్యాయపరంగా నెలవారీగా విచారణ పురోగతిని పర్యవేక్షించాలి. అలాగే, అభియోగాలు నమోదు చేసిన తేదీ నుండి ఏడాదిలోపే పెండింగ్‌లో ఉన్న అన్ని కేసులను వేగంగా ముగించేలా చూడాలి అని అమికస్ న్యాయవాది తెలిపారు. మూడేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్న కేసులను హైకోర్టులు సూమోటాగా పర్యవేక్షించి, ప్రతి కేసులోనూ సమర్థవంతమైన ఉత్తర్వులు జారీ చేయాలని కూడా ఆ సీనియర్ న్యాయవాది అభ్యర్థించారు.



### ఉక్రెయిన్‌పై రష్యా క్షిపణి దాడి

## లక్ష్మీమిట్టల్ స్టీల్ ప్లాంట్ ధ్వంసం

### ఇద్దరి మృతి, పలువురికి తీవ్రగాయాలు

**కీవ్, ఆగస్టు 17:** భారత సంతతి బిలియనీర్ లక్ష్మీ మిట్టల్‌కు చెందిన స్టీల్ ఫ్యాక్టరీపై క్షిపణి దాడి జరిగింది. ఉక్రెయిన్‌లోని క్రివి రిహ్‌నగరంలో ఆర్సెలార్ మిట్టల్ మైనింగ్ అండ్ మెటలర్జికల్ కాంప్లెక్స్ పైకి రష్యా నుంచి క్షిపణి దూసుకొచ్చింది. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా, 14 మంది కార్మికులు గాయపడ్డారు. ఈ దాడి కారణంగా కోర్ ఎనర్జీ, బ్లాస్ట్ ఫర్నేస్ కార్యకలాపాలు దెబ్బతినడంతో ఉత్పత్తి పాక్షికంగా నిలిచిపోయింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమై నాలుగేళ్లు దాటింది. మధ్య మధ్యలో దాడులు కాస్త తగ్గినా ఇటీవల తీవ్రరూపం దాల్చాయి. రష్యాలోని సైనిక పరిశ్రమలు, ఇంధన సదుపాయాలను కీవ్ లక్ష్యంగా చేసుకుంటోంది. దీంతో పుతిన్ ప్రభుత్వం ఇంధన కొరతతో సతమతమవుతోంది. ఇదిలా ఉండగా ఆదివారం రష్యా వ్యాప్తంగా వందల డ్రోన్లతో ఉక్రెయిన్ విరుచుకుపడింది. ఈ దాడుల్లో ఆరుగురు మృతి చెందారు. యుద్ధం ప్రారంభం నుంచి ఉక్రెయిన్ నిర్వహించిన అతిపెద్ద గగనతల దాడుల్లో ఇదీ ఒకటి. రాత్రికి రాత్రే దాదాపు 822 ఉక్రెయిన్ డ్రోన్లను కూల్చేశామని మాస్కో అధికారులు వెల్లడించారు. రష్యా సంపన్న మహిళ తత్యానా కిమ్‌కు చెందిన వైల్డ్ బెర్రీస్ సంస్థపై ఈ దాడుల ప్రభావం తీవ్రంగా ఉంది. ఇదొక ఆన్‌లైన్ రిటైలర్ సంస్థ. ఉక్రెయిన్ వరుసదాడులలో ఈ కంపెనీ వేర్‌హౌస్‌లు మంటల్లో చిక్కుకున్నాయి. దీనికి ప్రతిగా ఉక్రెయిన్‌పై రష్యా విరుచుకుపడింది. ఈ క్రమంలో జరిగిన క్షిపణి దాడిలో లక్ష్మీ మిట్టల్ ఫ్యాక్టరీ మంటల్లో చిక్కుకుంది. ఈ దాడిని కంపెనీ ధ్రువీకరించింది. లక్ష్మీ మిట్టల్ సంస్థ ఉక్రెయిన్‌లోనే అతిపెద్ద స్టీల్ ఉత్పత్తిదారుగా ఉంది. మరోవైపు, రష్యా దాడుల ప్రభావం రాజధాని కీవ్‌లో కూడా కని పించింది. నగరంలోని అతిపెద్ద బుక్ మార్కెట్‌లో మంటలు చెలరేగాయి. పుతిన్ సేనల దాడులపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆగ్రహం వ్యక్తంచేశారు. పౌర సదుపాయాలపై రష్యా దాడులు చేస్తోందని ఆరోపించారు.

## బిజెపి సోషల్ మీడియా విభాగం కన్వీనర్‌గా దీపక్ మాస్కే



**న్యూఢిల్లీ,ఆగస్టు 17:** రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బీజేపీ తన జాతీయ బృందంలో కీలక మార్పులు చేసింది. ఇందులో భాగంగా దీపక్ మాస్కేను పార్టీ సోషల్ మీడియా విభాగం కన్వీనర్‌గా నియమించింది. ఆయనకు సహాయకులుగా ప్రీతి గాంధీ, శివానంద ద్వివేది, అలోక్ భట్, అరుణ్ యాదవ్‌లను సోషల్ మీడియా కోకన్వీనర్లుగా నియమించింది. బీజేపీ ఐటీ విభాగం ఇన్‌చార్జ్‌గా చాలాకాలంగా పనిచేసిన అమిత్ మాలవీయ కొత్త బృందాన్ని అభినందించారు. సోషల్ మీడియా విభాగం అధిపతిగా తన స్థానంలో దీపక్ మాస్కే బాధ్యతలు స్వీకరించనున్నారని ఆయన తెలిపారు. దీపక్ మాస్కే జీతో పాటు కోకన్వీనర్లుగా నియమితులైన ప్రీతి గాంధీ, శివానంద ద్వివేది, అలోక్ భట్, అరుణ్ యాదవ్‌లకు ప్రత్యేకంగా అభినందనలు. గత దశాబ్ద కాలంగా వీరందరితో కలిసి పనిచేసే అవకాశం నాకు లభించింది. వారి నాయకత్వంలో బీజేపీ డిజిటల్ కమ్యూనికేషన్ మరిన్ని మైలురాళ్లను చేరుకుంటుందని, ప్రజా చర్చను మరింత ప్రభావవంతంగా తీర్చిదిద్దుతుందని నమ్ముతున్నాను" అని మాలవీయ పేర్కొన్నారు.

## జార్ఖండ్‌లో నిరసనకారులతో చర్చించండి

### సీఎం హేమంత్ సోరెన్‌కు రాహుల్‌గాంధీ లేఖ



**రాంచి, ఆగస్టు 17:** జార్ఖండ్‌లో ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షల్లో అవకతవకలు జరిగాయంటూ విద్యార్థులు చేపట్టిన ఆందోళనపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ స్పం దించారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులను కలిసి వారి సమస్యలను వినాలని జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను కోరారు. ఈ మేరకు ఆగస్టు 14న సోరెన్‌కు రాహుల్ గాంధీ లేఖ రాశారు.

# ఒమన్ జోక్యం చేసుకుంటే బాంబులతో ధ్వంసం చేస్తాం

### యుఎస్ అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిక

**వాషింగ్టన్,ఆగస్టు 17:** ఇరాన్ నౌకలపై అమెరికా విధించిన దిగ్బంధనానికి ఒమన్ అడ్డుపడితే ఆ దేశంపై బాంబులతో దాడి చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం తీవ్ర హెచ్చరికలు చేశారు. ఇరాన్‌పై ఒత్తిడి పెంచేందుకే హర్మూజ్ జలసంధిలో నౌకలపై దిగ్బంధనం విధించినట్లు ఆయన తెలిపారు. ఒమన్ మా చర్యలకు అడ్డుగా వస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇరాన్‌పై విధించిన దిగ్బంధనం ఆ దేశంపై ఒత్తిడి పెంచుతోందని చెప్పారు. అయితే ఇరాన్‌తో వివాదానికి ముగింపు పలికేందుకు తన వద్ద ఎలాంటి కాలపరిమితి లేదని, తాను తొందరపడటం లేదని స్పష్టం చేశారు. ఇరాన్ లొంగిపోతున్నట్లు తెల్ల జెండా ఎగురవేయాలి అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ (ఐఆర్‌జీసీ) అధికారులతో అమెరికా చర్చలు జరుపుతున్న విషయాన్ని కూడా ఆయన ధ్రువీకరించారు. వారు మంచి పోకర్ ఆటగాళ్లు కానీ వారు చనిపోతున్నారని ట్రంప్ వ్యాఖ్యానించారు. నాకు ఎలాంటి కాలపరిమితి లేదు. నేను తొందరపడటం లేదు. అమెరికా మధ్యంతర ఎన్నికలకు నా ఆలోచనలకు ఎలాంటి సంబంధం లేదని ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్‌కు అణ్వాయుధం ఉండకూడదు ఇరాన్ అణ్వా యుధాన్ని సమకూర్చుకోవడాన్ని తాను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోనని ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. ఇరాన్‌కు ఏ విధంగానూ, ఏ రూపంలోనూ అణ్వాయుధం ఉండకూడదు. ఇదే మొదటి లక్ష్యం ఎప్పటికీ ఇదే మొదటి లక్ష్యంగా ఉంటుందని తన సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, హర్మూజ్ జలసంధి మీదుగా నౌకల రాకపోకలకు సంబంధించిన మార్గ పటంపై ఒమన్‌తో అవగాహనకు వచ్చినట్లు ఇరాన్ ప్రకటించింది. దీనికి సంబంధించిన వివరాలను ఖరారు చేసి, సంయుక్త ప్రకటన విడుదల చేసేందుకు ఇరు దేశాలు కసరత్తు చేస్తున్నాయి. నౌకల రవాణా



మార్గానికి సంబంధించిన మ్యాప్‌పై అవగాహన కుదిరింది. మ్యాప్‌తో పాటు సంయుక్త ప్రకటనను కలిపి ఒక ప్యాకేజీగా ఖరారు చేయాలని మేము ముందుగానే నిర్ణయించుకున్నాం. ఆ ప్రక్రియ కొనసాగుతోందని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయీ తెలిపారు. హర్మూజ్ జలసంధి మీదుగా నౌకల రాకపోకలను ఎలా నిర్వహించాలన్న అంశంపై ఇరాన్, ఒమన్ దేశాలు చర్చలు జరుపుతున్నాయి. ఈ ఒప్పందం అమల్లోకి వస్తే నౌకలు ఇరాన్‌కు సమీపంలోని మార్గం ద్వారా హోర్ముజ్‌లోకి ప్రవేశించి, ఒమన్‌కు సమీపంలోని మార్గం ద్వారా బయటకు వెళ్లే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## సంక్షిప్త వార్తలు

### ఇరాన్‌పై అణుదాడికి అమెరికా సిద్ధం!



**వాషింగ్టన్, ఆగస్టు 17:** అమెరికా కాంగ్రెస్ మాజీ సభ్యురాలు, రిపబ్లికన్ పార్టీ నాయకురాలు మర్జోరీ టేలర్ గ్రీన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అణ్వాయుధాలను నియంత్రించడమే తమ లక్ష్యమని అగ్ర రాజ్య అధ్యక్షుడు ట్రంప్ బయటకు చెప్తున్నప్పటికీ ఇరాన్‌పై అణుదాడులు ప్రారంభించడానికి రహస్యంగా సన్నద్ధమవుతున్నారని పేర్కొన్నారు. త్వరలో ఈ అణుదాడులు చేయడానికి ట్రంప్ యంత్రాంగం ప్రణాళికలు రచిస్తోందన్నారు. ఇందుకోసం ప్రభుత్వ ఉన్నతస్థాయి అధికారులు వ్యూహాత్మక సమావేశాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ అణుదాడుల వల్ల ప్రపంచం మొత్తం సంఘర్షణలోకి, ఆర్థిక మాంద్యంలోకి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

### 1.6 లక్షల మంది ఫాలోయ్యర్లు.. ఆ వెంటనే అదృశ్యం



**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** దిమాగీ నక్సల్ పార్టీ పేరుతో ఉన్న ఓ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ఒక్కసారిగా తెరపైకి వచ్చి, కేవలం ఒక్కరోజులోనే 1.6లక్షలకు పైగా ఫాలోవర్లను సంపాదించింది. అయితే ఎంతవేగంగా వెలుగులోకి వచ్చిందో అంతే వేగంగా అదృశ్యమైంది. ఈ ఖాతాలో మొత్తం 62 పోస్టులు ఉండగా, సుమారు 35 మందిని ఫాలో అవుతున్నట్లు ఇన్‌స్టాగ్రామ్‌లో సమాచారం కనిపించింది. ఖాతా ఈ నెలలోనే ప్రారంభమైనట్లు వివరాలు వెల్లడించాయి. ఖాతా యూజర్‌నేమ్‌ను ఒకసారి మార్చినట్లు కూడా లాగ్‌లో నమోదైంది. అయితే ఈ ఖాతాను ఎవరు నిర్వహించారనే వివరాలు మాత్రం వెల్లడికాలేదు.

### ఉజ్జయిని దేవాలయంలో తొక్కిసలాట: పలువురికి గాయాలు

**ఉజ్జయిని, ఆగస్టు 17:** మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో ఉన్న దేవాలయంలో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో పలువురికి గాయాలయ్యాయి. దైవ దర్శనానికి భక్తులు పోటెత్తడంతో ఈ ఘటన జరిగింది. పోలీసులు స్పందించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. మధ్యప్రదేశ్, ఉజ్జైన్‌లో ప్రసిద్ధ మహాకాళేశ్వర ఆలయ ప్రాంగణంలోనే శ్రీహరసిద్ధి మాతా శక్తిపీఠ్ టెంపుల్, శ్రీబడా గణేష్ మందిర్ పరిధిలో సోమవారం ఉదయం ఈ ఘటన జరిగింది. ఇక్కడే నాగచంద్రేశ్వర ఆలయం కూడా ఉంది. శ్రావణ సోమవారం కావడంతో నాగచంద్రేశ్వర ఆలయానికి భక్తులు పోటెత్తారు. అక్కడ ఏదో విద్యుత్ షాక్ తగిలింది అనే ప్రచారం జరగడంతో ఒకరినొకరు తోసుకున్నారు. దీంతో ఒక్కసారిగా తొక్కిసలాట జరిగింది.

### బీర్‌భుమ్ హోటల్‌లో అగ్నిప్రమాదం: ఐదుగురు సజీవదహనం



**కోల్‌కత్తా, ఆగస్టు 17:** పశ్చిమ బెంగాల్‌లో ఒక హోటల్‌లో జరిగిన ఈ ప్రమాదంలో ఐదుగురు సజీవ దహనమయ్యారు. మరికొందరు గాయపడ్డారు. ఈ ఘటన బీర్భూమ్ జిల్లా, తారాపీట్ లోని ఒక హోటల్‌లో సోమవారం వేకువజామున జరిగింది. కస్టమర్లు, సిబ్బంది గాఢనిద్రలో ఉండగా, ఉదయం 4.00 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. తారాపీట్ ఈ ప్రాంతంలో ఆధ్యాత్మిక కేంద్రం. ఇక్కడి దేవాలయానికి భక్తులు భారీగా వస్తుంటారు. ఈ రోజు చివరి శ్రావణ సోమవారం కావడంతో భక్తులు భారీగా వచ్చారు.

### ఎల్పీజీ ఇకేవైసి గడువు 23వరకూ పొడిగింపు

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** ఎల్పీజీ కనెక్షన్ వినియోగదారులకు ప్రభుత్వం ఊరటనిచ్చే వార్త అందించింది. ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేయడానికి నిర్దేశించిన గడువును ఈనెల 16 నుంచి ఆగస్టు 23 వరకు పొడిగించారు. సర్వర్ సమస్యల వల్ల లేదా సమయం లేక ఇప్పటివరకు ధృవీకరణ పూర్తి చేసుకోని వారికి ఇది నిజంగా శుభవార్త. అయితే ఈ గడువు పెంపు కొంత వెసులుబాటును ఇచ్చినప్పటికీ, క్షేత్రస్థాయి సాంకేతిక అవస్థల వల్ల పౌరుల ఇబ్బందులు పూర్తిస్థాయిలో తొలిగిపోలేదు. గడువు పొడిగించినప్పటికీ సర్వర్ సమస్యలు వినియోగదారులను తీవ్రంగా వేధిస్తున్నాయి.

### ప్రశ్నపత్రాల లీకేజిలపై 50 మందికిపైగా సిబ్బంది తొలగింపు

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** ప్రశ్నాపత్రాల లీకేజీ, పరీక్షల్లో అవకతవకల పై కొద్ది రోజులుగా పెద్ద ఎత్తున విమర్శలు వస్తుండడంతో జాతీయ పరీక్షల ఏజెన్సీ ఎన్టీయే కీలక చర్యలు చేపట్టింది. పరీక్షా విధానాన్ని సమూలంగా ప్రక్షాళన చేసే చర్యల్లో భాగంగా 50 మందికిపైగా సిబ్బందిని తొలగించింది. సంస్థలోని కీలక స్థానాల్లో నిపుణులను నియమిస్తున్నది. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖ ప్రకటన వెలువరించింది.

## రాహుల్‌గాంధీకి సుప్రీంలో ఊరట

### ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో హైకోర్టు తీర్పుపై సుప్రీంస్టే



**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** రాహుల్ గాంధీకి ఇది ఒక పెద్ద ఊరట. ఆదాయానికి మించి ఆస్తులున్నాయన్న ఆరోపణలపై అలహాబాద్ హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు స్టే విధించింది. హైకోర్టు ఉత్తర్వును సవాలు చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ పూర్తయ్యే వరకు, కాంగ్రెస్ నాయకుడిపై ఉన్న ఆదాయానికి మించిన ఆస్తుల కేసును ముందుకు తీసుకెళ్లవద్దని అలహాబాద్ హైకోర్టును సుప్రీంకోర్టు సోమవారం ఆదేశించింది. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడికి సంబంధించిన ఈ కేసులో, తన ఆదేశాల మేరకు హైకోర్టుకు ఎలాంటి నివేదిక దాఖలు చేయవద్దని సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌లను కూడా సుప్రీం కోర్టు ఆదేశించింది. ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, న్యాయమూర్తులు జయమాల్య బాగ్చీ, వి. మోహనలతో కూడిన ధర్మాసనం, గాంధీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలను పరిగణనలోకి తీసుకుని, హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన కర్ణాటక నివాసి ఎస్. విఘ్నేష్ శిశిర్‌తో పాటు సిబిఐ, ఇడిలకు నోటీసులు జారీ చేసింది. సుప్రీంకోర్టులో తదుపరి విచారణ జరిగే తేదీ వరకు ఈ కేసు తదుపరి విచారణను వాయిదా వేయాలని ధర్మాసనం అలహాబాద్ హైకోర్టును ఆదేశించింది. ఈ కేసులోని ఆరోపణలు అత్యంత తీవ్రమైనవని, ఇది ఆదాయానికి మించిన ఆస్తుల కిందకు వస్తుందని కేంద్రం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వి రాజు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై తీవ్రంగా స్పందించిన ధర్మాసనం, 'ఆరోపణలు అంత తీవ్రమైనవే అయితే, దర్యాప్తు సంస్థలు ఇన్నాళ్లు ఎందుకు ఊరుకున్నాయి? దర్యాప్తు లేదా విచారణ ప్రారంభించడానికి కోర్టుల నుంచి ఒత్తిడి లేదా ఆదేశాలు వచ్చే వరకు ఎందుకు వేచిచూశాయి? చట్టప్రకారం మీకున్న స్వయంప్రతిపత్తి అధికారాలతో సొంతంగా ఎందుకు చర్యలు తీసుకోలేదంటూ సిబిఐ, ఇడి, కేంద్రంపై సుప్రీంకోర్టు ప్రశ్నించింది. తదుపరి విచారణ వాయిదా వేసింది.

## డైరెక్టర్ సుధా కొంగరకు ఊరట

**చెన్నై, ఆగస్టు 17:** ప్రముఖ సినీ దర్శకురాలు సుధా కొంగరకు మద్రాస్ హైకోర్టులో భారీ ఊరట లభించింది. బాకీ ఉన్న రూ.8.39 కోట్లు నాలుగు వారాల వ్యవధిలో సుధా కొంగరకు ఇవ్వాలని 'డాన్ పిక్చర్స్' సంస్థను ఆదేశించింది. నిర్ణీత గడువులోగా చెల్లించకపోతే, ఆ నిర్మాణ సంస్థ భవిష్యత్తులో నిర్మించే చిత్రాల ద్వారా వచ్చే లాభాల నుంచి ముందుగా సుధా కొంగర బాకీని తీర్చాల్సి ఉంటుందని పేర్కొంది. మద్రాస్ హైకోర్టు తీర్పుతో సుధా కొంగర ఊపిరి పీల్చుకున్నారు. శివకార్తికేయన్, శ్రీలీల జంటగా ఆమె దర్శకత్వంలో తెరకెక్కిన 'పరాశక్తి' చిత్రం పొంగల్ కానుకగా విడుదలై బాక్సాఫీస్ వద్ద పరాజయం పాలైన సంగతి తెలిసిందే. సినిమా పరాజయం కావ డంతో, నిర్మాణ సంస్థ 'డాన్ పిక్చర్స్' సుధా కొంగరకు ఇవ్వాల్సిన రూ.8.39కోట్ల పారి తోషికాన్ని ఎగ్గొట్టడంతో ఆమె న్యాయం కోసం మద్రాస్ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.

## షెహజాద్‌భట్టి ఉగ్రనెట్‌వర్క్ భగ్నం: అమిత్‌షా

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు ఐఎస్ఐ మద్దతుతో పనిచేస్తున్న షెహజాద్ భట్టి నెట్‌వర్క్‌పై భద్రతా బలగాలు భారీ దాడులు నిర్వహించాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారం తెలిపారు. దేశవ్యాప్తంగా 14రాష్ట్రాల్లో సమన్వయంతో చేపట్టిన ఆపరేషన్లలో 200 మందికి పైగా నెట్‌వర్క్ కార్య కర్తల ను అరెస్టుచేసి, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విధ్వంసక చర్యలకు ఉగ్రవాద సంస్థ చేసిన కుట్రలను భగ్నంచేసినట్లు ఆయన వెల్లడించారు.

## తమిళనాడుకు కావేరి జలాలు విడుదల చేయాల్సిందే: సుప్రీం

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** కావేరి నదీ జలాలను తమిళనాడుకు విడుదల చేసే అంశంలో కావేరి నీటి నిర్వహణ ప్రాధికార సంస్థ (సిడబ్ల్యుఎంఎ) జారీ చేసిన ఆదేశాలను కచ్చితంగా పాటించాలని కర్ణాటక ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. తమకు కేటాయించిన నీటిని కర్ణాటక విడుదల చేయడం లేదని పేర్కొంటూ తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా తాము ఇప్పటికే నీటిని విడుదలు చేస్తున్నామని, సోమవారం ఉదయం నాటికి 12 వేల క్యూసెక్కులకుపైగా నీటిని విడుదలు చేస్తున్నట్లు కర్ణాటక ప్రభుత్వం ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చింది. ఇరుపక్షాల వాదనల అనంతరం సిడబ్ల్యుఎంఎఆదేశాలనుఖచ్చితంగా అనుసరించాలని కర్ణాటకను ఆదేశించింది. అలాగే నీటి సరఫరాకు సంబంధించిన పరిస్థితులను తాము నిశితంగా పర్యవేక్షిస్తామని, నీటి విడుదలకు సంబంధించిన తాజా నివేదిక సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఆగస్టు 24కి వాయిదా వేసింది.

## అయోధ్య విరాళాల దుర్వినియోగం కేసు సిట్ నివేదిక బహిర్గతం చేసేందుకు సుప్రీం నిరాకరణ

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** అయోధ్యరామమందిర విరాళాల దుర్వినియోగం, చోరీ ఆరోపణలపై దర్యాప్తు చేయడానికి తన మునుపటి ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన 'సిట్' (ప్రత్యేక దర్యాప్తు బృందం) నివేదికను బహిర్గతం చేయాలని ఆదేశించడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. "ప్రస్తుతానికి నివే దికను బహిర్గతం చేయాలని ఆదేశించలేము.. దీనిపై తర్వాత పరిశీలిస్తాము.. ప్రస్తుతం మా దృష్టి కేవలం సిట్ దర్యాప్తుపైనే ఉంది.. అది తార్కిక ముగింపునకు చేరాలి" అని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. "సిట్‌ని తామే ఏర్పాటు చేశాము. అది మాకు జవా బుదారీగా ఉంటుంది. అది మాకు నివేదిక సమ ర్పించాల్సి ఉంటుంది. ఫోరెన్సిక్ ఆడిటర్‌ను కూడా కలిగి ఉన్న ఈ సిట్, తన స్థితిగతుల నివే దికను (స్టేటస్ రిపోర్ట్) సీల్డ్ కవర్‌లో సుప్రీంకోర్టుకు సమర్పిస్తుంది. అయితే, ఆ నివేదికను ముందుగా తాము పరిశీలిస్తాము. దానిని అన్ని పక్షాలకు విడుదల చేయాలా వద్దా అని నిర్ణయిస్తాము" అని ధర్మాసనం పేర్కొంది. సిట్ నివేదికను 3 వారాల్లోగా సమర్పించాలని ధర్మాసనం ఆదేశించింది.

## దిమాగి నక్సల్స్ అంటే వీళ్లే..

### ప్రధాని వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి రిజిజు వివరణ

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** ప్రధాని నరేంద్ర మోడీ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో చేసిన దిమాగీ నక్సల్స్ వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీశాయి. అసలు దిమాగీ నక్సల్ అంటే ఎవరనే ప్రశ్నలు ప్రతిపక్షాల నుంచి వచ్చాయి. ఈ నేపథ్యంలో కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు స్పందించారు. ఆ పదంతో ఎవరిని ఉద్దేశిస్తున్నారో మూడు అంశాల ద్వారా వివరించారు. మావోయిస్టులకు మద్దతు ఇస్తూ రాజ్యాంగాన్ని తిరస్కరించేవారిని 'దిమాగీ నక్సల్స్‌'గా పరిగణించవచ్చని రిజిజు చెప్పారు. ఇక, వేర్పాటువాదులకు మద్దతు ఇచ్చేవారు,



ఆర్టికల్ 370కి అనుకూలంగా నిలిచేవారు రెండో వర్గంలోకి వస్తారని పేర్కొన్నారు. దేశ సమైక్యతకు ముప్పు కలిగించే ఆలోచనలను ఆయన ఈ అంశాలతో ముడిపెట్టారు. ఈశాన్య రాష్ట్రాలను దేశంలోని మిగతా ప్రాంతాల నుంచి వేరు చేయాలని కోరుకునేవారు మూడో వర్గమని రిజిజు అన్నారు. సిలిగురి కారిడార్‌ను చికెన్ నెక్‌గా పిలుస్తారు. పశ్చిమ బెంగాల్‌లోని ఈ ఇరుకైన మార్గమే ఈశాన్య ప్రాంతాలకు దేశంలోని మిగతా ప్రాంతాలతో ప్రధాన అనుసంధానం. దీన్ని విడదీయాలని కోరుకునే వారి గురించి రిజిజు ప్రస్తావించారు. ఆగస్టు 15న ఎర్రకోట నుంచి ప్రసంగించిన మోడీ అడవుల్లో సాయుధ నక్సలిజాన్ని అణచివేశామని చెప్పారు. అయితే మావోయిస్టు భావజాలం మరో రూపంలో కొనసాగుతోందని హెచ్చరించారు. అధికార వ్యవస్థలోకి చొరబడిన అలాంటి భావజాలాన్ని గుర్తించి ఒంటరి చేయాలని పిలుపునిచ్చారు. మోడీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత పి. చిదంబరం స్పందిస్తూ తాను దిమాగీ నక్సల్‌గా గర్విస్తున్నానని అన్నారు.

## ఎగ్జామ్ స్కాంలను సరిదిద్దండి..లేదంటే నిరసనకు దిగుతా

### మోడీ ప్రభుత్వానికి బాబా రాందేవ్ హెచ్చరిక



**హరిద్వార్, ఆగస్టు 17:** భారతీయ జనతా పార్టీకి వీర విధేయుడుగాభావించే యోగా గురు బాబా రామ్‌దేవ్ తాజా వ్యాఖ్యలు నెట్టింటసంచ లనంగా మారాయి. విద్య, నియామక పరీక్షల అవకతవకలకు వ్యతిరేకంగా విద్యార్థులు చేస్తున్న ఆందోళనలకు రామ్‌దేవ్ మద్దతుగా నిలవ డమేకాదు, ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృ త్వంలోని కేంద్ర సర్కార్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేయడం విశేషం. కేంద్రం త్వరగా ఈ 'ఘప్లా'(స్కామ్‌లను) ను సరిదిద్దకపోతే, ఈ ఆందోళన మరింత తీవ్ర రూపం దాల్చవచ్చని, ప్రభుత్వం ఈ సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని హితవు పలికారు. లేకపోతే తాను కూడా నిరసన చేపట్టాల్సి రావ చ్చునని వ్యాఖ్యానించారు. 80వస్వాతంత్ర్య దినో త్సవం సందర్భంగా హరిద్వార్‌లోని పతంజలి యోగపీఠ్ వద్ద విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వానికి కీలక హెచ్చరికలు చేశారు. పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యా యులు, నీరు, విద్యుత్ వంటి ప్రాథమిక సౌక ర్యాల కొరతపై విద్యార్థులు నిరసన గురించి ప్రస్తా వించారు. ప్రభుత్వ ఉద్యోగుల ఎంపిక ప్రక్రియపై అవినీతి, ధనబలం ప్రభావం చూపుతున్నాయని కూడా ఆయన ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగ ఇంటర్వ్యూలలో అవినీతి 99 శాతం వరకు ఉందని రామ్‌దేవ్ మండిపడ్డారు. రాజకీయ కారణాలతో లేదా కులం పేరుతో ఒకరిపై ఒకరు ద్వేషం, కక్ష పెంచుకునే వారిని ఖండిస్తున్నా అని అన్నారు. పరస్పర శత్రుభావంతో నిలబడటం ఎంత దారుణమని బాబా రామ్‌దేవ్ ఆవేదన వ్యక్తం చేశారు.

18-8Pg6exHMNWJQE.qxd:18-8Pg6exHMNWJQE.qxd 1/1/02 6:30 AM Page 1



# 3యేళ్లలో గోదావరి డెల్టా ఆధునీకరణ పూర్తి

- శాసనసభలో మంత్రిజలవనరుల శాఖ మంత్రి రామానాయుడు.
- 36 ప్రాజెక్టులతో ఇరిగేషన్ క్యాలెండర్ విడుదల చేశాం.



శాసనసభలో మంత్రి రామానాయుడు

**విజయవాడ,ఆగస్టు 17,ప్రభాతవార్తప్రతినిధి:** రానున్న మూడేళ్లలో అంటే 2029 నాటికల్లా గోదావరి డెల్టా ఆధునీకరణ పనులు పూర్తి చేస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. సోమవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో యనమదురు డ్రైన్ ఆధునీకరణ, కేశనపల్లి కెనాల్ ప్రాజెక్టు స్థితిపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ మంత్రి ఈ విషయం తెలియజేశారు. గోదావరి డెల్టా లోని కాలువలు డ్రైన్ల ఆధునీకరణ కోసం 14 కోట్లు కేటాయించి లైడార్ సర్వే పూర్తి చేశామన్నారు. డిపిఆర్ కూడా తయారు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులతో చంద్రబాబు ఇరిగేషన్ క్యాలెండర్ విడుదల చేసినట్లు చెప్పారు. 36 ప్రాధాన్యత ప్రాజెక్టుల్లో గోదావరి డెల్టా ఆధునీకరణ కూడా ఉందన్నారు. 2019 24 మధ్యకాలంలో అప్పటి ప్రభుత్వం ఓ అండ్ ఎం కు నిధులు కేటాయించనందు వల్లే గోదావరి డెల్టా విధ్వంసానికి గురైంది అన్నారు. డిసిల్టింగ్, లాకులు, షట్టర్లు, రోప్స్ తదితర మరమ్మత్తుల వైపు కన్నె చూడలేదని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ ఈ రెండు సంవత్సరాలలో ఓఅండ్ఎం కింద 1100 కోట్లు పైగా నిధులు కేటాయించామన్నారు. గోదావరి పశ్చిమ డెల్టాలో యనమదురు డ్రైన్ ముఖ్యమైనది. 23వేల క్యాసెక్కుల సామర్ధం ఉన్న యనమదురు డ్రైన్ కు, సామర్థ్యానికి మించి వరద వస్తోంది. యనమదురు డ్రైన్ సామర్థ్యాన్ని 30వేల క్యాసెక్కులకు పెంచడం, శిధిలావస్థకు చేరిన ఇన్లెట్లను పునర్నిర్మాణం చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని మంత్రి వివరించారు. యనమదురు డ్రైన్ లో 86 ఇన్‌లెట్లకు గానూ 70 ఇన్‌లెట్లు శిధిలావస్థకు చేరుకున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రెండు విడతల్లో 3.2 కోట్లు కేటాయించి, 10 ఇన్లెట్ల పునర్నిర్మిస్తున్నామని అన్నారు. యనమదురు డ్రైన్ ఉప్పుటేరు ద్వారా సముద్రంలో కలుస్తున్నందున, ఉప్పుటేరును కూడా అభివృద్ధి చేయనున్నామన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గంలో 2686 ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరందించేందుకు, కేసనపల్లి కెనాల్ ప్రాజెక్ట్ కు అంచనాలు తయారు చేస్తున్నట్లు రామానాయుడు చెప్పారు. కొబ్బరి పంట ఆధారిత గ్రామాల్లోకి సముద్రపునీరు చొచ్చుకు వస్తోందన్నారు. న్యాయంగా ఆయా గ్రామాలకు మంచినీరందించాలనే ఉద్దేశ్యంతో 50 కోట్లతో కేసనపల్లి కెనాల్ ప్రాజెక్టును ప్రతిపాదించి నట్లు వివరించారు. 201718 గత టిడిపి పాలనలో జరిగిన డ్రెడ్జింగ్ పనులు మినహా, గత 5ఏళ్ళ వైసిపి పాలనలో ఒక్క రూపాయి పని కూడా జరుగలేదని విమర్శించారు. డ్రైన్ ద్వారా సముద్రపు నీరు రావడంతో వేలాది ఎకరాల్లో రైతులు కొబ్బరి పంట నష్టపోయారని ఆవేదన చెందారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, శంకరగుప్తం డ్రైన్ సమస్యను రైతులు, నాయకులు నా దృష్టికి తీసుకువచ్చారన్నారు.

## అసెంబ్లీ కి రాకుండా గిరిజనులను రెచ్చగొడుతున్నారు.

- గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

**సచివాలయం,ఆగష్టు 17,ప్రభాతవార్త :** అసెంబ్లీకి రాకుండా గిరిజనులను రెచ్చగొట్టడం సరికాదని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి విమర్శించారు.సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ చిన్న పిల్లలకు చాక్లెట్ ఇవ్వకపోతే మారం చేస్తున్నట్లు ప్రతిపక్ష హోదా ఇస్తే వస్తా అనడం హాస్యాస్పదం అన్నారు.వాళ్ళను నమ్మి కొంతమంది గిరిజనులు ఎండల్లో ధర్నా చేస్తున్నారు.1 ఆఫ్ 70యాక్టు ...అనగా గిరిజనుల భూ సంరక్షణ చట్టం రద్దు అవాస్తవం,ఇది కాపాడటం ప్రభుత్వ బాధ్యత,గిరిజనులు ఏమాత్రం భయపడవద్దు.గిరిజనులను మభ్యపెట్టి భయపెట్టి అబద్ధపు ప్రచారం చేస్తున్నారు.మీరు ఐటిడిఏ ఆపేశారు,18పథకాలను ఆపేశారు.గురివిందకు తన తప్పు ఎరుగదు అన్నట్లు చేస్తున్నారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ తీసేస్తే మేము తెచ్చాం...ట్రైకార్ లోన్స్ ఇచ్చాం,ఇన్నాళ్ళు మీరుగా అక్కడా ఎమ్మెల్యేలుగా ఉన్నది.మరి ఏం చేశారు.జీవోనెం 3రద్దు చేస్తే అప్పుడు సీఎంగా మీరు చేశారు? ఆయన తాడేపల్లిలో ఉంటాడో బెంగళూరులో ఉంటాడో ఎవరికి తెలియదు.అసలు డిఎస్సీపై మాట్లాడే అర్హత జగన్‌కు లేదు.సిబిఎన్ అంటే డిఎస్సీ,డిఎస్సీ అంటే సిబిఎన్ ఇందులో మారుమాట లేదు.11సీట్లు ఇచ్చినా వీరికి బుద్దిలేదు.16వేల మంది ఉద్యోగాలు తీసేస్తాం అని బెదిరిస్తున్నారు.టీచర్లు పాఠాలు చెప్పారు...గుణపాఠాలు కూడా చెప్తామని ర్యాలీ చేస్తున్నారు గుర్తుంచుకోండి

## అభివృద్ధిని చూసి ఓర్వలేక జగన్ బురద రాజకీయాలు

**విజయవాడ.ఆగస్టు 17,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్రం పట్ల బాధ్యత లేదు కాబట్టే వరుసగా ఏడోసారి కూడా అసెంబ్లీకి గైర్హాజరయ్యారని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పేర్కొన్నారు. ప్రతిపక్ష హోదా కల్పిస్తేనే అసెంబ్లీకి వస్తానని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి కేటాయించే సమయంతో సమానంగా తనకూ సమయం కేటాయిస్తేనే సభకు హాజరవుతానని జగన్ చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. ప్రతిపక్ష హోదా అనేది ప్రభుత్వం ఇచ్చేది కాదని, ప్రజలు ఇచ్చిన తీర్పు, శాసనసభలో పార్టీల బలాబలాల ఆధారంగా నిర్ణయించే అంశమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రిగా ఐదేళ్లు పనిచేసిన వ్యక్తికి ఈ విషయం తెలియకపోవడం ఆశ్చర్యకరమన్నారు. ప్రజలు ఎమ్మెల్యేగా ఎన్నుకున్న నాయకుడికి అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలను ప్రస్తావించడం, ప్రభుత్వాన్ని ప్రశ్నించడం బాధ్యత అని పేర్కొన్నారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు గారితో కలిసి సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ లో మాట్లాడారు. ఈ సందర్భంగా పంతం నానాజీ మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల విషయంలో తగిన ప్రాధాన్యం ఇవ్వలేదు. ఐదేళ్లపాటు అధికారంలో ఉన్న సమయంలో ఒక్కసారి కూడా డీఎస్సీ నిర్వహించ లేదు. కూటమి ప్రభుత్వం డీఎస్సీ నిర్వహించి 16 వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే విమర్శలు చేయడం సరికాదు. శవం ఉందంటే ఎగురుకుంటూ వెళ్తాడు..జగన్ కు దేశమంటే భక్తి, గౌరవం లేవు. అందుకే ఆగస్టు 15 న జాతీయ జెండా ఎగురవేసి వందనం చేయలేదు. శవాలు కనిపించినా, నేరాలు చేసే వారు జైళ్లో కూర్చొన్న బెంగళూరు నుంచి ఎగురుకుంటూ వెళ్లే జగన్ కు దేశ స్వాతంత్ర్య దినోత్సవం రోజున జెండా వందనం చేయాలని ఎందుకు అనిపించ లేదు. జగన్ లాంటోళ్లుకు దేశంలో ఉండే హక్కు లేదు. దళితులపై దాడి చేసిన వారన్నా... బైక్ యాక్సిడెంట్ చేసి ప్రజల ప్రాణాలు తీసిన వారన్నా, యాక్సిడెంట్ కేసుల్ని తప్పుదోవ పట్టించిన వారన్నా ఎక్కడిలేని ప్రేమ చూపించే జగన్ కి అసెంబ్లీకి రావడానికి కుదరడం లేదా? కనీసం ప్రజా ప్రతినిధిగా కూడా కొనసాగే అర్హత లేదు. ఇలాంటి వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేశాడా అనే అనుమానం ప్రజలకు వస్తోందని అన్నారు. ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ..ఏడోసారి అసెంబ్లీ సమావేశాలకు పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ డుమ్మా కొట్లారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ ఆయన సమావేశాలకు దూరంగా ఉన్నారు. విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రం పయనిస్తున్న సమయంలో, ఆ అభివృద్ధిని ఓర్వలేక మళ్లీ రాష్ట్రాన్ని విధ్వంసం వైపు మళ్లించేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై నిర్మాణాత్మక సూచనలు చేయాల్సింది పోయి బురదజల్లే రాజకీయాలకు పాల్పడుతున్నారు. రాష్ట్రంలో 16 వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులను కూటమి ప్రభుత్వం భర్తీ చేస్తే దానిపై అవాకులు చవాకులు పేలడం, భావితరాలను తీర్చిదిద్దే ఉపాధ్యాయులను చులకనగా మాట్లాడం సరికాదు" అన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**అనంతపురం, ఆగస్టు 17, (ప్రభాతవార్త బ్యూరో)** రాయలసీమలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో చర్యలు చేపట్టాలని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.ముఖ్యంగా వెనుకబడ్డ రాయలసీమ ప్రాంతంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. దీంతో పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోయిందని కాలవ ఆందోళన వ్యక్తపరిచారు. ప్రకృతిని మనం నియంత్రించలేమని, అయితే ప్రకృతికి అనుగుణంగా వ్యవసాయ విధానాలను మార్చుకుని రైతులను ఆదుకునేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఇప్పటికే రైతులకు సబ్సిడీపై విత్తనాలను అందించిందని, అయితే సకాలంలో వర్షాలు కురవకపోవడంతో సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోయిందని తెలిపారు. ప్రస్తుత సీజన్లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో సాధారణంగా 3.43 లక్షల హెక్టార్లలో పంటలు సాగు కావాల్సి ఉండగా, ఇప్పటివరకు కేవలం 1.68 లక్షల హెక్టార్లలో మాత్రమే సాగయ్యాయన్నారు. సాధారణ విస్తీర్ణంలో కేవలం 49 శాతానికి మాత్రమే పంటల సాగు పరిమితమైందని వివరించారు. సాగు చేసిన పంటలు సైతం వర్షాభావం కారణంగా ఎండిపోతుండటంతో రైతులు పెట్టుబడులు కోల్పోయి తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలను సాగు చేసిన రైతుల్లో చాలామంది పంటల బీమాపై ఆధారపడి బీమా చేసుకున్నారని, అయితే పంట పెట్టుబడి, ఆశించిన దిగుబడితో పోలిస్తే బీమా ద్వారా లభించే పరిహారానికి గణనీయమైన వ్యత్యాసం ఉంటుందని పేర్కొన్నారు.

# సాస్కి నిధులు రూ.500 కోట్లతో ఎంజెపిలకు శాశ్వత భవనాలు

- ఆరు బాలికల బీసీ గురుకులాలను జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్
- బీసీ బాలికల డ్రా పౌట్ల నివారణే లక్ష్యంగా అప్ గ్రేడ్
- కొత్తగా 10 బీసీ గురుకులాలు ఏర్పాటు



ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి సవిత

**విజయవాడ.ఆగస్టు 17,ప్రభాతవార్తప్రతినిధి:** సాస్కి నిధులు రూ.500 కోట్ల తో మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలకు శాశ్వత భవనాలు నిర్మించాలని నిర్ణయించామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. బీసీ హాస్టళ్లలో మౌలిక దుపాయాలు కల్పిస్తున్నామని, మరమ్మతులకు నిధులు కేటాయించామని తెలిపారు. వర్షా కాల అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మొదటిరోజు సోమవారం శాసనసభలో ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు మంత్రి సవిత సమాధానాలిచ్చారు. నాణ్యమైన విద్యను అందిస్తున్న బీసీ గురుకులాలకు విపరీతమైన డిమాండ్ ఉందన్నారు. రూ.500 కోట్ల సాస్కి నిధులతో ఎంజేపీ బీసీ గురుకులాల భవనాలు నిర్మించాలని నిర్ణయించామన్నారు. ఈ ఏడాది కొత్తగా 10 బీసీ గురుకులాలు స్థాపించామని, వాటిలో 5 రాయలసీమలో, మరో 5 ఉత్తరాంధ్రలో నెలకొల్పామని తెలిపారు. ఆరు బీసీ బాలికల గురుకులాలను జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేశామన్నారు. బీసీ బాలికల డ్రాపౌట్ల నివారణకు జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేశామన్నారు. 50 మంది విద్యార్థుల కంటే తక్కువగా ఉన్న బీసీ హాస్టళ్లను గురుకులాల్లో విలీనం చేస్తున్నామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తరవాత ఏపీలో 32 బీసీ గురుకులాలు మాత్రం ఉన్నాయని, 201419 మధ్య 75 బీసీ గురుకులాలను సీఎం చంద్రబాబు ఏర్పాటు చేశారని మంత్రి సవిత గుర్తు చేశారు. వాటిలో 25 ఎంజేపీలకు శాశ్వత భవనాల కోసం రూ.40 కోట్లను ఆనాడు మంజూరుచేయగా, 70 నుంచి 80 శాతం మేర పనులు సైతంపూర్తయ్యాయని అన్నారు. తరవాత వచ్చిన ప్రభుత్వం బీసీ గురుకులాలను పట్టించుకోకుండా గాలి కొదిలేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అసంపూర్తి గా నిలిచిపోయిన భవనాలకు నిధులు మంజూరు చేసిందన్నారు.గోనబావి, మడకశిర, రొద్దం, పులివెందుల సహా పలు ప్రాంతాల్లో ఉన్న గురుకులాల పనులు పున:ప్రారంభించామని, త్వరలోనే వాటిని పూర్తి చేసి బీసీ బిడ్డలకు అంకితం చేస్తామని తెలిపారు. బీసీ హాస్టళ్ల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి.. బీసీ హాస్టళ్లలో90,676 మంది విద్యార్థులుచదువుతున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే హాస్టళ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి సవిత తెలిపారు. సీఎస్ఆర్, డిస్ట్రిక్ మినరల్‌ఫండ్స్ ద్వారా హాస్టళ్ల మరమ్మతులుచేపట్టామన్నారు. పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్న హాస్టళ్లను వేరే భవనాల్లోకి షిఫ్ట్ చేశామన్నారు. మరికొన్నింటిని గుర్తించామని, వాటిని కూడా త్వరలో షిఫ్ట్ చేస్తామని తెలిపారు. హాస్టళ్లలో మౌలిక వసతులకు అధిక ప్రాధాన్య ఇస్తున్నామని, సీసీ కెమెరాలు, ఆర్వో ప్లాంట్లు, ఇనర్వర్టర్లు, దోమ తెరలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎఫ్ఆర్ఎస్ విధానం ప్రవేశపెట్టి వార్డెన్లు, విద్యార్థుల హాజరు శాతాన్ని మెరుగు పరిచామన్నారు. హాస్టళ్లలో పారిశుధ్య నిర్వహణకు 1,291 మంది పారిశుధ్య సిబ్బందిని, 142 మంది కుక్, కమాటీలను నియమించామని తెలిపారు. 202627 బడ్జెట్ లో హాస్టళ్ల మరమ్మతులకు రూ.20 కోట్లు కేటాయించామన్నారు. 2019 24 మధ్య ఆనాటి ప్రభుత్వం హాస్టళ్ల కనీస మరమ్మతులకు, వసతులకు నిధులు కూడా కల్పించలేదని మంత్రి సవిత తెలిపారు. ఎంజేపీలకు రూ.80 కోట్లు కేటాయింపు.. రూ,.9.75 కోట్లతో భీమిలి బీసీ గురుకుల పాఠశాలకు అదనపు భవనం నిర్మిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. భీమిలి బీసీ గురుకుల పాఠశాలకు అదనపు భవనం రూ.9.75 కోట్లతో నిర్మిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. మంత్రి సవిత సమాధానమిచ్చారు. అసంపూర్తిగా నిలిచిన భీమిలి ఎంజేపీ గురుకుల పాఠశాలపై ప్రశ్నకు మంత్రి జవాబునిచ్చారు. త్వరలోనే అదనపు భవన నిర్మాణానికి అనుమతుల మంజూరు చేస్తాం. రాష్ట్రంలో 7080 శాతం మేర ఎంజేపీ భవనాలు అసంపూర్తిగా నిలిచాయి. రూ.80 కోట్లు వెచ్చించి భవన నిర్మాణాలు పూర్తి చేస్తున్నాం. 6 నెలల్లో ఎంజేపీ భవనాలను పూర్తి బీసీ బిడ్డలకు అంకితం చేస్తాం" అని మంత్రి సవిత అన్నారు. రాష్ట్రంలో భీమిలి ఎంజేపీ సహా 70 నుంచి 80 శాతం మేర ఆరు నెలల్లో ఈ ఎంజేపీ భవనాలను బీసీ బిడ్డలకు అంకితం చేస్తామని మంత్రి సవిత తెలిపారు.

# మంత్రుల నడుమ సరస సంభాషణ





**విజయవాడ,ఆగస్టు 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాల ప్రారంభంలో కూటమి మంత్రుల మధ్య ఆసక్తికర సంభాషణ చోటు చేసుకుంది. ఎపి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ బిజెపి కండువాతో శాసనసభలోకి వచ్చారు. ఈ క్రమంలో ఎపి విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సరదాగా స్పందించారు. 'సత్యగారూ.. మీకెందుకండి ప్రత్యేకంగా పార్టీ కండువా? మీరు బిజెపి అని ప్రపంచమంతటికి తెలుస్లు గా అంటూ నవ్వుతూ లోకేశ్ చమత్కరించారు. లోకేశ్ వ్యాఖ్యలకు సీనియర్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కూడా జత కలిశారు. 'అవునండీ. జాతీయ స్థాయిలో ప్రముఖ నేతల్లో సత్యకుమార్ కూడా ఒకర్లు అంటూ సత్యకుమార్‌ను ప్రశంసించారు. దీంతో అక్కడి వాతావరణం మరింత ఆహ్లాదకరంగా మారింది. 'మా పార్టీ వారికి కూడా క్రమశిక్షణ గురించి నేర్పించండ్లి అంటూ సత్యకుమార్‌ను ఉద్దేశించి లోకేశ్ సరదాగా వ్యాఖ్యానించారు. ఈ సమయంలో పక్కనే ఉన్న టిడిపి శాసనసభ్యులొకరు 'పార్టీ ఫస్ట్, సర్లి! అని స్పందించారు. దీనికి సత్యకుమార్ యాదవ్ చిరునవ్వుతో సమాధానం ఇచ్చారు. 'నేషన్ ఫస్ట్.. పార్టీ నెక్స్ట్.. సెల్ఫ్ లాస్ట్! అని ఆయన పేర్కొన్నారు. సత్యకుమార్ చెప్పిన ఈ మాటలు అక్కడున్న మంత్రులు, ఎమ్మెల్యేలను ఆకట్టుకున్నాయి. దీంతో శాసనసభ ప్రాంగణంలో నవ్వులు పూశాయి. ఈ చతర భాషణంతో రాజకీయ పార్టీల మధ్య ఉన్న స్నేహపూర్వక వాతావరణం, నేతల మధ్య ఉండే అనుబంధం స్పష్టంగా కనిపించింది. బిజెపి జాతీయ కార్యదర్శిగా సత్యకుమార్ రాజకీయ ప్రాధాన్యాన్ని అచ్చెన్నాయుడు ప్రస్తావించారు. అయితే, లోకేశ్ తనదైన శైలిలో చమత్కరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముఖ్యంగా 'నేషన్ ఫస్ట్.. పార్టీ నెక్స్ట్.. సెల్ఫ్ లాస్ట్! అనే సత్యకుమార్ వ్యాఖ్య చర్చనీయాంశంగా మారింది.

# ప్రజా సమస్యలను సభ దృష్టికి తీసుకురండి

- జనసేన లెజిస్లేచర్ పార్టీ డిప్యూటీ లీడర్ మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ, ఆగస్టు17, ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీ సమావేశాల్లో ప్రజల తరఫున జనసేన బలమైన గొంతు వినిపించాలని జెఎల్పీ లెజిస్లేచర్ పార్టీ డిప్యూటీ లీడర్ ,మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేసారు.అసెంబ్లీ జరిగే ప్రతి నిమిషం విలువైనదే. ప్రజలకు సంబంధించిన సమస్యలను, ఇబ్బందులను ప్రజాప్రతినిధులుగా బాధ్యతగా సభ ముందుకు తీసుకురావాలన్నారు.వివిధ అంశాలపై జరిగే చర్చల్లో జనసేన పార్టీ ప్రజాప్రతినిధులంతా పాల్గొనాలన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర జ్వరం ఉండటం మూలంగా సభకు హాజరు కాలేకపోతున్నారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి అందించే సూచనలు అనుసరిస్తూ సభా కార్యక్రమాలలో పాలుపంచుకుందాము అన్నారు. శాసనసభ వర్షకాల సమావేశాలు సోమవారం మొదలైన సందర్భంగా సభలో జనసేన పార్టీ అనుసరించాల్సిన వ్యూహం, సభ్యులు వ్యవహరించాల్సిన తీరుపై జనసేన లెజిస్లేచర్ పార్టీ సమావేశాన్ని మంత్రి శ్రీ కందుల దుర్గేష్ ఎమ్మెల్సీ నాగబాబు గారితో కలిసి మనోహర్ సోమవారం అసెంబ్లీలోని జేఎల్పీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ "ప్రజల సమస్యలను సభ దృష్టికి తీసుకురావడం ద్వారా పరిష్కారం దొరుకుతుంది. ఉప ముఖ్యమంత్రిపవన్ కళ్యాణ్ మార్గదర్శకంలో సభలో జనసేన సభ్యులందరం హుందాగా, క్రమశిక్షణగా నడుచుకోవాలి. చర్చ సందర్భంగా ప్రతి విషయం మీద లోతుగా అధ్యయనం చేసి సభలో మాట్లాడాలి. అలాగే నియోజకవర్గాల్లోని ప్రధాన సమస్యలను పరిష్కరించేలా ప్రజల గళం కావాలి. రాబోయే రోజుల్లో ఎల్ నినో ప్రభావం రాష్ట్రంపై ఉండే అవకాశం కనిపిస్తోంది. నియోజకవర్గాల్లో తాగునీటి సమస్య, సాగునీటి సమస్యలను సభలో చర్చించేందుకు సమాయత్తం కావాలి. ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా పనిచేయాలి. వివిధ కీలక అంశాల మీద సభలో జరిగే చర్చలో జనసేన పార్టీకి కేటాయించే సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మండలి సమావేశాలకు వైసీపీ వచ్చినా, సభను సజావుగా జరగకుండా అడ్డుపడటమే వారి ఉద్దేశంగా కనిపిస్తోంది. అక్కడ కూడా ప్రజా సమస్యలను ప్రస్తావించాలి. అన్ని చర్చల్లో పాల్గొవాలి. శాసనసభ, మండలి జరిగే అన్ని రోజుల్లో జీరో అవర్ నుంచి ప్రశ్నోత్తరాలకు, చర్చలకు జనసేన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందుబాటులో ఉండాలి అని సూచించారు. సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# అసెంబీలో ఆరుగురు ప్యానల్ స్పీకర్‌లు

**విజయవాడ, ఆగష్టు 17, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ శాసనసభలో కొత్తగా ఆరుగురు సభ్యులను ప్యానల్ స్పీకర్‌లు నియమించారు. వీరిలో సీనియర్ సభ్యులు మండలి బుద్ధప్రసాద్, జ్యోతుల నెహ్రూ, విష్ణుకుమార్‌రాజు, కోళ్ళ లలితకుమారి, వరదరాజులు రెడ్డి, దాసరి సుధలను ప్యానల్ స్పీకర్లుగా నియమించారు. ప్యానల్ స్పీకర్‌లుగా నియమితులయిన వీరిని సహచర శాసనసభ్యులు అభినందించారు. **మండలి డిప్యూటీ చైర్‌పర్సన్ పదవికి నోటిఫికేషన్ :** శాసనమండలిలో ఖాళీగా ఉన్న డిప్యూటీ చైర్‌పర్సన్ పదవికి నోటిఫికేషన్ జారీ చేసారు. ఈనెల 18వతేదీ నామినేషన్‌లు స్వీకరించి, 19 వతేదీ ఎన్నికలు నిర్వహించనున్నారు. మండలిలో వైసిపికి మెజార్టీ సభ్యులు ఉన్నందున ఈపదవి వైసిపికే దక్కనుంది. డిప్యూటీ చైర్‌పర్సన్ పదవికి వైసిపి తమ అభ్యర్థిగా మాధవరావును ఇప్పటికే ఖరారు చేసింది. దీంతో మాధవరావు ఎన్నిక లాంఛనం కానుంది.

# అసెంబ్లి సమావేశాలు

## పురపాలక శాసనముల మూడో సవరణ బిల్లుకు ఆమోదం

**విజయవాడ,.ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల మూడో సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. మంత్రి నారాయణ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టగా.. స్వల్ప చర్చ అనంతరం సభ ఆమోదించింది. ఆస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేయడంతో పాటు, మున్సిపల్ రికార్డుల్లో యజమాని పేరు మార్పు ప్రక్రియను వేగవంతం చేసేలా ప్రభుత్వం ఈ సవరణలు చేసింది.ప్రస్తుతం ఆస్తి రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత మున్సిపాలిటీల్లో యజమాని పేరు నమోదు కోసం విడిగా మ్యుటేషన్ ప్రక్రియ చేపట్టాల్సి వస్తోంది. ఇకపై రిజిస్ట్రేషన్ జరిగే సమయంలోనే మున్సిపల్ రికార్డుల్లోనూ యజమాని పేరు ఆటోమేటిక్‌గా మారేలా వ్యవస్థను అనుసంధానం చేయనున్నారు. రిజిస్ట్రేషన్ సమయంలోనే మ్యుటేషన్ ఫీజు చెల్లించేలా చట్టంలో మార్పులు చేశారు. అలాగే కార్పొరేషన్లు, గ్రేడ్‌ల వారీగా ఉన్న మున్సిపాలిటీల్లో మ్యుటేషన్‌కు ఏకీకృత ఫీజులు అమలు చేసేలా సవరణలు తీసుకొచ్చారు. దీంతో ఆస్తుల బదలాయింపు ప్రక్రియ మరింత సులభంగా, వేగంగా పూర్తయ్యే అవకాశం ఉంది.

## 20 వరకు అసెంబ్లీ సమావేశాలు

**సచివాలయం,ఆగష్టు 17,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ (బిఏసి) సమావేశం సోమవారం అసెంబ్లీ కమిటీ హాల్లో జరిగింది.సభాపతి అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రులు పయ్యావుల కేశవ్,నాదెండ్ల మనోహర్,ఎమ్మెల్యేలు విష్ణుకుమార్ రాజు,జి.వి.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో అసెంబ్లీ సమావేశాల నిర్వహణ,షెడ్యూల్ ఖరారుపై ప్రధానంగా చర్చించారు.బిఏసి నిర్ణయం మేరకు..ఈనెల 20వ తేది వరకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి.మొత్తం నాలుగు రోజులుపాటు ఈ సమావేశాలను నిర్వహించాలని బిఏసి సమావేశంలో అధికారికంగా ఖరారుచేశారు.

## ప్రైవేట్ అసోసియేషన్లకు నిబంధనల ప్రకారం భూకేటాయింపునకు అనుమతి లేదు



**విజయవాడ,ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రైవేట్ అసోసియేషన్లకు నిబంధనల ప్రకారం ప్రైవేట్ అసోసియేషన్లకు అమరావతిలో భూకేటాయింపునకు అనుమతి లేదు. బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సీఆర్‌డీఏను 5 ఎకరాల భూమి కోరింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అమరావతిలో భూకేటాయింపు నిబంధనలు. టాయింపునకు 6 మోడల్స్‌తో రూల్స్, 5 మోడల్స్‌తో రెగ్యులైజేషన్స్. జీవో 228లోని రూల్ 5 ప్రకారం భూకేటాయింపునకు అవకాశం లేదని నారాయణ వివరించారు,. జీఓ 229 క్లాజ్ 6.5 ప్రకారం కూడా భూమి కేటాయింపు సాధ్యం కాదు. ప్రైవేట్ అసోసియేషన్లకు అమరావతిలో భూకేటాయింపునకు అనుమతి లేదు. నామినేషన్, దరఖాస్తు ప్రాతిపదికన భూకేటాయింపునకు అనుమతి లేదు. నిబంధనల ప్రకారం బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్‌కు భూమి కేటాయించలేదు "అని మంత్రి నారాయణ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు.ల్యాండ్ పూలింగ్ భూమిలో 98 శాతం మేర ప్లాట్లు కేటాయింపు. అసెంబ్లీలో కీలక వివరాలు మంత్రి నారాయణ వెల్లడించారు. అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభం తర్వాత ప్రాజెక్టుల పరిస్థితి, నిధులు, రైతుల ప్లాట్లపై మంత్రి నారాయణ వివరాలు వెల్లడించారు. సభ్యులు శ్రావణ్ కుమార్, బుచ్చయ్య చౌదరి ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. అమరావతిలో 119 మౌలిక వసతుల ప్రాజెక్టులకు గాను, 113 ప్రాజెక్టులకు లెటర్ ఆఫ్ అప్రూవల్ జారీ చేశారన్నారు. 97 ప్రాజెక్టులకు గాను నాలుగు పూర్తి కాగా, పురోగతిలో 93 ప్రాజెక్టులు ఉన్నాయని వివరించారు. మొత్తం రూ.41,187.70 కోట్ల రుణం సమకూర్చుకోబడిందని తెలిపారు. "ప్రపంచ బ్యాంకు, హడ్కో, నాబార్డ్, ఎన్ఏబీఎఫ్ఐడీ, ఏపీపీఎఫ్‌సీ ద్వారా రుణం. 2024 నుంచి ఇప్పటివరకు రూ.12,731.13 కోట్లు ఖర్చు. అమరావతిలో 119 పనులకు రూ.66,802 కోట్లు ఖర్చవుతుంది. ప్రస్తుతం 103 పనులకు రూ.58,093 కోట్లు ఖర్చవుతుంది. గత ప్రభుత్వం పనులు నిలిపివేయడంతో 25 శాతం ఖర్చు పెరిగింది. ల్యాండ్ పూలింగ్ భూమిలో 98 శాతం మేర ప్లాట్లు కేటాయింపు. 30,173 మంది రైతులకు 71,299 రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు. 2014 నుంచి ఇప్పటివరకు రైతులకు రూ.2,248.02 కోట్ల మేర కౌలు చెల్లించాం. 29 గ్రామాల్లో రూ.904 కోట్లతో మౌలిక వసతుల కల్పన. ఆయా పనులకు ఆగస్టు 27న టెండర్లు ఖరారు చేస్తున్నాం. రాజధాని గ్రామాల్లో ఆర్ అండ్ బీ రోడ్ల పనుల ఆలస్యం వాస్తవమే. ఆర్ అండ్ బీ మంత్రితో చర్చించి పనులు వేగవంతం చేశాం" అని మంత్రి నారాయణ అన్నారు.

## డిఎస్సీలో జరిగిన అవకతవకలపై చర్చకు వైకాపా సభ్యుల డిమాండ్

**సచివాలయం,ఆగష్టు 17,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 50వ శాసనమండలి మొదటి రోజు సోమవారం 10గంటలకు రాష్ట్ర శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు అధ్యక్షతన శాసనమండలి ప్రారంభమైంది.డిఎస్సీ 2025లో జరిగిన అవకతవకలపై చర్చించాలని వైసీపీ ఎమ్మెల్సీలు డాక్టర్ చంద్రశేఖర్,కల్పలతా,ఎం.వి.రామచంద్రరెడ్డి ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించి ప్రశ్నోత్తరాలు కార్యక్రమాన్ని మండలి చైర్మన్ కొనసాగించారు. పీఎన్‌జి కనెక్షన్లు గురించి సభ్యులు అడిగిన ప్రశ్నకు మౌలిక సదుపాయాలు,పెట్టుబడుల శాఖ మంత్రి సి.జనార్ధన్‌రెడ్డి సమాధానమిచ్చారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి పైప్డ్ నేచురల్ గ్యాస్ (పిఎన్‌జీ) కనెక్షన్లను అందించాలని ప్రభుత్వం ప్రతిపాదించిన విషయం వాస్తవమేనని,దీనిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 30,96,668గృహ వినియోగ పైప్డ్ నేచురల్ గ్యాస్ కనెక్షన్లు అందించడం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. అంతేకాకుండా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సిజిడి) సంస్థలు సమర్పించిన నివేదికల ప్రకారం 13,08.2026నాటికి ఆంధ్రప్రదేశ్ 90,013గ్యాస్ వినియోగ పైప్డ్ న్యాచురల్ గ్యాస్ కనెక్షన్లు అందించడం జరిగింది.మిగిలిన కనెక్షన్లను ఇచ్చే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. పోర్టుల ప్రైవేటీకరణ గురించి సభ్యులు అడిగిన ప్రశ్నలకు మౌలిక సదుపాయాలు,పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి సమాధానమిచ్చారు.

## గిరిజనుల భూములను కాపాడటం ప్రభుత్వ బాధ్యత - సంధ్యారాణి

**విజయవాడ, ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** గిరిజనుల భూముల రక్షణకు కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్పష్టం చేశారు. 1/70 చట్టాన్ని రద్దు చేస్తామంటూ ప్రతిపక్షం చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని తెలిపారు. గిరిజనులను మభ్యపెట్టి, భయపెట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి మాట్లాడుతూ.. గిరిజనుల భూ సంరక్షణ కోసం అమల్లో ఉన్న 1/70 చట్టాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. గిరిజనులు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, వారి భూములకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అసెంబ్లీలో గిరిజనుల సమస్యలపై ప్రశ్నలు వేసి, సమాధానాలు వినేందుకు సభకు రాకుండా బయట గిరిజనులను రెచ్చగొట్టడం ఎంతవరకు సమంజసమని మంత్రి ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీలో చర్చకు రావాలని సూచించారు. టీచర్లు పాఠాలు చెప్తాం.. గుణపాఠాలు కూడా నేర్పుతాం" అంటూ ర్యాలీలు చేస్తున్న వైసిపి పార్టీ నాయకులు ముందుగా తమ గత పాలనను గుర్తు చేసుకోవాలి అని మంత్రి వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని చెప్పడం చిన్నపిల్లలకు చాక్లెట్ ఇవ్వకపోతే మారాం చేసినట్టుగా ఉందని మంత్రి ఎద్దేవా చేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి, ప్రజా సమస్యలపై అసెంబ్లీలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గిరిజన సంక్షేమంపై తీవ్ర నిర్లక్ష్యం జరిగిందని మంత్రి ఆరోపించారు. ఐటీడీఏలను నిర్వీర్యం చేయడంతో పాటు గిరిజనుల కోసం అమలవుతున్న 18 పథకాలను నిలిపివేశారని విమర్శించారు"గురివింద గింజ తన కింద నలుపు ఎరుగదు అన్నట్టు వైసీపీ నాయకులు వ్యవహరిస్తున్నారు" అని మంత్రి అన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
మంగళవారం 18, ఆగస్టు 2026


# సింహాచలం గురుకులానికి నిధులు

## అసెంబ్లీలో గంటాకు మంత్రి సవిత హామీ



**విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త :**
సింహాచలం మహాత్మా జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలలో అసంపూర్తి భవనాలు పూర్తి చేస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత సోమ వారం అసెంబ్లీలో హామీ ఇచ్చారు. దీని కోసం రూ.9.75 కోట్ల తో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. 1986లో 13 ఎకరా ల్లో స్వర్గీయ ఎన్టీఆర్ ప్రారంభించిన గురుకుల పాఠశాలలో 1,200 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని గంటా తెలిపారు. 2014-19 మధ్య తాను విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఆడిటోరియం, ప్రిన్సిపాల్ క్వార్టర్స్, స్టాఫ్ క్వార్టర్స్ నిర్మాణానికి నిధులు కేటాయించి, 70 శాతం పనులు పూర్తి చేశా మని వివరించారు. అయితే తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదని విమర్శిం చారు. గతంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ (తరువాయి 8వ పేజీలో)

### భోగాపురం ఎయిర్‌పోర్ట్‌లో బీజేపీ జాతీయ అధ్యక్షులకు

# ఘన స్వాగతం





**విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాత వార్త :**
విశాఖ పర్యటనకు విచ్చేసిన బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్‌కి భోగాపురం ఎయిర్‌పోర్ట్‌లో బీజేపీ ఫ్లోర్ లీడర్, విశాఖ ఉత్తరం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి డాక్టర్. డోలా బాల వీరాంజనేయ స్వామి కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

### ఏఎంసిలో అత్యవసర వైద్యసేవలను బహిష్కరించిన

# జూనియర్ డాక్టర్లు




**ప్రభుత్వ స్పందన లేకపోవాడంతో సమ్మెను ఉధృతం చేసిన జూడాలు**

**తొలి రోజు అత్యవసర వైద్య సేవలపై సమ్మె తీవ్ర ప్రభావం**

**ఓపీ, ఓటీ, వార్డు వైద్య సేవలు పైనా అధిక ప్రభావం**

**కెజీహెచ్ సూపరింటెండెంట్ ఆఫీస్ ఎదుట జూడాల నిరాహార దీక్షలు, భారీ నిరసన ప్రదర్శనలు**

**55 మందితో అరకొర ప్రత్యామ్నాయ సమ్మె ఏర్పాట్లు చేసినా తప్పని రోగులు అవస్థలు**

**విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాత వార్త :**
స్టైఫండ్ పెంపు, పాత బకాయిల విడుదల తదితర పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో ఏపీ జూనియర్ డాక్టర్‌ల సంఘం జరుపుతున్న చర్చల్లో పురోగతి లేని కారణంగా సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని మెడికల్ కాలేజీల పరిధిలోని ప్రభుత్వ భోధనా ఆసుపత్రుల్లో అత్యవసర వైద్య సేవలను బహిష్కరించి జూనియర్ డాక్టర్లు తమ నిరసన తెలియజేస్తూ సమ్మెను మరింత ఉధృతం చేశారు. గత వారం రోజులుగా తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి గడువు ఇస్తూ అత్యవసర ఐసియూ వైద్య సేవలు నిర్వహిస్తూనే సమ్మెలో భాగంగా అవుట్ పేషెంట్, సాధారణ వార్డు వైద్య సేవలను మాత్రమే బహిష్కరించి దశలవారీ ఆందోళన కొనసాగించిన జూడాలు సోమవారం నాటి సమ్మెలో భాగంగా కెజీహెచ్‌తో పాటు ఏఎంసి పరిధిలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ అత్యవసర వైద్య సేవలను బహిష్కరించి భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కెజీహెచ్ సూపరింటెండెంట్ కార్యాలయం ఎదుట ఆమరణ నిరవదిక నిరాహారదీక్షను పెద్ద ఎత్తున చేపట్టారు. సుమారుగా వెయ్యి మంది జూడాలు కెజీహెచ్ ఎఎంసీల్లో ప్లాకార్డులను పట్టుకుని భారీ ఎత్తున నిరసన తెలిపారు.

**తొలి రోజు సమ్మె ప్రభావం అధికం**

జూనియర్ డాక్టర్ల అత్యవసర వైద్య సేవల బహిష్కరణ





ప్రభావం తొలి రోజు సోమవారం ఆంధ్రా వైద్య కళాశాల అనుబంధ ఆసుపత్రుల్లో అధికంగా కనిపించింది. కెజీహెచ్‌తో పాటు వీజీహెచ్, ప్రాంతీయ కంటి, ఈఎన్టీ, ప్రభుత్వ ఛాతి, మానసిక, రాణి చంద్రమణి దేవి ఆసుపత్రులలో రోగుల చికిత్సలపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. అన్ని ఏఎంసీ అనుబంధ ఆసుపత్రుల్లోను రోగుల అత్యవసర చికిత్సలతో పాటు అవుట్ పేషెంట్ (ఓపీ) ఆపరేషన్ థియేటర్ (ఓటీ) సాధారణ వార్డు వైద్య సేవలకు తీవ్ర అంతరాయం కలిగింది. ప్రధానంగా కెజీహెచ్‌లో క్యాజువలిటీ, కార్డియాలజీ విభాగంలో 2డి ఈకోలు, ఏంజియోగ్రామ్ లు నిలిచిపోయాయి. అదే విధంగా లేబర్‌రూమ్, ప్రసూతి, పిల్లలు వార్డులతో పాటు అన్ని మెడికల్, సర్జికల్ ఐసీయూలో చికిత్సలు పొందుతున్న రోగులకు సమ్మె కారణం పీజీ వైద్యులు వైద్య సేవలకు దూరంగా ఉండడం వల్ల సరి పడా వైద్యులు అందుబాటులో లేకపోవడంతో సక్రమంగా వైద్య సేవలు అందక రోగులు ఇబ్బందులకు (తరువాయి 8వ పేజీలో)

### మ్యుటేషన్‌కు ఇక మున్సిపల్ ఆఫీసుల చుట్టూ

# తిరగాల్సిన పనిలేదు

**ఆటో మ్యుటేషన్ విధానానికి అసెంబ్లీ ఆమోదం**

**ప్రజలకు సమయం, శ్రమ, ఖర్చు ఆదా: ప్రభుత్వ విప్ గణబాబు**



**విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త :**
ఆస్తి రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత మ్యుటేషన్ కోసం మున్సిపల్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన ఇబ్బందులకు ఇక చెక్ పడనుంది. పురపాలక సంస్థల్లో ఆస్తి బదిలీ ప్రక్రియను సులభతరం చేసే ఆటో మ్యుటేషన్ విధానానికి సంబంధించిన మున్సిపల్ చట్ట సవరణ బిల్లును శాసనసభ సోమవారం ఏకగ్రీవంగా ఆమోదించింది.
బిల్లుపై సభలో మాట్లాడిన విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ సంస్కరణను స్వాగతించారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆస్తి రిజిస్ట్రేషన్ పూర్తయిన వెంటనే మున్సిపల్ రికార్డుల్లోనూ పన్ను బదిలీ ఆటోమేటిక్‌గా జరిగేలా సింగిల్ విండో విధానం అమల్లోకి వస్తుందని తెలిపారు. దీంతో రిజిస్ట్రేషన్ తర్వాత మ్యుటేషన్ కోసం మున్సిపల్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రజలకు సమయం, శ్రమ, ఖర్చు ఆదా అవుతాయని చెప్పారు. రిజిస్ట్రేషన్ సమయంలోనే ఆస్తికి సంబంధించిన పన్ను బకాయిల వివరాలు వెలుగులోకి రావడంతో మున్సిపాలిటీల ఆదాయం కూడా రక్షించబడు తుందని పేర్కొన్నారు. పన్నుల విధానంలో ఏకరూపత, పారదర్శకతతో పాటు వ్యాపార, వాణిజ్య సంస్థలకు ఆస్తుల లావాదేవీలు మరింత సులభతరం అవుతాయని గణబాబు తెలిపారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

### పీజీఆర్ఎస్ ఫిర్యాదుదారులకు

# ఫోన్ చేసి మాట్లాడిన కలెక్టర్

**పిజిఆర్ఎస్ పై జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ సమీక్ష**



**విశాఖపట్నం, ఆగస్టు 17 ప్రభాత వార్త :**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)పై జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ సోమవారం సమీక్షించారు సమీక్షలో పీజీఆర్ ఎస్ ద్వారా వచ్చిన పిర్యాదులకు సంబందించి సమస్య పరిష్కారం అనంతరం ఫిర్యాదుదారుతో సంబంధిత అధికారి మాట్లాడారా లేదా అన్నది నిర్ధారించాలని కలెక్టర్ సూచించారు సోమవారం - సమావేశ మందిరం నుంచే ఫిర్యాదుదారు లకు ఫోన్ చేసి సమస్య పరిష్కార తీరును ఆరా తీసి స్వయంగా జిల్లా కలెక్టర్ అభిషేక్తిత్ కిషోర్ పరిశీలించారు. ఇళ్ల స్థలానికి సంబంధించి ఫిర్యాదు చేసిన మహిళతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యను వెంటనే పరిష్కరించాలని జీవీఎంసీ అధికారులను (తరువాయి 8వ పేజీలో)

# బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి భారీ ఏర్పాట్లు

## వైజాగ్ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్



**విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త :**
ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నేపథ్యంలో వైజాగ్ కన్వెన్షన్ హాల్‌లో జరుగుతున్న ఏర్పాట్లను సోమవారం రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పరిశీలించారు. సమావేశ వేదిక, పార్కింగ్, నాయకుల రాకపోకలు, వసతులు, భద్రతా ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. తొలిసారిగా విస్తృత స్థాయిలో నిర్వహిస్తున్న ఈ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని మాధవ్ సూచించారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణ, సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యలపై సమావేశంలో కీలకంగా చర్చించనున్న నేపథ్యంలో ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కార్యక్రమం విజయవంతం చేసేందుకు ఏర్పాటు చేసిన వివిధ విభాగాలతో ప్రత్యేకంగా సమావేశమైన మాధవ్ పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు రమేష్ నాయుడు, దయాకర్, లక్ష్మీ ప్రసన్న, మీడియా ఇన్‌చార్జి కిలారి దిలీప్, జయప్రకాష్, ఉప్పలపాటి శ్రీనివాస్ రాజు, వినోద్ వర్మ, రొంగలి గోపీ శ్రీనివాస్, పరశురాం రాజు, సురేంద్ర మోహన్, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీకి 41 వినతులు



**విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త :**
విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న 'డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ' కార్యక్రమానికి వినియోగదారుల నుంచి 41 వినతులు అం దాయి. విశాఖపట్నంలోని సంస్థ కార్పొరేట్ (తరువాయి 8వ పేజీలో)

### నరాల సంబంధిత బహుళ వైకల్య వ్యాధుల పట్ల

# నిర్లక్ష్యం వద్దు

**ఏఎంసి న్యూరో విజన్ 2026 సిఎంఈ సదస్సులో ఇండియన్ న్యూరాలజీ అకాడమి అధ్యక్షులు డాక్టర్ ఆర్.లక్ష్మీ నరసింహం హితవు**

**తలనొప్పి, మూర్ఛ, పక్షవాతం సింపోజియంల ద్వారా సీఎంఈలో వైద్యులకు లోతైన అవగాహన**



**విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త :**
నరాలకు సంబందించిన అనేక వ్యాధులకు సకాలంలో అవసరమైన చికిత్సలను పొందడంలో ప్రజలు నిర్లక్ష్యం వహిస్తే శాశ్వత అంగవైకల్యం సిద్ధించే ప్రమాదం ఉందని ఇండియన్ న్యూరాలజీ అకాడమీ అధ్యక్షులు, చెన్నైకు చెందిన ప్రముఖ నరాల వైద్య నిపుణులు డాక్టర్ ఆర్.లక్ష్మీ నరసింహం హెచ్చరించారు. నరాలకు సంభందించిన వ్యాధుల పట్ల రోగులు అప్రమత్తంగా (తరువాయి 8వ పేజీలో)

### పరిశోధన నైపుణ్యాలతో

# పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

**ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు అవంతి శ్రీనివాసరావు దిశానిర్దేశం**




**తగరపువలస, ఆగస్టు 17, ప్రభాతవార్త :**
విద్యార్థులు పరిశోధనాత్మక ఆలోచనా విధానాన్ని అలవర్చుకుని, నూతన ఆవిష్కరణలతో భవిష్యత్తులో పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని అవంతి విద్యాసంస్థల చైర్మన్, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు సూచించారు. తగరపువలస లోని అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో ప్రథమ సంవత్సరం ఇంజినీరింగ్ విద్యార్థు ల కోసం నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.
ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడు తూ ఇంజినీరింగ్‌లో ప్రవేశం పొందిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విద్యార్థి దశ జీవితంలో అత్యంత కీలకమైందని, సమాజంలోని మంచి, చెడులను గుర్తించి సరైన మార్గాన్ని ఎంచు కోవాలని సూచించారు. టైమ్ మేనేజ్‌మెం ట్, కెరీర్ ప్లానింగ్, ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని, తాము ఎంచుకున్న రంగంలో నైపుణ్యంతో పాటు నూతన ఆలోచనలు పెంపొందించుకోవాలని అన్నారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం, స్వామి వివేకానంద వంటి మహనీయు లను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచిం చారు. విద్యార్థుల ప్రవర్తన, చదువుపై తల్లిదండ్రులు కూడా నిరంతరం దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ నీరజ్ కుమార్ మాట్లాడుతూ శాస్త్ర, సాంకే తిక రంగాల్లో విస్తృత ఉద్యోగావకాశాలు ఉన్నాయని తెలిపారు. వాటిని అందిపుచ్చు కోవాలంటే నైపుణ్యం, అంకితభావం, కష్టపడేతత్వం అవసరమన్నారు. కళాశాల లో అధ్యాపకులను గౌరవిస్తూ, తోటి విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలగాల ని సూచించారు. ప్రథమ సంవత్సరం నుంచే లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రణాళి కాబద్ధంగా ముందుకు సాగాలని అన్నారు.
స్కిమాక్స్ ఐటీ కంపెనీ వ్యవస్థాపకుడు, సీఈవో సుంకరి నాయుడు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగం సాధించాలంటే కమ్యూనికేషన్, టెక్నికల్ స్కిల్స్‌తో పాటు పైథాన్, జావా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.
బ్రహ్మకుమారీస్ సిస్టర్ మాధురి మాట్లాడు తూ ప్రథమ సంవత్సరం నుంచే చదువుకు ప్రణాళిక రూపొందించుకుని, తరగతిలో బోధించిన అంశాలను అదే రోజున పునశ్చరణ చేసుకోవాలని సూచించారు. కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవడంతో పాటు ధ్యానం, యోగా ద్వారా మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. 'నేను ఏదైనా సాధించగలను' అనే ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. అవంతి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ విద్యార్థు లు భవిష్యత్తులో నైపుణ్యం కలిగిన (తరువాయి 8వ పేజీలో)

### విశాఖపట్నం పోర్ట్‌ను సందర్శించిన

# సీఐఎస్ఎఫ్, డీజీ, ప్రవీర్‌రంజన్



**విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త :**
సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) డైరెక్టర్ జనరల్ ప్రవీర్ రంజన్ ఆగస్టు 15, 16 తేదీలలో విశాఖపట్నంలోని కీలక వ్యూహాత్మక సంస్థలను సందర్శించారు. విశాఖపట్నం పోర్టు సందర్శన సందర్భంగా డీజీ సీఐఎస్ఎఫ్ కీలక భద్రతా సంస్థలను తనిఖీ చేసి, భద్రతా ఏర్పాట్లు, శిక్షణా అంశాలు మరియు కార్యాచరణ సంసిద్ధతను సమీక్షించారు. పోర్టు భద్రత మరియు సీఐఎస్ఎఫ్-పోర్ట్ అథారిటీ మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడంపై ఆయన విశాఖపట్నం పోర్ట్ అథారిటీ చైర్మన్ జస్మీత్ సింగ్ బింద్రా, ఐఆర్‌టీఎస్ మరియు వీపీఏ డిప్యూటీ చైర్‌పర్సన్ రోష్ని అపరంజి కొరటిలతో చర్చలు జరిపారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను సందర్శించి భద్రత మరియు కార్యాచరణ సంసిద్ధతను సమీక్షించి సంస్థ యొక్క భద్రత మరియు రక్షణకు సంబంధించిన విషయాలపై ఆర్ఐఎన్ఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.ఎన్.వి.ఎస్. ప్రభాకర్, సీనియర్ మేనేజ్‌మెంట్ అధికారులు మరియు సీఐఎస్ఎఫ్ సిబ్బందితో చర్చలు జరిపారు. విశాఖపట్నంలోని అన్ని సీఐఎస్ఎఫ్ యూనిట్ల సంయుక్త సైనిక్ సమ్మేళనంలో ప్రసంగిస్తూ, డీజీ భవిష్యత్ భద్రతా వ్యూహాలు, సాంకేతిక ఉన్నతీకరణ, కార్యాచరణ సంసిద్ధత, క్రమశిక్షణ, మరియు సిబ్బంది శారీరక, మానసిక శ్రేయస్సుపై ఉద్ఘాటించారు. దళంలో మహిళా సిబ్బంది కీలక పాత్రను, పెరుగుతున్న వారి సహకారాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు (తరువాయి 8వ పేజీలో)

## సింహాచలం గురుకులానికి నిధులు

(7వ పేజీ తరువాయి)

భవనాల నిర్మాణానికి అసెంబ్లీలో హామీ ఇచ్చారన్నారు. గురుకుల పాఠశాలలో నిద్రిస్తున్న విద్యార్థులను ఎలుకలు కొరకడం సెన్సేషనల్ న్యూస్ అయ్యిందని, అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. భవనాల నిర్మాణానికి అవసరమైన నిధులిస్తే గురుకులాన్ని రోల్ మోడల్ గా ఉంటుందన్నారు. భవనాలు పూర్తి కావడానికి అవసరమైన నిధులతో పాటు మరమ్మత్తులకు అవసరమైన కేటాయింపులు చేస్తామని మంత్రి సవిత సహా లోకేష్ కూడా పేర్కొన్నారు.

## డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీకి 41 వినతులు

(7వ పేజీ తరువాయి)

కార్యాలయంలో సోమ వారం ఉదయం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వినియోగదారులు వివిధ సమస్యలను ప్రస్తావించారు. ముఖ్యంగా లో-వోల్టేజ్, విద్యుత్ బిల్లులు, లైన్ షిఫ్టింగ్, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరు, రూఫ్‌టాప్ సోలార్, కొత్త విద్యుత్ కనెక్షన్లకు సంబంధించిన ఫిర్యాదులు మరియు వినతులను నేరుగా సీఎండీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ వినతులను సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృథ్వీతేజ్ పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్ 1912 కు కాల్ చేయడం లేదా 9493681912 వాట్సాప్ నంబర్‌కు చాట్ చేయడం ద్వారా కూడా తమ విద్యుత్ సమస్యలను తెలియజేసి పరిష్కరించుకోవచ్చని సంస్థ సూచించింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్స్ టి.వి.సూర్యప్రకాష్, సీజీఎం పి.సోల్మన్ రాజు, జనరల్ మేనేజర్లు ఎం.ఝాన్సీ, వి.వి.ఎస్.ఎన్.వి.ప్రసాద్, వి.వి.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశోధన నైపుణ్యాలతో పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి



(7వ పేజీ తరువాయి)

పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు అవంతి కళాశాల అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు.

కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఏ. చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, ఆత్మవిశ్వాసంతో వాటిని సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల చదువు, పురోగతిపై తల్లిదండ్రులు కూడా శ్రద్ధ వహించాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదల, ఏకాగ్రతతో చదువుకునే విద్యార్థులు తప్పనిసరిగా తమ లక్ష్యాలను చేరుకోగలరన్నారు. ప్రతి విద్యార్థి తాను ఎంచుకున్న బ్రాంచ్‌లో నైపుణ్యం సాధించి, కొత్త ఆలోచనలతో నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని ఆకాంక్షించారు. డీన్ అకడమిక్స్ డాక్టర్ గండి సత్యనారాయణ మాట్లాడుతూ ఉద్యోగావకాశాలకు అనుగుణంగా సిలబస్‌ను రూపొందించినట్లు తెలిపారు. విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదివి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బేసిక్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి జె.ఆర్.జి. పట్నాయక్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అనాథ శవానికి అంతిమ ప్రయాణం

### వివేకానంద సంస్థ అంబులెన్స్‌లో శ్మశాన వాటికకు తరలింపు



విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త :

39వ వార్డ్ లక్ష్మీ టాకీస్ పార్క్ సమీపంలోని ఫుట్‌పాత్‌పై నివసిస్తున్న వారిలో ఓ వ్యక్తి మృతి చెందాడు. మృతదేహాన్ని తీసుకెళ్లేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో వివేకానంద సంస్థ ప్రతినిధులు స్పందించి తమ అంబులెన్స్‌లో శ్మశాన వాటికకు తరలించి అంత్యక్రియలకు సహకరించారు.

పేదలు, అనాథలకు ఉచిత సేవలు అందించేందుకు సి.ఎం.ఆర్. షాపింగ్ మాల్ ఆర్థిక సహకారంతో వివేకానంద సంస్థకు అంబులెన్స్‌ను అందజేసినట్లు సంస్థ అధ్యక్షుడు అప్పారావు తెలిపారు. ఈ అంబులెన్స్ ద్వారా నిరుపేదలను ఉచితంగా ఆసుపత్రులకు తరలించడం, చికిత్స అనంతరం గమ్యస్థానాలకు చేర్చడం, అనాథలు, నిరుపేదల మృతదేహాలను ఉచితంగా తరలించడం జరుగుతుందని చెప్పారు. ఈ ఉచిత అంబులెన్స్ సేవలను అవసరమైన వారు సంప్రదించాల్సిన ఫోన్: 8297568913 వినియోగించుకోవాలని అప్పారావు కోరారు.

## ఏఎంసిలో అత్యవసర వైద్య సేవలను బహిష్కరించిన జూడాలు






(7వ పేజీ తరువాయి)

గురయ్యారు. ఆసుపత్రుల్లో ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్, సివిల్ అసిస్టెంట్ సర్జన్లతో పాటు మెడికల్ కాలేజీ నుంచి వచ్చిన నాన్ క్లినికల్ వైద్యులు, అండర్ గ్రాడ్యుయేట్లు అందించిన అరకొర సేవలు ఒపీ, ఓటీ, వార్డుల్లోని రోగులచికిత్స అవసరాలను నామ మాత్రంగానే తీర్చాయి. ఇక సర్జరీల పైనా సమ్మె ప్రభావం తీవ్రంగా పడింది. అన్ని రకాల ఆపరేషన్ థియేటర్లోనూ సోమవారం నాలుగైదు సర్జరీలకు మించి ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్‌లు చెయ్యలేకపోయారు. అవుట్ పేషెంట్ విభాగాల్లో రోగిని అండర్ గ్రాడ్యుయేట్‌లతో చూపించారు. క్యాజువాలిటీ, కార్డియాలజీ, కొన్ని ఎమర్జెన్సీ ఐసీయూల్లో జూనియర్ పీజీలను బెదిరించి డ్యూటీలలో వారి సేవలను వినియోగించుకోవడాన్ని జూనియర్ వైద్యులు అడ్డగించారు. అనుబంధ ఆసుపత్రుల పాలకులు సమ్మెను సమర్ధవంతగా ఎదుర్కొనేందుకు అన్ని అనుబంధ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న సిబ్బందికి సెలవులు రద్దు చేయడంతో పాటు అవసరమైన అదనపు వైద్యులను పీహెచ్సిలు, ఏఎంసీ అనుబంధ ఆసుపత్రుల నుంచి 55 మంది నాన్ క్లినికల్ వైద్య సిబ్బందిని రప్పించుకుని మూడు షిఫ్టుల్లో ఐసీయూలు, ఇతర అత్యవసర విభాగాలలో నియమించి సమ్మె ప్రభావం రోగుల మీద పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేయడంలో ఏఎంసి ప్రిన్సిపాల్, అనుబంధ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు తలమునకలై మల్లగుల్లాలు పడుతున్నారు.

## పీజీఆర్ఎస్ ఫిర్యాదుదారులకు ఫోన్ చేసి మాట్లాడిన కలెక్టర్

(7వ పేజీ తరువాయి)

ఆదేశించారు. ప్రీ ఆడిట్, పోస్ట్ ఆడిట్ ప్రక్రియలను పక్కాగా నిర్వహించాలని అధికారులు ను ఆదేశించారు.- ఫిర్యాదుల పరిష్కారంపై ఎండార్స్‌మెంట్‌ను సరైన రీతిలో జారీ చేయాలని సూచించారు - సమస్య పరిష్కారానికి మూల కారణాన్ని గుర్తించి, శాశ్వతమైన నాణ్యమైన పరిష్కారం అందించాలని సూ చించారు.- సాధారణ రోజుల్లో కార్యాలయాలకు నేరుగా వచ్చే వినతులను కూడా పిజిఆర్ఎస్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని,అప్పుడే పారదర్శకత లోపించకుండా ఉంటుందని కలెక్టర్ అన్నారు.ఫిర్యాదులు రీ-ఓపెన్ కాకుండా మొదటి దశలోనే నాణ్యమైన పరిష్కారం అందించాలని ఈసందర్భంగా అధికారులు ను ఆయన ఆదేశించారు. భీమిలి తహసీల్దార్ పరిధిలో ఎండార్స్‌మెంట్ బాగా రూపొందించినప్పటికీ, సంబంధిత వ్యక్తికి అందించడంలో జరిగిన జాప్యాన్ని నివారించాలని సూచించారు. మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖల పరిధిలో ఎక్కువగా రీ-ఓపెన్ అవుతున్న ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టాలిని కలెక్టర్ ఆదేశించారు. సేవాపరమైన అంశాలపై వచ్చే ఫిర్యాదులను ప్రత్యేకంగా నమోదు చేసి పర్యవేక్షించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వ స్థాయిలో పిజిఆర్ఎస్‌కు అత్యంత ప్రాధాన్యత ఉన్నందున అధికారులు కూడా అదే స్థాయిలో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సమస్య పరిష్కారం అయిన వెంటనే ఎండార్స్‌మెంట్ ఇవ్వడంతో పాటు, ఫిర్యాదుదారుతో తప్పనిసరిగా మాట్లాడాలన్నారు. టిడ్కో గృహాల్లో వికలాంగురాలికి రెండో అంతస్తులో ఇల్లు కేటాయించిన ఫిర్యాదుపై విశ్లేషిస్తూ.. అలాంటి వారు ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో సమగ్ర వివరాలు సేకరించాలని,.ఇలాంటి లబ్ధిదారులు ఎంతమంది ఉన్నారో గుర్తించి, పరిశీలన అనంతరం వీలైనంత వరకు కింది అంతస్తుల్లో ఇళ్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గతంతో పోలిస్తే పిజిఆర్ఎస్ నిర్వహణలో సత్ఫలితాలు సాధించినప్పటికీ, ఇంకా మెరుగుపడాల్సి ఉందన్నారు- ప్రజల్లో ప్రభుత్వ సేవలపై సానుకూల అభిప్రాయం మరింత పెరిగేలా పనిచేయాలని అధికారులు ను ఆదేశించారు.క్లిష్టమైన సమస్యలపై అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని ఆదేశాలు జారీ చేశారు వైద్య సేవలపై వచ్చే ఫిర్యాదులను విశ్లేషించి, వైద్య సిబ్బంది, అధికారులు మనసుపెట్టి పనిచేయాలని,ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులు ను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ శాఖ పరిధిలో సేవలు సజావుగా, సంతృప్తికర రీతిలో అందాలని,

పిజిఆర్ఎస్ ర్యాంకింగ్స్‌లో అన్ని విభాగాలు ప్రథమ స్థానంలో నిలిచేలా పనిచేయాలని సూచించారు.కనీసం టాప్-5 ర్యాంకింగ్‌లో ఉండేలా పనితీరును మెరుగుపరచుకోవాలని కోరారు..- ప్రతి విభాగాధికారి తమ పరిధిలోని పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కార విధానాన్నిపునఃపరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు.

## ఈ నెల 22,23 తేదీలలో విశాఖలో బ్రిక్స్ దేశాల క్రీడా మంత్రుల సమావేశం

### పటిష్ట మైన భద్రతాపర్పాట్లు చేయాలి : జిల్లా కలెక్టరు అభిషిక్త్ కిషోర్



విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త:

బ్రిక్స్ దేశాల క్రీడా మంత్రుల సమావేశం-2026 (క్రీడా కార్యవర్గ సమావేశం మరియు క్రీడా మంత్రుల సమావేశం) కు ప్రోటోకాల్ ప్రకారం పటిష్ట మైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టరు అభిషిక్త్ కిషోర్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో బ్రిక్స్ క్రీడా మంత్రుల సమావేశం నిర్వాహణకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కేంద్ర యువజన క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 22, 23 తేదీలలో విశాఖపట్నంలోని నోవోటెల్ హోటల్లో బ్రిక్స్ క్రీడా మంత్రుల సమావేశం జరుగుతుందని ,11 దేశాలకు సంబంధించిన మంత్రులు,అధికారులు ఈ సమావేశం లో పాల్గొంటున్నందున అంతర్జాతీయ స్థాయి కి తగినట్లుగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. బ్రిక్స్ క్రీడా మంత్రుల సమావేశం-2026 కోసం ఇతర దేశాలకు చెందిన మంత్రులు , డెలిగేట్స్ 21,22 వ తేదీలలో నగరానికి చేరుకుని 24 వ తేదీ తిరిగి వెళతారని అన్నారు. విశాఖపట్నంలో ప్రత్యక్షంగా జరిగే ఈ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని కోరారు. ఈ సమావేశం క్రీడాభివృద్ధి, క్రీడా సాంకేతికత, క్రీడా పరిశ్రమ, సామర్థ్య నిర్మాణం, మరియు సాంప్రదాయ, దేశీయ క్రీడల ప్రోత్సాహం, పరిరక్షణ వంటి రంగాలలో బ్రిక్స్ సభ్య దేశాల మధ్య సహకారాన్ని గణనీయంగా బలోపేతం చేస్తుందని ఇంతటి ప్రతిష్టాత్మకమైన ఈ సమావేశానికి అంతర్జాతీయ ప్రముఖులు హాజరుకానున్నందున అంతర్జాతీయ కార్యక్రమాన్ని ఘనంగా, సముచితంగా నిర్వహించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, మరియు ఈ కార్యక్రమం సజావుగా,, విజయవంతంగా జరిగేలా చూసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశానికి బ్రిక్స్ సభ్య దేశాలైన బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా, ఈజిప్ట్, ఇథియోపియా, ఇండోనేషియా, ఇరాన్, సౌదీ అరేబియా మరియు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్కు చెందిన క్రీడా మంత్రులు మరియు అధికారిక ప్రతినిధులు సుమారు 50 నుండి 70 మంది ప్రముఖులతో పాటు కేంద్ర క్రీడల శాఖా మంత్రి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి లేదా విద్యాశాఖ మంత్రి హాజరు కానున్నారని ఇతర మంత్రులు అంతర్జాతీయ సమావేశానికి సంబంధించిన ప్రారంభోత్సవం మరియు ఇతర కార్యక్రమాలలో పాల్గొనే అవకాశం ఉందని వారికి విశాఖపట్నంలోని రాడిసన్ బ్లూ, నోవోటెల్ హోటల్లో వసతి ఏర్పాట్లు పూర్తి చేయాలని, భద్రత మరియు ప్రోటోకాల్ ఏర్పాట్లను పగడ్బందీగా ఏర్పాటుచేయాలని తెలిపారు. విజయనగరం జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని ఎయిర్ పోర్టు వద్ద స్వాగతం ,రవాణా ఏర్పాట్లు , లైజన్ అధికారులు ఏర్పాటు, +ఎవీజ అధికారులు శానిటేషన్, టూరిజం అధికారులు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అందరూ సమన్వయం తో పని చేయాలని తెలిపారు.

22 వ తేదీ రాత్రి నోవాటెల్ లో గాల డిన్నర్ లో పాల్గొంటారని,

## వైవి.సుబ్బారెడ్డిని కలసిన వైకాపా నాయకులు



నక్కపల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త :

రాజ్యసభ సభ్యులు వై.వి.సుబ్బారెడ్డిని అనకాపల్లి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గొర్ల నరసింహమూర్తి, , అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి శీరం నరసింహమూర్తి లు విజయవాడలోని పార్టీ కార్యాలయంలో సోమవారం రాత్రి మర్యాదపూర్వకముగా కలిశారు. పార్టీకి సంబంధించిన పలు విషయాలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

## విశాఖపట్నం పోర్ట్‌ను సందర్శించిన సీఐఎస్ఎఫ్, డీజీ, ప్రవీర్‌రంజన్

(7వ పేజీ తరువాయి)

ముఖ్యంగా, సీఐఎస్ఎఫ్ 10వ రిజర్వ్ బెటాలియన్‌లో శిక్షణ పొందిన మొదటి బ్యాచ్ మహిళా కమాండోల విజయాలను ఆయన ప్రశంసించారు. ఇటీవల ముగిసిన కామన్వెల్త్ గేమ్స్ మరియు పోలీస్ గేమ్స్‌లో సీఐఎస్ఎఫ్ మహిళా బృందం కనబరిచిన ప్రశంసనీయమైన ప్రదర్శనను కూడా ఆయన కొనియాడారు. వృత్తిపరమైన నైపుణ్యానికి, దేశంలోని కీలక ఆస్తులు మరియు ముఖ్యమైన మౌలిక సదుపాయాల భద్రత, రక్షణను బలోపేతం చేయడానికి సీఐఎస్ఎఫ్ కట్టుబడి ఉందని డీజీ పర్యటన పునరుద్ఘాటించింది.

## విశాఖ ఎయిర్‌పోర్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికుల ఆందోళన



విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త :

విశాఖ ఎయిర్ పోర్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులు ఆందోళన చేపట్టారు. ఎయిర్ పోర్ట్ మూసివేతతో ఉపాధి కోల్పోయామని పోర్టర్లు, శానిటేషన్ వర్కర్ల ఆవేదన వ్యక్తం చేశారు. గత 20-30 ఏళ్లుగా పని చేసిన తాము ఇప్పుడు రోడ్డున పడ్డామని కంటతడి పెట్టుకున్నారు. తమను ప్రభుత్వమే ఆదుకోవాలని కార్మికులు వేడుకుం టున్నారు.

## సంపద కేంద్రం పక్కనే చెత్త డంపింగ్ యార్డ్.. కాలువను కప్పేసిన చెత్త

### దుర్వాసనతో ప్రజలకు ఇబ్బందులు, ఐదుగురు క్లాప్ మిత్రాలు ఉన్నా పారిశుధ్యం పై పట్టింపేది?

### అధికారుల తీరుపై స్థానికులు ఆగ్రహం



రాంబిల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని సంపద కేంద్రానికి సమీపంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీని ఆనుకుని ఉన్న కాలువ చెత్త కుప్పలతో నిండిపోయి డంపింగ్ యార్డ్‌ను తలపిస్తోంది. కాలువలో పెద్ద ఎత్తున ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థ పదార్థాలు, చెత్తాచెదారం పేరుకుపోవడంతో మురుగు నీరు వెళ్లే మార్గం మూసుకుపోయింది. దీంతో పరిసర ప్రాంతాల్లో అపరిశుభ్ర వాతావరణం నెలకొని, రోడ్డుపై రాకపోకలు సాగించే ప్రజలు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

సుమారు నాలుగు నెలల క్రితం కొత్తగా ఏర్పాటు చేసిన సంపద కేంద్రాన్ని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. సంపద కేంద్రం ఒకవైపు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ మరోవైపు ఉండగా, మధ్యలో ఉన్న కాలువను చెత్త పారబోయడానికి వినియోగిస్తుండటం పట్ల స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంపద కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, కాలువ మొత్తం చెత్తతో నిండిపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ కోసం ఐదుగురు క్లాప్ మిత్రాలు ఉన్నప్పటికీ, సంపద కేంద్రం సమీపంలోని కాలువలో ఇంత పెద్ద మొత్తంలో చెత్త పేరుకుపోవడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

ఈ రహదారి మీదుగా అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రభుత్వ సిబ్బంది నిత్యం రాకపోకలు సాగిస్తుంటారని వాళ్ల కంటికి కనిపించకపోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు అంటున్నారు. కాలువలో పేరుకుపోయిన చెత్తను తక్షణమే తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

## నరాల సంబంధిత బహుళ వైకల్య వ్యాధుల పట్ల నిర్లక్ష్యం వద్దు

(7వ పేజీ తరువాయి)

ఉండాలని ఆయన తెలిపారు. ఆంధ్రా వైద్య కళాశాల కెజీహెచ్ న్యూరాలజీ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం క్యాబ్ భవనంలో న్యూరో విజన్-2026 న్యూరాలజీ 23వ నిరంతర వైద్య విద్యా కార్యక్రమం (సీఎంఈ) జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ లక్ష్మీనరసింహం, నగరానికి చెందిన దివంగత ప్రముఖ సీనియర్ నరాల వైద్య నిపుణులు డాక్టర్ వీ.సత్యనారాయణ స్మారకోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుళ వైకల్యాలకు దారితీసే నరాల వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రోజు వ్యాయామం, పరిమిత ఆహారం, ఎనిమిది గంటల నిద్ర, వత్తిడి లేని జీవన శైలిని అలవర్చుకోవడం ద్వారా చాలా వరకు నరాల సంభంధిత వైకల్య వ్యాధులు నుంచి నివారణ పొందవచ్చని డాక్టర్ లక్ష్మీనరసింహ అన్నారు. అన్ని రకాల నరాలకు సంబందించిన వ్యాధులు నివారణకోసం అత్యాదునాతన చికిత్సా పద్ధతులు అందుబాటులోకి వచ్చాయాన్నారు. ఈ అధునాతన చికిత్స పద్ధతులు గురించి కార్యక్రమానికి హాజరైన 550 మంది ప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఏఎంసీ మాజీ ప్రిన్సిపాల్, కెజీహెచ్ న్యూరాలజీ విభాగం విశ్రాంత విభాగాధిపతి డాక్టర్ గరుడ బుచ్చిరాజు అధ్యక్షత వహించారు. తలనొప్పి, మూర్ఛ, పక్షవాతం వాటి అనుబంధ వ్యాధులపై నిర్వహించిన మూడు సింపోజియంలలో సంబంధిత వ్యాధుల రకాలు వాటి నివారణకు అనుసరిం చాల్సిన అధునాతన చికిత్సా పద్ధతుల మీద, ఇతర నరాల సంబంధిత వ్యాధులు చికిత్స విధానాల గురించి 21 మంది ప్రముఖ సీనియర్ నరాల వైద్య నిపుణులు సీఎంఈ సదస్సుకు హాజరైన వైద్యులకు అవగాహన కల్పించారు. సీఎంఈ సదస్సుకు కెజీహెచ్ నరాల వైద్య విభాగం అధిపతి డాక్టర్ సీపాన గోపికార్యనిర్వాహక కార్యదర్శి గా వ్యవహరించగా నగరానికి చెందిన ప్రముఖ నరాల వైద్య నిపుణులు డాక్టర్ ఎం.మధు సూదనబాబు, డాక్టర్ కొల్లి సత్యారావు డాక్టర్ బి.దేముడు బాబు. డాక్టర్ వై.ప్రభాకర్ రావు, డాక్టర్ టీ.సతీష్ కుమార్, డాక్టర్ కిషోర్ బాబు, డాక్టర్ భాగ్యరేఖ, డాక్టర్ వై. రమేష్ నాయుడు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## గీత కులాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న 117వ జయంతి

విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త:

గీత కులాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సర్దార్ గౌతు లచ్చన్న 117వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.

వైజాగ్ రామ్‌నగర్ కూడలి వద్ద ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, బహుజన నాయకుడు డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న 117వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గీత కులాల ఐక్యవేదిక అధ్యక్షులు సంపంగి శ్రీనివాస్, కార్యదర్శి అప్పారి గిరిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక ప్రతినిధులు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఐక్య వేదిక అధ్యక్షులు సంపంగి శ్రీనివాస్,కార్యదర్శి అప్పారి గిరిబాబు లు మాట్లాడుతూ.. బలహీన వర్గాల హక్కుల సాధన కోసం, రైతులు, కార్మికుల సంక్షేమం కోసం గౌతు లచ్చన్న చేసిన పోరాటాలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన చూపిన బాటలోనే సమాజ శ్రేయస్సుకు కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు.1909 ఆగస్టు 16న శ్రీకాకుళం జిల్లా బారువలో జన్మించిన గౌతు లచ్చన్న 21వ ఏటనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని గుర్తు చేశారు.అణగారిన వర్గాలు, బిసిలు, రైతులు, కార్మికుల హక్కుల కోసం జీవితాంతం పోరాడారని కొనియాడారు.

?ఈ కార్యక్రమంలో గీత కులాల విశాఖ ఐక్య వేదిక ప్రతినిధులు గొడ్డి కన్నారావు, అంగటి రాము, కముజు రమణ, దొమ్మేటి అప్పారావు, పితాని ప్రసాద్, కొప్పిశెట్టి కనక శేఖర్, రెడ్డి వెంకటేశ్వర రావు, రేఖల కృష్ణ గౌడ్, అనసూరి మధు, మధు గౌడ్, కేసుబోయిన రాజు, సంపంగి వాసు, పట్నాల నూక రాజు, శీలం మూర్తి, మంగ రాజు, కడలి సుబ్బా రావు, కేసుబోయిన గోవింద్, రాయుడు సీతా రామ్, సిమ్మా గోవింద్, పెంచెట్టి రాంబాబు, బొమ్మిడి రమణ, కేతా గంగ రాజు, కేటా ఆనంద్, సూరి బాబు, రెళ్ళ శంకర్ రావు, పోలవరపు రమణబాబుతో పాటు సుమారు 200 మంది సభ్యులు పాల్గొన్నారు.



## బిజెపి జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్‌కు గంట్ల శ్రీనుబాబు సాదర స్వాగతం

### సింహాద్రినాథుడి జ్ఞాపిక"“పవిత్రం.. క్షేత్ర మహత్యం’ పుస్తకం బహూకరణ



విశాఖపట్నం న్యూస్/భోగాపురం:

బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌కు సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ నాయకులు, డాక్‌యార్డ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు నితిన్ నబీన్‌కు సింహాద్రినాథుడి జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు. అలాగే సింహాచల క్షేత్ర విశిష్టత, ఆధ్యాత్మిక ప్రాశస్త్యాన్ని వివరించే ‘పవిత్రం.. క్షేత్ర మహత్యం’ పుస్తకాన్ని బహూకరించారు.

## నార్త్ జోన్ పీజీఆర్ఎస్‌కు 9 ఫిర్యాదులు

మాధవధార, ఆగస్టు 17, ప్రభాతవార్త



మాధవధార ఉడా కాలనిలో గల జీవీఎంసీ నార్త్ జోన్ ఆఫీసులో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కు 9 వినతులు వచ్చాయి. ఈ వినతులను జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి రాము పరిశీలించి లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకొని వినతులు స్వీకరించారు. వీటిలో యూసిడి -3, టౌన్ ప్లానింగ్ -2, ఇంజనీరింగ్ -2, రెవిన్యూ -2 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పబ్లిక్ వర్క్స్ ఈఈ పద్మావతి,ఆర్ఓ బాబూరావు,సూపర్ ఇండెంట్,అధికారులు ఉన్నారు.

## దారి చూపిన అవర్ హాండ్స్ ...

**భర్త మరణ వార్తను ఇన్స్టాలో చూసి విశాఖ వచ్చిన బాధితులు... భర్త శవపేటిక వద్ద బోరుల భార్య, కుమార్తె**

జ్ఞానాపురం, ఆగస్టు 17, ప్రభాతవార్త



ఒక చిన్న సహాయం మృతుని కుటుంబానికి దారి చూపించింది. మూడు నెలల క్రితం అనాధ శవాన్ని దహనం చేసిన విషయం ఆలస్యంగా తెలుసుకున్న కుటుంబ సభ్యులు సోమవారం స్మశాన వాటికలో భర్త మరణ శయ్యను చూసి కన్నీరు మున్నీరయ్యారు. జ్ఞానాపురం అవర్ హ్యాండ్స్ అనే స్వచ్ఛంద సంస్థ చేసిన ఈ మానవతా కార్యక్రమాన్ని అందరూ అభినందిస్తున్నారు. మూడు నెలల క్రితం గుర్తుతెలియని అనాథ మృతదేహానికి పోలీసులు సమక్షంలో చావులమదుము దహనవాటికలో అవర్ హాండ్స్ అధ్యక్షులు పిల్లి గోవింద రాజు సొంత నిధులతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ అంశాన్ని సోషల్ మీడియాలో తిలకించిన శ్రీకాకుళానికి చెందిన మృతుడి బంధువులు హుటా హుటిన బయలుదేరి విశాఖ చేరుకున్నారు. వీరు స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడైన గోవిందుతో సంప్రదించి భర్త కొండలరావును పూడ్చిపెట్టిన ప్రాంతాన్ని అడిగి తెలుసుకుని అంతిమ పూజలు నిర్వహిం చారు. మృతుడి కుటుంబ సభ్యులు కొండా సునీత, మృతుడు కొండాల్రావు భార్య, 'అవర్ హాండ్స్' ప్రతినిధి పిల్లి గోవిందరాజు వారిని జ్ఞానాపురం దహనవాటికకు తీసుకొచ్చారు. తమ కుటుంబ సభ్యుడికి అంత్యక్రియలు నిర్వహించిన ప్రదేశాన్ని గోవింద సహాయంతో గుర్తించారు, అక్కడ సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి, తమ కుటుంబ సభ్యుడికి చివరి నివాళులు అర్పించారు. మానవత్వంతో చేసిన సేవ ఎప్పటికీ వృథా కాదని పిల్లి గోవింద్ తెలిపారు. చేసిన సహాయము ఎప్పుడో ఒకరోజు ఎవరో ఒకరి జీవితాన్ని తాకుతుందన్నారు.

## గాలిని శుద్ధి చేసే మొక్కలను పెంచండి

**ప్రతి ఒక్కరూ పది మొక్కలు నాటి పెంచండి -మనం తినే దేశీయ పండ్ల విత్తనాలతో సామాజిక వనాలు పెంచాలి -ప్రతి విద్యార్థి పర్యావరణ హితంగా జీవించాలి : గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో, వ్యవస్థాపక కార్యదర్శి జేవీ రత్నం**

విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త



గాలిని శుద్ధి చేసే మొక్కలను పెంచండి అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం విద్యార్థులకు పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం మర్రిపాలెంలో ప్రతిభ మోడల్ స్కూల్ విద్యా సంస్థ శ్రీనివాస్ అధ్యక్షతన మిద్దె తోటలు పెంచుతున్న ప్రకృతి ప్రేమికులు జమీర్ విద్యార్థులకు ఈ కార్యక్రమంలో గాలిని శుద్ధి చేసే మొక్కలు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రస్తుతం శీతోష్ణస్థితి వేడెక్కుతున్న తరుణంలో ప్రతి ఒక్కరూ పది మొక్కలు నాటి పెంచాలి అని కోరారు. ప్రతి విద్యార్థికీ పర్యావరణం పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం విద్యా సంస్థల మీద ఉందన్నారు. మనం తినే దేశీయ పండ్ల విత్తనాలతో సామాజిక వనాలు పెంచాలని కోరారు. అంతేకాక ప్రతి విద్యార్థి పర్యావరణ హితంగా జీవించాలని, నిరంతరం పర్యావరణం గురించి కుటుంబీకులతొ మాట్లాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అజయ్, శ్రీనివాస్, అకౌంటెంట్ చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## అనంత పద్మనాభస్వామి హుండీ ఆదాయం రెండు లక్షల 23 వేల 433 రూపాయలు

పద్మనాభం, ఆగస్టు 17, ప్రభాతవార్త



పద్మనాభం పుణ్యక్షేత్రంలో వేంచేసియున్న అనంతపద్మనాభ స్వామి హుండీ లెక్కింపు కార్యక్రమును ఆలయ ఈఓ బందారు ప్రసాదు ఆధ్వర్యంలో సోమవారం అనంతుని కొండ దిగువన ఉన్న కుంతీమాధవస్వామి ఆలయంలో నిర్వహించారు. అయితే ఈ సంవత్సరం మార్చి 16 నండి నేటి వరకు స్వామివారి హుండీ ఆదాయం రెండు లక్షల 23 వేల 433 రూపాయలు వచ్చాయని ఈ ఓ ప్రసాదు చెప్పారు.గతంలో సంవత్సరానికి హుండీ ఆదాయం రెండు లక్షల పైగా వచ్చేదని,ఘాట్ రోడ్డు వేయడంతో భక్తులు సంఖ్య పెరిగిందని, ఆదాయం కూడా పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు రమణ, అనంతపద్మనాభస్వామి సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు గోపిబాబు,నాయకులు మరగడ అప్పారావు, పద్దు, సన్యాసిరావు, సిబ్బంది అచ్చుంనాయుడు, అప్పలరాజు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి తైక్వాండ్ పోటీలలో స్వర్ణ పతకం సాధించిన కెజిబివి విద్యార్థిని

పద్మనాభం, ఆగస్టు 17, ప్రభాతవార్త



మండలంలో కృష్ణాపురం గ్రామంలో ఉన్న కెజిబివి పాఠశాల విద్యార్థిని జి.బాషిత పెదగంట్యాడ కళావేదికలో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి తైక్వాండ్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభను కనబర్చి స్వర్ణ పతకంను సాధించిట్లు పాఠశాల ప్రిన్సిపాల్ గ్రేసలిల్లీ చెప్పారు. తమ పాఠశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న బాషిత విద్యోతో పాటు క్రీడలలో సురేష్ మార్గదర్శకత్వంలో స్వర్ణ పతకం సాధించిడం పట్ల గర్వకారణంగా ఉందని గ్రేసలిల్లీ అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయరాల్లు బాషితను అభినందించారు.

## గాజువాకలో 'కోటి గాజుల' మహా గణపతి

**-మట్టి పూజతో పనులు ప్రారంభం**

గాజువాక,ఆగష్టు 17,ప్రభాతవార్త



పట్టణంలోని ఎస్.వి. ఎంటర్టైన్మెంట్స్ ఆధ్వర్యంలో రూపుదిద్దుకుంటున్న 'కోటి గాజుల దివ్య కంకణ అలంకార మహా గణపతి' విగ్రహ తయారీ పనులకు సోమవారం సాయంత్రం శ్రీకారం చుట్టారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య విగ్రహ ప్రాంగణంలో మట్టి పూజ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు ముఖ్యఅతిథిగా హాజరై పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ ఖైరతాబాద్ గణపతి తరహాలోనే గాజువాక లోనూ గత కొన్నేళ్లుగా ఎస్.వి. ఎంటర్టైన్మెంట్స్ గొప్ప ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందిస్తోందని ప్రశంసించారు. శ్రీనగర్ డి.మార్ట్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో అనకాపల్లి కళాకారులు కోటి గాజులతో ఈ విగ్రహాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. సంస్థ నిర్వాహకుడు కొసిరెడ్డి గణేష్ (చెర్రీ) పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో కొసిరెడ్డి జ్యోతి, బిజెపి నాయకులు గూటూరు శంకరరావు, బాటా శ్రీనివాసరావు, కొసిరెడ్డి పృథ్వి పాల్గొన్నారు.

## ఏయూ విద్యార్థులకు ఫార్ములా-1 రేసింగ్ కారు వీక్షించే అరుదైన అవకాశం

**20న ఏయూలో కారు ఎక్స్పో -పోస్టర్‌ను ఆవిష్కరించిన ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ వెంకట సుబ్బయ్య**

విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త



ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థులకు ఫార్ములా-1 రేసింగ్ కారు సమీపంగా వీక్షించే అరుదైన అవకాశం లభించనుంది. ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా ఆర్‌బీ14 ఫార్ములా-1 రేసింగ్ కారు ఎక్స్‌పోను ఈ నెల 20న నిర్వహించనున్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (ఎ) ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.వెంకట సుబ్బయ్య సోమవారం ఆర్‌బీ14 ఫార్ములా-1 రేసింగ్ కారు ఎక్స్‌పో పోస్టర్‌ను అధికారికంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏయూ యునైటెడ్ స్టూడెంట్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఏయూ యునైటెడ్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ ఎక్స్‌పో ఈ నెల 20న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆంధ్ర విశ్వవిద్యాలయ బాస్కెట్‌బాల్ కోర్టులో జరగనుంది. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఫార్ములా-1 రేసింగ్ కారును అత్యంత సమీపం నుంచి వీక్షించడంతో పాటు, దాని ప్రత్యేకతలు మరియు రేసింగ్ ప్రపంచంలోని సాంకేతికతను ప్రత్యక్షంగా తెలుసుకోవచ్చు. క్లబ్ నిర్వాహకులు అక్షయ్, యశ్వంత్, రవికాంత్‌లు ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ విద్యార్థులందరినీ ఆహ్వానించారు.

## ఎంపీపీ రాంబాబు ఆధ్వర్యంలో శ్రీరామ ప్రచార రథానికి ఘనంగా స్వాగతం

పద్మనాభం, ఆగస్టు 17, ప్రభాతవార్త



మండలంలో మద్దిగ్రామంలో ఎంపీపీ కె.రాంబాబు ఆధ్వర్యంలో శ్రీరామ ప్రచార రథానికి సోమవారం రాత్రి గ్రామ ప్రజలు మంగళ వాయిద్యాలు, కోలాటంలతో ఘనంగా స్వాగతం పలికారు. త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి 70వ తిరునక్షత్ర ప్రయుక్త శ్రీరామ హృదయ కార్యక్రమంలో బాగంగా గ్రామంలో శ్రీరామ ప్రచారంను చేసారు. అయితే రథంపై అనంతపద్మనాభస్వామి సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు గోపిబాబు తీసుకొచ్చిన సీతారమ చిత్రపటానికి గ్రామ రామాలయంలో రాంబాబు, సత్యనారాయణ, నారాయణరావు ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం ఆచిత్రపటం, పూర్ణకలశాలతో గ్రామంలో ఇంటింటికి రామనామం,భజనలతో ప్రచారం చేసారు.

## ఆసియా బ్యాడ్మింటన్‌కు రాహుల్ ఎంపిక

**-రెండోసారి భారత జట్టుకు ప్రాతినిధ్యం**

గాజువాక,ఆగష్టు17,ప్రభాతవార్త:




విశాఖ జిల్లాకు చెందిన యువ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు రాహుల్ కడపాకుల అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుతున్నాడు. ఇటీవల బెంగళూరులో జరిగిన 'యోనెక్స్ సన్‌రైజ్ ఆల్ ఇండియా సబ్ జూనియర్ ర్యాంకింగ్స్' (అండర్-17) డబుల్స్‌లో రన్నరప్‌గా నిలిచాడు. ఈ ప్రదర్శనతో సెప్టెంబరు 8 నుంచి 13 వరకు చైనాలోని చెంగ్డూలో జరగనున్న ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌నకు భారత జట్టు తరఫున ఎంపికయ్యాడు. 2024లోనూ ఇదే వేదికపై భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన రాహుల్.. చిన్న వయసులోనే రెండోసారి దేశానికి ప్రాతినిధ్యం వహించడం విశేషం. మరోవైపు ఒంగోలులో జరిగిన ఏపీ రాష్ట్ర స్థాయి పోటీల్లో (అండర్ 19) డబుల్స్ విభాగంలో రాహుల్ కడపాకుల, ఎం.లక్ష్మి వైశాఖ్ జోడీ విజేతగా నిలిచింది. ఫైనల్లో 15-13, 20-21, 12-15 తేడాతో అభిషేక్ - లక్ష్మి శ్వేతన్ జంటపై గెలిచి రాష్ట్ర ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకుంది. ఇదే టోర్నీ బాయ్స్ సింగిల్స్‌లోనూ వైశాఖ్ టైటిల్ సాధించి మెరిసాడు. ఈ విజేతలను క్రీడాభిమానులు, కోచ్‌లు అభినందించారు.

## గ్రామీణ యువతకు అమరరాజా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో ఉచిత నైపుణ్య శిక్షణ

ఆనందపురం, ఆగస్ట్ 17, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల యువతకు నైపుణ్యాభివృద్ధి, వ్యక్తిత్వ వికాసం, ఉద్యోగ అవకాశాలకు అవసరమైన శిక్షణ అందించేందుకు అమరరాజా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్-2 ఆధ్వర్యంలో రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మొదటి మూడు నెలలు పూర్తిగా రెసిడెన్షియల్ విధానంలో శిక్షణ ఇస్తారు. శిక్షణలో 70 శాతం ప్రాక్టికల్, 30 శాతం థియరీకి ప్రాధాన్యం ఇస్తారు. ఎస్ఎస్‌సీ అర్హత కలిగిన వారికి నెలకు రూ.12,432, ఇంటర్మీడియట్ అర్హత కలిగిన వారికి రూ.12,632 చొప్పున మొదటి రోజు నుంచే స్టైపెండ్ అందజేస్తారు. మూడు నెలల శిక్షణ కాలంలో ఉచిత భోజనం, వసతి, యూనిఫాం, లెర్నింగ్ కిట్లు అందిస్తారు. అనంతరం కోర్సు వ్యవధిని బట్టి 15 లేదా 21 నెలల పాటు సబ్సిడీతో కూడిన భోజనం, హాస్టల్ సదుపాయాలు అందుబాటులో ఉంటాయి. బాలురు, బాలికలకు ప్రత్యేక హాస్టళ్లతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. శిక్షణలో భాగంగా ప్లంబింగ్, ఎలక్ట్రికల్ వంటి ట్రేడ్లలో శిక్షణ అందిస్తారు. రెండో దశలో 9 నెలల పాటు ఏఆర్ గ్రూప్ కంపెనీల్లో ఆన్‌ది జాబ్ ట్రైనింగ్ కల్పిస్తారు. మూడో దశలో విభాగంలో ఆన్‌ది జాబ్ శిక్షణకు అవకాశం ఉంటుంది. శిక్షణ కోసం ఆధునిక ఎలక్ట్రికల్, ప్లంబింగ్, అసెంబ్లీ ల్యాబ్‌లు, కంప్యూటర్ ల్యాబ్, డ్రాయింగ్ హాల్, సదుపాయాలతో కూడిన తరగతి గదులను ఏర్పాటు చేశారు. గ్రామీణ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలను పెంపొందించుకుని మెరుగైన ఉపాధి అవకాశాలను పొందాలని నిర్వాహకులు సూచిస్తున్నారు.

## వీఎంఆర్‌డీఏ ప్రజా దర్బార్‌కు 9 వినతులు

విశాఖపట్నం, ఆగస్ట్ 17, ప్రభాతవార్త




వీఎంఆర్డీఏ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌కు 9 వినతులు వచ్చాయి. సోమవారం వీఎంఆర్‌డీఏ కార్యాలయ సమావేశమందిరంలో జరిపిన ప్రజాదర్బార్‌లో వీఎంఆర్‌డీఏ కార్యదర్శి మురళీకృష్ణ, ఓఎస్‌డీ (ప్రాజెక్ట్స్) కృష్ణ నాయక్ తదితరులు పాల్గొని అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. ఆర్జీదారుల సమస్యలను స్వయంగా తెలుసుకుని, ఆయా వినతులను సంబంధిత అధికారులకు అందజేశారు. ఆయా ఆర్జీలను నిశితంగా పరిశీలించి, ఆయా సమస్యకు సత్వరమే పరిష్కారం చూపాలని ఆదేశించారు. గడువులోగా అర్జీదారులు ఇచ్చిన వినతులకు సంబంధించి శాఖాపరంగా తీసుకున్న చర్యలను తెలియజేయాలని సూచించారు. ప్రజాదర్బార్‌కు వచ్చిన వినతుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. సోమవారం జరిగిన ప్రజాదర్బార్‌కు మొత్తం 9 వినతులు రాగా, వాటిలో ప్లానింగ్ విభాగానికి చెందినవి 7, ఇంజనీరింగ్ విభాగానికి 1, ఇతర పరిపాలన విభాగానికి 1 చొప్పున వచ్చాయి. కార్యక్రమంలో ఏస్టేట్ అధికారి దయానిధి, ఇతర విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రలో చిరస్మరణీయం

విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త



బహుజన విప్లవ సింహం, బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్ర పుటల్లో ఆయన పేరు చిరస్మరణీయమని, బహుజనులలో జన్మించడం, గౌడ కులంలో పుట్టడం గౌడలు బహుజనులు గర్వించ దగ్గదని విశాఖపట్నం జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు మార్గాన రామారావు గౌడ్, కామన వెంకట సుబ్బారావు గౌడ్, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ గౌడ సంఘం పేర్కొన్నారు. సోమవారం జిల్లా గౌడ సంఘం కార్యాలయంలో బహుజన చక్రవర్తి సర్ధార్ పాపన్న గౌడ్ మహారాజ్ జయంతి సందర్భంగా గౌడ సంఘీయులు హాజరై విశాఖపట్నం సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ ఫోటోకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అగ్రకుల అహంకారాన్ని సుల్తానులను నిరంకుశ పాలను ఎదిరించడానికి బహుజన వీరులను ఏకం చేసారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జన సేన నాయకులు జెర్రిపోతుల ప్రసాద్ గౌడ్, దీవి నారాయణ రావు గౌడ్, ఏవిఎస్ఎన్ మూర్తి గౌడ్, దీవి సుందరావు గౌడ్, చలమోలు శ్రీనివాసరావు గౌడ్, అత్తిలి వెంకట రావు గౌడ్, పడమట చలపతి రావు గౌడ్ తదితర గౌడ సంఘీయులు, అధిక సంఖ్యలో గౌడ మహిళలు పాల్గొన్నారు.

## కళాభారతికి 40 వసంతాలు.. ఆరు రోజుల కళా వైభవం

విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త



విశాఖ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలోని కళాభారతి నాలుగు దశాబ్దాల కళా సేవలను పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 22 నుంచి 27 వరకు ఆరు రోజులపాటు అత్యున్నత స్థాయి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు అకాడమీ అధ్యక్షుడు మంతేనా సత్యనారాయణ రాజు, కార్యదర్శి డాక్టర్ రాంబాబు తెలిపారు. త్యాగరాజ స్వామి భక్తుడైన సుసర్ల సూర్య భగవత్ శంకర శాస్త్రి సంకల్పంతో విశాఖలో సాంస్కృతిక కేంద్రం ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో పలువురు ప్రముఖులు ట్రస్టుగా ఏర్పడి కళాభారతిని నిర్మించారని తెలిపారు. నాలుగు దశాబ్దాలుగా వేలాది సంగీత, నృత్య కచేరీలు, నాటకాలు, సాహిత్య కార్యక్రమాలు, హరికథలు, బుర్రకథలు, త్యాగరాజ ఉత్సవాలు, వాగ్గేయకారుల ఉత్సవాలకు కళాభారతి వేదికగా నిలిచిందన్నారు. దేశవ్యాప్తంగా ఖ్యాతి పొందిన భారతరత్న, పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీ, సంగీత కళానిధి పురస్కార గ్రహీతలతో పాటు పలువురు ప్రముఖ కళాకారులు కళాభారతి వేదికపై ప్రదర్శనలు ఇచ్చారని పేర్కొన్నారు. ఈ నెల 22న సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ పంతుల రమ గాత్ర కచేరీతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. 23న సంస్కార భారతి ఆధ్వర్యంలో 60 మంది కళాకారులతో "జయహో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్" చారిత్రాత్మక నాటకాన్ని ప్రదర్శించనున్నారు. 24న ఢిల్లీ, కాశ్మీర్, కలకత్తా నుంచి వచ్చే ప్రముఖ హిందుస్తానీ కళాకారులతో గాత్ర-సరోద్ జుగల్బంది, 25న చెన్నైకి చెందిన త్రిచూర్ బ్రదర్స్ గాత్ర కచేరీ నిర్వహించనున్నారు. 26న సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత విద్వాన్ మైసూర్ మంజునాథ్, ఆయన కుమారుడు విద్వాన్ సుమన్ మంజునాథ్‌ల వైలెన్ ద్వయం కచేరీ జరగనుంది. ఈ కార్యక్రమానికి వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. 27న సాయంత్రం 6.30 గంటలకు జరిగే ముగింపు కార్యక్రమంలో 84 ఏళ్ల ప్రముఖ భరతనాట్య కళాకారిణి, పద్మవిభూషణ్ పురస్కార గ్రహీత డాక్టర్ పద్మ సుబ్రహ్మణ్యంకు ప్రతిష్ఠాత్మక "నాట్య విద్యా భారతి" బిరుదును ప్రదానం చేయనున్నారు. ఒడిశా గవర్నర్ హెచ్.ఈ. డా.కే.హరిబాబు ముఖ్యఅతిథిగా హాజరై బిరుదును ప్రదానం చేయనున్నారు. పురస్కార గ్రహీతకు స్వర్ణకమలం, రూ.లక్ష నగదు బహుమతి, ప్రశంసాపత్రం, నూతన వస్త్రాలతో ఘనంగా సత్కరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతిరోజూ సాయంత్రం 6.30 గంటలకు కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, సంగీత ప్రియులు, కళాకారులు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ప్రతిరోజూ రాత్రి భోజన ప్రసాదం కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడిగా గర్లంక శివయ్య

(నక్కపల్లి, ప్రభాతవార్త)



మండలంలోని ఉద్దండపురం గ్రామానికి చెందిన గర్లంక శివయ్యను కిసాన్ మోర్చా నక్కపల్లి మండల అధ్యక్షుడిగా నియమించారు. తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సరగడం వరాహ వెంకట శంకర్రావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, బీజేపీ నక్కపల్లి మండల అధ్యక్షుడు పోల్నాటి నానాజీ, బీజేపీ రాష్ట్ర నాయకులు పాకాలపాటి రవిరాజుకు శివయ్య కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా శివయ్య మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కిసాన్ మోర్చా ద్వారా నిరంతరం కృషి చేస్తానన్నారు. మండలంలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు రైతులకు అందేలా అవగాహన కల్పిస్తానని తెలిపారు. ఉద్దండపురం గ్రామంతో పాటు నక్కపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి కిసాన్ మోర్చాను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేస్తానని శివయ్య పేర్కొన్నారు.

## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాలు..

**పేదలకు దుప్పట్లు పంపిణీ**

నక్కపల్లి, ప్రభాతవార్త



మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా మెగా ఫ్యాన్స్ ఉత్తరాంధ్ర నాయకులు మీగడ సత్యనారాయణమూర్తి నాయకత్వంలో మండలంలోని పలు కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా పేదలకు దుప్పట్లు అడ్డురోడ్డు సర్కిల్ సీఐ లడ్డు రామకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. కర్రీ వెంకట సత్యనారాయణ (కెవి), కొప్పిశెట్టి శ్రీను, దేవవరపు లోవరాజు, మండల చిరంజీవి ఫ్యాన్స్ నాయకులు కొల్లాటి దుర్గాప్రసాద్, టిడిపి నాయకులు అల్లాడ తాతారావు, బాలికల హైస్కూల్ చైర్మన్ పెద్దిరెడ్డి రమేష్, బండారు అయ్యప్ప, కొలనాటి నాగు తదితరులు ఉన్నారు.

## పద్మనాభంలో ఘనంగా మాజీ విడిఒ రంగాచార్యులు 90వ జన్మదిన వేడుకలు

పద్మనాభం, ఆగస్టు 17, ప్రభాతవార్త



మండలంలో పద్మనాభం గ్రామంలో ఉన్న కుంతీమాధవస్వామి కళ్యాణమండపంలో సోమవారం రాత్రి మాజీ విడిఒ కె.రాంగాచార్యుల 90వ జన్మదిన వేడుకలను గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు సుమారు రెండు వేల మందికి అన్నదానం చేసారు. అనంతరం రాంగాచార్యులు ప్రజల ఆనందోత్సవాల మధ్య కేక కట్ చేశారు. అనంతరం నాయకులు సన్యాసిరావు, మీసాల రమణ, నర్సింగ రావు, అవనాపు రమణలతో పాటు పలువురు రంగాచార్యలను ఘనంగా సన్మానించారు.

## గుడిలోవలో ఈ 19 నుంచి అఖిల భారతీయ సమన్వయ బైఠక్

**విజ్ఞాన విహార పాఠశాలలో మూడు రోజుల పాటు సమావేశాలు**

విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ప్రేరణతో వివిధ రంగాల్లో పని చేస్తున్న సంస్థల అఖిల భారతీయ సమన్వయ బైఠక్ ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు విశాఖపట్నం జిల్లాలోని గుడిలోవ గ్రామంలోని విజ్ఞాన విహార పాఠశాలలో నిర్వహించనున్నారు. ప్రతి సంవత్సరం సంప్రదాయంగా నిర్వహించే ఈ సమా వేశాలు ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్నాయి. ఈ మూడు రోజుల సమా వేశంలో ఆర్ఎస్ఎస్ ప్రేరణతో పనిచేస్తున్న 32 సంస్థలకు చెందిన అఖిల భారత స్థాయి ప్రముఖ బాధ్యులు పాల్గొననున్నారు. ఆయా సంస్థల అఖిల భారతీయ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సంఘటనా కార్యదర్శులు, ఎంపిక చేసిన ఇతర బాధ్యులు సమావేశాలకు హాజరుకానున్నారు. సామాజిక జీవితంలో ఆయా సంస్థలు చేపడుతున్న కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషి, ప్రజా జాగరణ, వ్యవస్థలో అవసరమైన సంస్కరణలు, మార్పుల కోసం చేపడుతున్న దీర్ఘకాలిక కార్యాచరణపై సమావేశంలో చర్చించనున్నారు. అలాగే సంస్థల మధ్య పరస్పర సమన్వయం, సహకారాన్ని మరింత బలోపేతం చేయడం, ప్రజా సంక్షేమం, విధానపరమైన అంశాలపై పరస్పర సంభాషణ వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ప్రస్తుత సామాజిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జనాభా అసమతుల్యత, మాదక ద్రవ్యాల నిర్మూలన, యువతలో జాగృతి, పంచ పరివర్తన కార్యాచరణ, అభివృద్ధిపై భారతీయ దృక్పథం తదితర అంశాలపై కూడా విస్తృతంగా చర్చించే అవకాశం ఉంది. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సరసంఘచాలక్ డా.మోహన్ జీ భాగవత్, మాననీయ సర్ కార్యవాహ దత్తాత్రేయ హోసబలే జీ, సహ సర్ కార్యవాహలు, అఖిల భారతీయ కార్య విభాగ ప్రముఖులు పాల్గొననున్నారు. అలాగే భారతీయ మజ్దూర్ సంఘ్, భారతీయ కిసాన్ సంఘ్, భారతీయ జనతా పార్టీ, విశ్వ హిందూ పరిషత్, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్, సక్షమ్, రాష్ట్ర సేవికా సమితి 32 సంస్థలకు చెందిన ప్రముఖ కార్యకర్తలు ఈ అఖిల భారతీయ సమన్వయ బైఠక్‌లో పాల్గొంటారని ఆర్ఎస్ఎస్ అఖిల భారతీయ ప్రచార ప్రముఖ్ సునీల్ ఆంబేకర్ తెలిపారు.

## జివిఎంసి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 79 వినతులు

**జీవీఎంసీ అదనపు కమిషనర్లు ఎస్.ఎస్.వర్మ, డి.వి. రమణమూర్తి**

విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జీవీఎంసీలో అన్ని విభాగాలకు కలిపి 79 వినతులు స్వీకరించామని జీవీఎంసీ అదనపు కమిష నర్లు ఎస్.ఎస్.వర్మ,డి.వి. రమణమూర్తి పేర్కొన్నారు. సోమ వారం వారు జివిఎంసి ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో జీవీఎంసీ కమి షనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు వారు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మాన్ని నిర్వహించారు. వారు వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాచేపడు తున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 79 అర్జీలు / ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఆయా సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని జివిఎంసి జోనల్ కమీషనర్లను, అధికారులను అదరపు కమిషనర్లు ఆదేశించారు. జాయింట్ డైరెక్టర్ (అమృత్) డి.విజయ భారతి, అదనపు కమిషనర్ పి.నల్లనయ్య, ప్రధాన ఇంజనీర్ పి.వి.వి.సత్యనారాయణ రాజు, డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, సీసీపీ ఏ.ప్రభాకరరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి నరేష్ కుమార్, ప్రాజెక్ట్ డైరెక్టర్ (యు సి డి) బి.వి.రమణ, ఎగ్జామినర్ ఆఫ్ ఎకౌంట్స్ సి.వాసుదేవ రెడ్డి, పర్యవేక్షక ఇంజనీర్లు, సిటీ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ కుమార్, యుసిడి పి.ఒ పి.ప్రసన్న వాణి, డిపిఒ లు జి.నాగార్జునరావు, శాంత కుమారి, డిసిపి లు, ఎసిపి లు, బయాలజిస్ట్ సాంబమూర్తి, స్టాటిస్టికల్ అధికారి పిడివి ప్రసాద్, డిడిహెచ్ వాసుకి, ఎకౌంట్స్ ఆఫీసర్ నారాయణ రావు అన్ని విభాగాల సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 3 నుంచి 20 వరకు విశాఖలో ఆర్మీ నియామక ర్యాలీ

**పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశాలు**

విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త



విశాఖపట్నంలో సెప్టెం బర్ 3 నుంచి 20వ తేదీ వరకు నిర్వ హించనున్న ఆర్మీ నియామక ర్యాలీకి అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. ఇందిరా ప్రియదర్శిని స్టేడి యంలో నిర్వహించనున్న ఈ నియామక ర్యాలీలో రాత పరీక్షలో అర్హత సాధించిన 10,355 మంది అభ్యర్థులు పాల్గొననున్న నేపథ్యంలో వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని సూచించారు.

ర్యాలీలో భాగంగా నిర్వహించే 1.6 కిలోమీటర్ల నైట్ రన్‌ను ఆర్.కె. బీచ్ రోడ్డులోని కాళీమాత ఆలయం వద్ద ప్రారంభించి, విక్టరీఎట్‌సీ వార్ మెమోరియల్ వద్ద ముగించేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. దీనిలో ప్రతి రోజూ 800 మంది పాల్గొంటారని, రన్‌లో విజేతలుగా నిలిచిన వారికి ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో మిగిలిన ప్రక్రియలు ఉంటాయని స్పష్టం చేశారు. ఇందిరా ప్రియదర్శిని స్టేడియం ప్రాంగణంలో ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్‌కు అవసరమైన ఏర్పాట్లు, లాంగ్ జంప్ పిట్, ఇతర మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలన్నారు. ఆర్మీ నియామక ర్యాలీ విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, నిర్దేశించిన అన్ని ఏర్పాట్లను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో కల్నల్ అమరేష్ సింగ్, డీఆర్వో ఎం.విశ్వేశ్వర నాయుడు, పోలీస్, జీవీఎంసీ, స్పోర్ట్స్, తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank | ప్రాంతీయ కార్యాలయం విశాఖపట్నం | బహిరంగ ప్రకటన

దిగువ పేర్కొన్న వ్యక్తులకు తెలియజేయునదేమనగా పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ, వారు తమ రుణ ఖాతాలకు సంబంధించిన బకాయి మొత్తమును చెల్లించడంలో విఫలమయ్యారు. కావున వారు తమ బకాయి మొత్తము మరియు ఇతర ఛార్జీలతో కలిపి చెల్లించి తనఖా ఉంచబడిన ఆభరణములను **తేది.15.09.2026 లోపు** విడిపించుకోవలసినదిగా కోరడమైనది. ఒకవేళ వారు అలా చేయని యెడల బ్యాంక్ నిబంధనల ప్రకారం ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా మరియు బ్యాంక్ యొక్క సంపూర్ణ విచక్షణ మేరకు సదరు ఆభరణములను ఋణగ్రహీత ఖర్చుతో బ్యాంక్ బహిరంగ వేలం ద్వారా విక్రయించబడును.

**సీతమ్మధార బ్రాంచ్ [5659]. ఫోన్: 83329 83031**

| క్రసం | లోన్ యొక్క తేది | లోన్ నెంబర్ | ఋణగ్రహీత పేరు మరియు చిరునామా | బకాయి (రూ) |
|---|---|---|---|---|
| 1. | 17.04.2025 | 164066079639 | యాగటి భాను ప్రసాద్, తండ్రి: యాగటి చంద్రశేఖర్ లేటు, రాజా వీధి, మెంటాడ మండలం, కొంపంగి, మెంటాడ. | రూ.56,759/- తేది.13.08.2026 నాటికి |

తేది: 18.08.2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



यूनियन बैंक యూనియన్ బ్యాంక్ | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రావికమతం బ్రాంచ్, డి నెం.1, మెయిన్ రోడ్డు, రావికమతం, అనకాపల్లి-531025, ఫోన్ : 08934-226688, ఇ-మెయిల్ : ubin0819182@unionbankofindia.bank

**బంగారు నగల వేలం ప్రకటన**

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారు మా బ్యాంకు సందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకున్నారు. రిజిష్టర్ పోస్ట్ ద్వారా ఋణగ్రహీతలకు పంపిన నోటీసు వారి తీసుకోని కారణంగా బ్యాంకు వారికి తిరిగి వచ్చినవి. **తేది. 29-08-2026 లోపు** వారు తమ బకాయిలను తిరిగి చెల్లించి తాకట్టు పెట్టిన బంగారు ఆభరణములను విడిపించుకొనవలసినదిగా కోరడమైనది. లేనిచో **తేది.31-08-2026, మ॥ 12.00 గం॥ల నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దిగువ తెలిపిన బ్రాంచ్** ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలము వేయగా వచ్చిన సొమ్ముతో సదరు అకౌంటు పూర్తిగా చెల్లుబాటు కాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయి వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారులు ఎవరైనా మరణించి యున్నచో వారి వారసులకు ఈ నోటీసు వర్తిస్తుంది. అప్పు నోటీసులు అందని వారికి మరియు నోటీసులను తిరస్కరించిన వారికి పత్రికా ముఖమున చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| క్ర.స | బ్రాంచ్ పేరు | ఋణగ్రహీత పేరు & చిరునామా | ఖాతా నెం. | లోన్ యొక్క తేది |
|---|---|---|---|---|
| 1 | రావికమతం ఫోన్: 7799396060 | యన్నంశెట్టి శేషుబాబు తండ్రి: సింహాచలం, మేడివాడ గ్రామం, రావికమతం, అనకాపల్లి-531 026. | 191816540010891 | 29-12-2025 |

నియమ నిబంధనలు: (1) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. (2) ఏ స్థితిలోనైనా వేలం రద్దు చేయుటకు గాని, నిలుపుదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 3) వేలంలో పాల్గొనే ప్రతి బిడ్డరు మొత్తము విలువలో కనీసం 25% లేదా రూ.5,000/- (అక్షరాల ఐదు వేల రూపాయలు మాత్రమే) బిడ్ ధరావత్తు చెల్లించవలెను.

తేది : 17-08-2026 సం/- బ్రాంచ్ మేనేజర్
స్థలం: విజయనగరం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# క్వాంటం కంప్యూటింగ్‌లో ఎపి విద్యార్థులకు 4 గోల్డ్, 14 సిల్వర్ మెడల్స్

విజేతలను అభినందించిన సిఎం చంద్రబాబు



**విజయవాడ, ఆగస్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** క్వాంటం కంప్యూటింగ్‌లో నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ టెక్నాలజీ ఎన్హాన్సుడ్ లెర్నింగ్ నిర్వహించిన పరీక్షలో ఎపి విద్యార్థులు గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించారు. ఐఐటీ, ఐఐఎస్సీలు సంయుక్తంగా చేపట్టిన ఎన్‌పిటిఇఎల్ ద్వారా క్వాంటం అల్గారిథమ్స్ అండ్ క్విస్కిట్‌లో ఎపికి చెందిన విద్యార్థుల నైపుణ్యం ప్రదర్శించారు. ఐఐటి మద్రాస్, ఐబిఎం సంస్థల నిపుణుల సారథ్యంలో 4 వారాల కోర్సులో ఎపి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపించారు.. దేశవ్యాప్తంగా దరఖాస్తు చేసి గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించిన వారిలో ఒక్క ఎపి నుంచే 50శాతం మంది ఉన్నారు. ఎన్‌పిటిఇఎల్ కోర్సుకు ఎపి నుంచే 1,04,220 దరఖాస్తులు దాఖలయ్యాయి. దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి 1,04,565 దరఖాస్తులు పంపారు. ఎపి నుంచి 19 వేల మంది పరీక్షకు హాజరైతే దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి 11 వేల మంది హాజరు అయ్యారు. ఈ పరీక్షలో ఒక్క ఎపి నుంచే 2839 మంది ఉత్తీర్ణత, దేశవ్యాప్తంగా ఇతర ప్రాంతాల నుంచి 2700 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో ఎపి విద్యార్థులకే 4 గోల్డ్ మెడల్స్, 14, సిల్వర్ మెడల్స్, దేశంలోని ఇతర ప్రాంతాల వారికి 4 గోల్డ్, 16 సిల్వర్ మెడల్స్. 14 సిల్వర్ మెడల్స్‌లో అత్యధికంగా 7 మెడల్స్ సాధించిన వారిలో ఆర్జీకేయూటీ నూజివీడు విద్యార్థులు ఉన్నారు. బీటెక్ విద్యార్థులు విశాఖకు చెందిన సీహెచ్ రామ సౌజన్య, విజయవాడకు చెందిన టి. సౌమ్య శ్రీ, పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన అనిల్ శ్రీనివాస్, రాజమహేంద్రవరానికి చెందిన యశ్వంత్‌లకు గోల్డ్ మెడల్స్ లభించాయి.

ఐఐటీ మద్రాస్, ఐబీఎం రీసెర్చ్ లు నిర్వహించిన క్వాంటం స్కిల్ కోర్సుకు ఏపీ నుంచి ఎక్కువ దరఖాస్తులు రావటంపై గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్ చేసారు. ఏపీలో 1 లక్ష మంది క్వాంటం నిపుణుల్ని తయారు చేయటమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు సీఎం పేర్కొన్నారు. ఈ పరీక్షలో గోల్డ్, సిల్వర్ మెడల్స్ విజేతలను కలిసి అభినందించడానికి సిద్ధంగా ఉన్నానంటూ గతంలో ట్వీట్ చేసిన ముఖ్యమంత్రి. ఐబీఎం, మైక్రోసాఫ్ట్, ఇంటెల్, టీసీఎస్, ఇన్ఫోసిస్, గూగుల్ లాంటి సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా క్వాంటం కంప్యూటింగ్ కోర్స్ మెడల్స్ సాధించిన వారిలో ఇప్పటికే ఆరుగురికి క్వాంటం కంప్యూటింగ్ సంస్థల్లో ఉద్యోగాలు. మేధా టవర్స్‌లోని క్వాంటం కంప్యూటింగ్ సంస్థలో ఉద్యోగాలు దక్కించుకున్న ముగ్గురు విద్యార్థులు ఉన్నారు. ఈ క్రమంలో సోమవారం వీరంతా సీఎం చంద్రబాబును ఏపీ సచివాలయం కలిసారు. వారిని సీఎం అభినందించారు.

## విద్యుత్ సమస్యలు త్వరితగతిన పరిష్కారం



**తిరుపతి, ఆగస్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం 'డయల్ యువర్ సిఎండి' కార్యక్రమానికి 57వినతులు అందాయి. 9 జిల్లాల నుండి 57మంది వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చినట్లు సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి తెలిపారు. వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరు, విద్యుత్ స్తంభాల మార్పు, వోల్టేజ్ సమస్యలు తదితర అంశాలపై ఈ కార్యక్రమం ద్వారా తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. వినియోగదారుల విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు వీలుగా అధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పి.అయూబ్ ఖాన్, కె.గురవయ్య, కె.రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు జె.రమణాదేవి, ఆర్.పద్మ, ఎం.మురళి కుమార్, ఎన్.శోభా వాలెంటీనా, సిహెచ్ రామచంద్ర రావు, కె.సంపత్ కుమార్, జనరల్ మేనేజర్లు సుబ్బారావు, శ్రీకాంత్, చక్రపాణి, జగదీష్, హేమలత, లత, పిఆర్ఒ మధుసూదన పాల్గొన్నారు.

## భూమన అవినీతి చరిత్ర పై గ్రంధం రాయొచ్చు



**తిరుపతి, ఆగస్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌లను నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్న భూమన కరుణాకర్‌రెడ్డి ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలని టిడిపి తిరుపతి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జెబి శ్రీనివాస్ హెచ్చరించారు. భూమన మొదటిసారి టిటిడి ఛైర్మన్ అయినప్పుడు వైకుంఠం క్యూ కంప్లెక్స్‌లో భక్తుల కోసం ఏర్పాటు చేసిన ప్లాస్మా టివిలను సైతం దొంగతనం చేసిన చరిత్ర అని ఆరోపించారు. గంజాయి, గుట్కా, టిడిఆర్ బాండ్లు, ఇలా చెప్పుకుంటే పోతే భూమన అవినీతి చరిత్ర గురించి ఓ గ్రంధం రాయొచ్చని, ఓ సినిమా తీయవచ్చని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# సరిహద్దులు లేని వ్యవసాయ సాంకేతికతపై అంతర్జాతీయ సదస్సు



**తిరుపతి, ఆగస్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో 'సరిహద్దులు లేని వ్యవసాయ సాంకేతికతపై అంతర్జాతీయ విద్యార్థి మొబిలిటీ కార్యక్రమం జరిగింది. ఎస్పీఎంవీవీ అంతర్జాతీయ సంబంధాల కేంద్రం హోమ్ సైన్స్ విభాగం, మలేషియాలోని యూనివర్సిటీ మలేషియా తెరెంగానూ సంయుక్తంగా నిర్వహించాయి. అంతర్జాతీయ విద్యా సహకారాన్ని ప్రోత్సహించడం, విద్యార్థుల మొబిలిటీ కార్యక్రమాలకు అవకాశాలు కల్పించడం, జ్ఞాన మార్పిడి వ్యవసాయ రంగంలో అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశాలు. ఆచార్య ఎన్.రజని, హోమ్ సైన్స్ విభాగాధిపతి కార్యక్రమ సమన్వయ కర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యూనివర్సిటీ మలేషియా తెరెంగానూకు చెందిన 19మంది విద్యార్థులు వర్సిటీలో పాల్గొంటున్నారని ఆమె తెలిపారు. అంతర్జాతీయ విద్యా అనుభవం, పరస్పర సహకారంతో కూడిన అభ్యసనం విద్యార్థుల జ్ఞానాన్ని విస్తరించడంతో పాటు వ్యవసాయం అనుబంధ రంగాల్లో అభివృద్ధి చెందుతున్న అంశాలపై అవగాహన పెంపొందించడానికి ఎంతో దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య సి.వాణి, ఆచార్య పి. విజయలక్ష్మి ., ఆచార్యులు పాల్గొన్నారు.

# జననం.. మరణం మధ్యలో ఓ ధ్రువపత్రం

**• సర్టిఫికెట్లకు వేలల్లో వసూళ్లు • అవగాహన లేకపోవడమే కారణం**

**ఒంగోలు, ఆగస్టు 17 ప్రభాతవార్త:** ఒంగోలు నగరానికి చెందిన ఒక వ్యక్తి మృతి చెందగా మధ్యవర్తి ద్వారా రూ.5వేలు చెల్లించి మరణ ధ్రువీకరణ పత్రం తీసుకున్నారు. కాలనీకి చెందిన మరో వ్యక్తి బంధువు కుమారుడి జనన ధ్రువీకరణ పత్రంలో తప్పులు సరిచేసేందుకు సిబ్బంది వేయి రూపాయలు డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఏ పని జరగాలన్నా జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరి. పథకాలు, బీమా, విదేశీ ప్రయాణాలు ఇతర దరఖాస్తులకు విధిగా జతచేయాల్సి ఉంటుంది. ఇంట్లో సభ్యులు మరణిస్తే వారి పేరిట లబ్ధి కలగాలంటే డెత్ సర్టిఫికెట్ కూడా ఉండాలి. ఇలా ప్రజల అవసరాలను ఆసరాగా తీసుకుని కొందరు అధికారులు, సిబ్బంది నిలువునా దోచేస్తున్నారు. అవగాహన లేకపోవడంతో దళారులను ఆశ్రయిస్తూ వినియోగదారులు నష్టపోతున్నారు. ఒంగోలు నగరపాలకలో ఈతంతు యధేచ్ఛగా సాగుతుంది. జిల్లాలో అత్యధికంగా నగరంలో బర్త్ సర్టిఫికెట్‌లు 300లకు పైగా, మరణ ధ్రువీకరణ పత్రాలు 150 నుంచి 200ల వరకు జారీ చేస్తున్నారు. వీరిలో 70శాతం మంది మధ్యవర్తుల ద్వారానే వెళ్తున్నారు. మారిన నిబంధనలు, ఫీజులు గడువు, ఫారాలు పొందడం నింపడంపై అవగాహన లేక వినియోగదారులు భారీగా నగదు చెల్లిస్తున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చాయి. బిడ్డ పుట్టిన 21 రోజుల్లోపు నగరపాలికకు సమాచారం ఇవ్వాలి. ఆ గడువు దాటితే రూ.25లు చలానా కట్టాలి. ఏడాది లోపు అయితే రూ.250లు చలానాలను జిల్లా రిజిస్ట్రర్ గణాంకాల పేరిట ఇవ్వాలి. 12 నెలల లోపు శిశువుకు పేరు పెడితే ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. 12 నెలల తరువాత 15ఏళ్ల లోపు అయితే రూ.250 కట్టాలి. రికార్డులు వెతకడానికి, సింగిల్ ఎంట్రీ ఫీజు కింద అదనంగా రూ.50లు తీసుకుంటారు. అదనపు సంవత్సరాలకు ఏడాదికి రూ.25లు చొప్పున కట్టాలి. అదనపు ధ్రువపత్రానికి రూ.50 చెల్లించాలి. ఆలస్యమైతే ఆర్డీవోతో పొందేందుకు రూ.500లతో నోటరీ చేయించాలి. జనన మరణ ధ్రువీకరణ పత్రాలు సకాలంలో పొందకుంటే ఆర్డీవో స్థాయి అధికారి ద్వారా నాన్‌అవెలబులిటి పత్రం పొందాలి. ఈ మేరకు పాత రికార్డులు వెతకడానికి, పాఠశాలలో ఉన్నట్లు పేరు వచ్చేలా చేసేందుకు అదనపు కాపీల కోసం ఇలా పలు రకాల పనులపై ప్రజలు సచివాలయాలు, నగర పాలక సంస్థ కార్యాలయాన్ని ఆశ్రయిస్తున్నారు. వారికి సరైన సమాచారం ఇచ్చేవారు ఉండటం లేదు. కొందరు బయట వ్యక్తులు తిష్ట వేసి పలువురు సిబ్బంది సహకారంతో నగదు అడుగుతున్నారు. ఒక వేళ నేరుగా పద్దతి ప్రకారం వెళ్తే తిరస్కరిస్తున్నట్లు తెలుస్తోంది. నగదు డిమాండ్ చేస్తే ఫిర్యాదు చేయాలని, 21 రోజుల లోపు రిజిస్ట్రేషన్ చేసుకుంటే ఇబ్బంది ఉండదని, ప్రజారోగ్య అధికారి, నగర పాలక సంస్థ అధికారులు చెప్తున్నారు. ఇవి వారు చెప్పిన మాటలకు, ఇక్కడ జరుగుతున్న దానికి పొంతన లేదని నగర వాసులు వాపోతున్నారు.



## అమెరికా నుంచి స్వగ్రామానికి దిలీప్ మృతదేహం

**చిట్వేలి(తిరుపతి జిల్లా), ఆగస్టు 17 ప్రభాతవార్త:** 'దేవుడా మేము ఏమి పాపం చేసాము. మా కన్న కొడుకుని దూరం చేశావ్వ అంటూ బుంగటావుల దిలీప్ కుమార్ తల్లిదండ్రుల శ్రీహరి, చామండి, కుటుంబ సభ్యుల కన్నీటి ఆర్తనాదాలు తిరుపతి జిల్లా చిట్వేలి మండల పరిధిలోని జట్టువారిపల్లి గ్రామాన్ని నిర్ఘాంత పరిచాయి. '27 సంవత్సరాలకే నీకు నూరేళ్లు నిండాయా తండ్రి' అంటూ కుటుంబీకులు, బంధువులు, స్థానికులు బోరున విలపించారు. ఆగస్టు 7న అమెరికా కెంట్ నగరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో దిలీప్ కుమార్ మరణించగా పది రోజుల నుంచి తన కుమారుడి మరణ వార్తతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పడ్డ ఆవేదన, రోదన నివారించడం ఎవరితరం కాలేదు. మృతదేహం కోసం బరువైన గుండెతో ఎదురుచూశారు. కాగా దిలీప్ కుమార్ మృతదేహం అమెరికా నుంచి సోమవారం మద్రాసుకు చేరుకుంది. స్వగ్రామం జట్టువారిపల్లెలో సోమవారం ఉదయం అంత్యక్రియలు కుటుంబ సభ్యులు నిర్వహించారు. నాయకులు, బంధువులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## కరుణాకర్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి



**తిరుపతి(హెల్త్), ఆగస్టు 17 ప్రభాతవార్త:** సమాజంలో వారు చేసే పని వృత్తులను బట్టి కులాలు ఏర్పడ్డాయని, పెత్తందారీ పోకడలతో ఉండే కులాలు గ్రామాలలో బడుగు బలహీన వర్గాలను హీనంగా చూస్తున్నారని, బడుగు బలహీన వర్గాల నుండి చదువుకొని ఉన్నత స్థాయిలో ఉంటే జీర్ణించుకోలేవా? కరుణాకర్ రెడ్డి అని రాష్ట్ర నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇనుకొండ సుబ్రహ్మణ్యం అన్నారు. సోమవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లా ప్రథమ పౌరుడు అయిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్‌ను డాకు మంగల్ సింగ్‌తో పోల్చడం సిగ్గుచేటని, డాకు అనే పదం కలెక్టర్ కన్నా మీకే బాగా సెట్ అవుతుందన్నారు. ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తిరుపతి నగర నాయి బ్రాహ్మణ ప్రధాన కార్యదర్శి దాము, కోశాధికారి ఉప్పలపాటి శివయ్య, కలికిరి ముని ప్రతాప్, రెడ్డప్ప, రూపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం



## గరుడ పంచమిన గరుడసేవ

**తిరుమల, ఆగస్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో గరుడపంచమి పర్వదినాన సోమవారం రాత్రి గరుడ సేవ అత్యంత వైభవంగా జరిగింది. ఈ పవిత్ర వేడుకలో శ్రీవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. సర్వాంగ సుందరంగా ముస్తాబైన మలయప్పస్వామి గరుడ వాహనంపై కొలువుదీరారు. భక్తకోటికి దివ్య దర్శనం ఇచ్చారు. దివ్యాభరణాలు ధరించిన మలయప్పస్వామి జగన్మోహన రూపంలో గరుడ వాహనంపై అధిష్ఠించి ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. 108 వైష్ణవ దివ్య దేశాలలో గరుడ వాహన సేవకు ఎంతో పవిత్రమైన స్థానం ఉంది. శ్రీమహావిష్ణువు పరమ భక్తుడు, వాహనమైన గరుడుడు వేద స్వరూపానికి, ఆధ్యాత్మిక జ్ఞానానికి వైరాగ్యానికి ప్రతీక. తనను సంపూర్ణ విశ్వాసంతో శరణు కోరిన భక్తులకు భగవంతుడు అందించే అపారమైన అనుగ్రహానికి ఈ సేవ నిదర్శనమని పండితులు చెబుతుంటారు. ఈ వాహనసేవలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

## 30 నుండి కారీరిష్టి యాగం పర్జన్యశాంతి హోమం

**తిరుమల, ఆగస్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలని సకాలంలో వర్షాలు కురవాలని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ ఈనెల 30 నుండి సెప్టెంబర్ 3వ తేదీ వరకు కారీరిష్టి యాగం, వరుణజపం, పర్జన్యశాంతి హోమాలను టిటిడి నిర్వహించనుంది. తిరుమల ధర్మగిరి వేద విజ్ఞాన పీఠంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తారు. 32 మంది వేద, శ్రౌత, స్మార్థపండితులు యాగ కార్యక్రమాల్లో పాల్గొంటారు. సెప్టెంబర్ 3న మహాపూర్ణాహుతి నిర్వహిస్తారు. ధర్మగిరి వేద విజ్ఞాన పీఠం ప్రిన్సిపాల్ కుప్పా శివసుబ్రహ్మణ్య అవధాని ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## పుష్కరిణిలో అదనపు గ్రిల్స్ ఏర్పాటు

**• మరమ్మతు పనుల తనిఖీల్లో అదనపు ఇఒ చౌదరి**

**తిరుమల, ఆగస్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవారి పుష్కరిణీలో భక్తులకు అసౌకర్యం కలగకుండా, ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టంగా గ్రిల్స్ ఏర్పాటు చేయాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధికారులకు సూచించారు. అదేవిధంగా పుష్కరిణీ లోతు తెలిసేలా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని చెప్పారు. సోమవారం మధ్యాహ్నం తిరుమలలో జరుగుతున్న స్వామివారి పుష్కరిణి మరమ్మతు పనులను అదనపు ఇఒ తనిఖీ చేశారు. సెప్టెంబర్ 15 నుండి 23వ తేది వరకు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో శ్రీవారి పుష్కరిణీ మరమ్మతు పనులు జరుగుతున్న విషయం విదితమే. ఈ సందర్భంగా అదనపు ఇఒ వెంకయ్య చౌదరి స్వయంగా పుష్కరిణీని తనిఖీ చేశారు. పలు అంశాలపై సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో ఎస్ఇ వేణుగోపాల్, డిప్యూటీ ఇఒ భాస్కర్, ఇఇలుసుధాకర్, శ్రీనివాసరావు, డిఇ చంద్ర శేఖర్, విఎస్ఒ సురేంద్ర ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కులమత భేదాలకు అతీతంగా అందరికీ భగవంతుని సేవాభాగ్యం

**• రామానుజాచార్యుల సంకల్పంతోనే అమలు • మఠాధిపతులు, పీఠాధిపతులు**



**తిరుమల, ఆగస్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** కులమత భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ భగవంతుని సేవలో భాగస్వామ్యం కల్పించిన మహోన్నత ఆచార్యులు రామానుజాచార్యులని పీఠాధిపతులు, మఠాధిపతులు పేర్కొన్నారు. కలియుగవైకుంఠం తిరుమలలో నాలుగు మాడ వీధులను ఏర్పాటు చేసి, శ్రీవారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన వ్యవస్థను బలోపేతం చేశారని ఈ సందర్భంగా తెలిపారు. తిరుమలేశుని ఆలయంలో జరిగే నిత్య కైంకర్యాలకు రామానుజాచార్యుల విధానాలే పునాది అని అన్నారు. తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో టిటిడి ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో "శ్రీవైష్ణవ ఆచార్యుల ఆధ్యాత్మిక సేవలు" అనే అంశంపై జాతీయ సదస్సు సోమవారం ప్రారంభమైంది. మూడు రోజుల పాటు ఈ సదస్సు కొనసాగనుంది. తిరుమల పెద్ద జీయర్ స్వామి జ్యోతి ప్రజ్వలన చేసి అనుగ్రహభాషణం చేశారు. తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయంలో భగవద్ రామానుజాచార్యులు నిర్దేశించిన కైంకర్య విధానాలు నేటికీ సక్రమంగా కొనసాగుతున్నాయని తెలిపారు. తిరుమల శ్రీవారి ఆలయంలోని నిత్య కైంకర్యాలతో పాటు గోవిందరాజస్వామివారి ఆలయం, ఇతర దివ్యదేశాల్లో రామానుజాచార్యులు ఏర్పాటు చేసిన కైంకర్య వ్యవస్థ నేటికీ కొనసాగుతోందని పేర్కొన్నారు. చిన్నజీయర్ స్వామి అనుగ్రహ భాషణం చేస్తూ, రామానుజాచార్యులు సాక్షాత్తు ఆదిశేషుని అవతారమని, శ్రీవారికి నిత్య కైంకర్యాలను వ్యవస్థీకృతం చేసిన మహనీయుడని తెలిపారు. శ్రీవారికి శుక్రవారం అభిషేకాన్ని ప్రవేశపెట్టడంతోపాటు శంఖచక్రాల ప్రతిష్ఠను నిర్వహించారని చెప్పారు. తిరుమలలో నిర్వహించే ప్రతి సేవలో ఆళ్వార్ల పాశురాలు ఉండేలా ప్రత్యేక విధానాన్ని అమలు చేశారని తెలిపారు. రామానుజాచార్యుల మేనమామ తిరుమల నంబి శ్రీవారికి నిత్య కైంకర్యాలు నిర్వహించగా, అనంతాళ్వారు పుష్ప కైంకర్యంలో విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. ఆళ్వార్లు, ఆచార్యులు అందించిన సేవలు శ్రీవారి కైంకర్య సంప్రదాయ పరిరక్షణకు ఎంతో దోహదపడ్డాయన్నారు. ఆళ్వార్ ప్రాజెక్టు విశ్రాంత ప్రత్యేకాధికారి డాక్టర్ మాడభూషి వరదరాజన్ మాట్లాడుతూ ఆచార్య పుండరీకాక్షులు శ్రీమన్నాథమునుల శిష్యపరంపరలో ప్రముఖులని తెలిపారు. ఆళ్వారుల నాలాయిర దివ్యప్రబంధ పారాయణాన్ని దేవాలయాల్లో వ్యవస్థీకృతంగా నిర్వహించే సంప్రదాయాన్ని వైష్ణవ దివ్యదేశాల్లో విస్తరించారని చెప్పారు. పుండరీకాక్షులు నెలకొల్పిన ఈ పారాయణ సంప్రదాయం నేటికీ కొనసాగుతోందని, వారి ఆధ్యాత్మిక సేవలు శ్రీవైష్ణవ సంప్రదాయ పరిరక్షణకు మార్గదర్శకంగా నిలిచాయని తెలిపారు. భగవద్ రామానుజులు, శ్రీ గోవింద భట్టర్ (ఎంబార్) తిరుప్పుట్కుళి గురుకులంలో సహాధ్యాయులుగా విద్యాభ్యాసం చేశారని తెలిపారు. దాశరథి (ముదళియాండాన్) శ్రీరంగం దేవస్థాన నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ శ్రీవైష్ణవ సంప్రదాయ పరిరక్షణకు విశేష సేవలందించారని వివరించారు. హైదరాబాద్‌కు చెందిన పరాకాలన్ స్వామి నాథముని- పుండరీకాక్షుల ఆధ్యాత్మిక సేవలు" అనే అంశంపై ప్రసంగించారు. ఆళ్వార్ల నాలుగు వేల పాశురాలను సేకరించి "నాలాయిర దివ్యప్రబంధం"గా క్రోడీకరించి భక్తి సాహిత్యానికి విశిష్ట సేవలందించారని చెప్పారు. రాఘవన్ స్వామి, తిరువల్లిక్కేని శ్రీనివాసన్ స్వామి, చెన్నైకి చెందిన రంగరాజన్, మాధవన్ స్వామి వైష్ణవ ఆచార్యుల ఆధ్యాత్మిక సేవలు, శ్రీవారి కైంకర్య సంప్రదా యాలు, విశిష్టాద్వైత తత్వం, ఆళ్వార్ల పాశురాల ప్రాధాన్యంపై ప్రసంగిం చారు. పలువురు పండితులు పరిశోధనా పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ప్రత్యేకాధికారి తిరుమళిశై ఆళ్వార్, పండితులు, పరిశోధకులు పాల్గొన్నారు.



మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వేదాశ్వీరచనం చేస్తున్న వేదపండితులు, అర్చకులు, చిత్రంలో ఆలయ ఇఒ వికె శీనానాయక్

## వేగంగా దుర్గమ్మ ఆలయ అభివృద్ధి పనులు

**• దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 17 ప్రభాతవార్త:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సోమవారం ఉదయం విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం కార్యనిర్వహణాధికారి వికె శీనానాయక్ మర్యాదపూర్వకంగా కలిసి ఆలయం అభివృద్ధి పనులు వివరించారు. దేవస్థానం స్థానాచార్య శివప్రసాద్ శర్మ, వేద పండితులు, అర్చకులు మంత్రి'కి శ్రీ అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలు అందజేసి ఆశీస్సులు అందించారు. భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని, సామాన్య భక్తునికి జగన్మాత శ్రీ కనకదుర్గ అమ్మవారి సత్వర దర్శనం అయ్యేలా చూడాలని, ప్రణాళికాబద్ధంగా దసరా ఏర్పాట్లు ఉండాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశించినట్లు ఇఒ శీనా నాయక్ తెలిపారు.

## తిరుమలలో మళ్లీ రీల్స్ వివాదం

**• దేవుని పేరుతో చేయడంతో విమర్శలు**

**తిరుమల, ఆగస్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల పుణ్యక్షేత్రంలో సోమవారం మళ్ళీ ఓ జంట రీల్స్‌చేయడం వివాదంగా మారింది. దేవుని పేరుతో ఇద్దరూ సర్వదర్శనం క్యూలైన్ వద్ద, రాంభగీచా విశ్రాంతి గృహాల ముందు ఇలా చేయడంతో భక్తులు విమర్శలు గుప్పిస్తున్నారు. తిరుమల కొండపై రీల్స్, వీడియోల నిబంధనల ఉల్లంఘనపై పలుమార్లు తీవ్ర ఆందోళన వ్యక్తమైన విషయం విదితమే. సామాజిక మాధ్యమాల కోసం రీల్స్ చేయడం, కేక్ కటింగ్స్ నిబంధనలకు విరుద్ధంగా వీడియోలు తీయడంపై భక్తుల నుంచి వ్యతిరేకత వచ్చింది. దీనిపై టిటిడి కూడా చట్టపరంగా చర్యలు తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో మరోసారి తిరుమలలో సోమవారం ఓ జంట దేవుని పేరుతో రీల్స్ చేయడం సంచలనంగా మారింది. శ్రీవారి దర్శనార్థం వెళ్తున్న సమయంలో సర్వ దర్శనం క్యూలైన్ వద్ద రీల్స్ చేసిన ఆ కుటుంబాన్ని నెటిజెన్లు విమర్శిస్తున్నారు. కొంతమంది పబ్లిసిటీ కోసం కావాలనే వార్తల్లోకి ఎక్కడానికి రీల్స్ చేస్తున్నారని మండిపడ్డారు. దీనిపై టిటిడి విజిలెన్స్, తిరుమల పోలీసులు ఆరా తీస్తున్నారు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించేలా రీల్స్, షార్ట్స్ చేసే వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని టిటిడి మరోమారు స్పష్టం చేసింది.



## నడకమార్గంలో ధూమపానం నిందితుడు అరెస్ట్

**తిరుమల, ఆగస్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** అలిపిరి తిరుమల నడక మార్గంలో బీడీ తాగుతూ సామాజిక మాధ్యమంలో కనిపించిన వ్యక్తిని పోలీసులు గుర్తించారు. తెలంగాణ నల్గొండ జిల్లా దామరచర్ల మండలం నడిగడ్డ గ్రామానికి చెందిన పొదిలా నాగరాజు (29)గా తేల్చారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని చట్టపరమైన చర్యలు చేపట్టారు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించే చర్యలను ఉపేక్షి ంచేది లేదని పోలీసులు తెలిపారు. నిబంధనల ఉల్లంఘనతో పాటు పవిత్ర క్షేత్రానికి వచ్చే భక్తుల మనోభావాలను దెబ్బతీసే చర్యగా పోలీసులు పేర్కొన్నారు.

## తిరుమలలో గదుల దళారీ ముఠా గుట్టురట్టు

**తిరుమల, ఆగస్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో సిఆర్ఒ కార్యాలయం వద్ద నకిలీ గుర్తింపు పత్రాలతో వేరొకరి పేర్లతో గదులు పొంది వాటిని అధిక ధరలకు భక్తులకు విక్రయిస్తున్న దళారీ ముఠా ప్రయత్నాన్ని టిటిడి విజిలెన్స్ విభాగం భగ్నం చేసింది. ఈనెల 16న అప్పటికే ఒక గది పొందిన వ్యక్తి మరో గుర్తింపుతో తిరిగి గది కోసం క్యూలో నిలబడటాన్ని సిఆర్ఒ కార్యాలయం సిబ్బంది గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతడిని కేరళ మలప్పురం జిల్లాకు చెందిన ఆషిక్ అలీ పి.ఎం. (32)గా గుర్తించారు. అతని వద్ద రెండు నకిలీ ఆధార్ కార్డులు, గది రిజిస్ట్రేషన్ స్లిప్, రూ.800లు నగదు, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. రంజిత్ అనే దళారి ఒక్కో గదికి రూ.వెయ్యి లెక్కన ఇస్తామని తనను నియమించుకున్నట్లు ఆషిక్ విచారణలో వెల్లడించాడు. నకిలీ గుర్తింపు పత్రాలతో గదులు పొందడం, వాటిని దళారికి అప్పగించడం తన పని అని, ఆ గదులను భక్తులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారని తెలిపాడు. ముఠాలోని ఇతర సభ్యులపై విచారణ కొనసాగుతోంది. విజిలెన్స్ విభాగం ఫిర్యాదు మేరకు తిరుమల2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఈ ఘటనపై నమోదు చేశారు. నకిలీ ఆధార్ కార్డుల ప్రామాణికతను నిర్ధారించడంతో పాటు, సాంకేతిక ఆధారంగా ముఠా వ్యవహారాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అనుమానాస్పద కదలికలు కనిపించినా వెంటనే టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ కంట్రోల్ రూమ్ నెం 98668 98630 గానీ కాల్ సెంటర్ నెం 155257కు సమాచారం ఇవ్వాలని భక్తులను కోరారు.

# ఆదర్శ పాఠశాలలో అతిథి ఉపాధ్యాయుల నియామకాలకు దరఖాస్తులు



**దత్తిరాజేరు, ఆగస్టు 17, ప్రభాతవార్త :**

మండలంలోని షికార్ గంజి ఏ.పీ ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న పీజీటీ అర్థశాస్త్రం టీజీటీ గణితం అతిథి ఉపాధ్యాయ గెస్ట్ ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి సంబంధించి దరఖాస్తులను ఈనెల 19వ తేదీ బుధవారం సాయంత్రం వరకు అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ ఎంఈశ్వరరావు పత్రికా ప్రకటనలో తెలిపారు పిజిటి అర్థశాస్త్రం సంబంధిత సబ్జెక్టులలో పిజి ఎకనామిక్స్ మరియు బిఈడి పూర్తి చేసి ఉండాలి టీజీటీ గణితం బిఎస్సి మరియు బిఈడి మ్యాథ్స్ అర్హత కలిగి ఉండాలి దరఖాస్తు విధానము అర్హత కలిగిన అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు జిరాక్స్ ప్రతులను 19వ తేదీ బుధవారం సాయంత్రంలోగా పాఠశాలలో స్వయంగా అందజేయాల్సి ఉంటుంది ఎంపిక విధానం ధ్రువపత్రాల పరిశీలన అనంతరం సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో డెమో, ఇంటర్వ్యూ నిర్వహించి ప్రతిప ఆధారంగా ప్రతిభ ఆధారంగా ఎంపిక చేపడుతారు. ఎంపికైన అభ్యర్థులు వెంటనే వెంటనే విధుల్లో చేరాల్సి ఉంటుంది వేతనం నెలకు 12 వేల రూపాయలు చెల్లించబడుతుంది పూర్తి వివరాలకు పాఠశాల పనివేళల్లో ప్రత్యక్షంగా సంప్రదించగలరని ప్రిన్సిపాల్ తెలిపారు.

# శ్రామికులందరికీ పని కల్పిస్తున్నాం : ఏపీవో



**శృంగవరపుకోట,ఆగస్టు17,ప్రభాతవార్త**

అడిగిన వారందరికీ ఉపాధి పథకంలో పనులు కల్పిస్తున్నామని ఏపీఓ రమ్య తెలిపారు.ఎల్ నినో ప్రభా వంతో వర్షాలు అంతంతమాత్రంగా ఉండడంతో ప్రభుత్వం వీబీ జీరామ్ జీ పథకం కొనసాగించాలని నిర్ణయం తీసుకోవడంతో మళ్ళీ పనులు కొనసాగుతున్నాయని ఆమె తెలిపారు. మండలం మొత్తం మీద ప్రస్తు తం 41చెరువుల్లో పనులు జరుగుతున్నాయన్నారు.2,200 మంది శ్రామికులు పనిచేస్తున్నారని తెలిపారు.పని కావాలని దరఖాస్తు చేసుకున్న అందరికీ వెంటనే పనులు కల్పిస్తున్నామని ఏపీఓ రమ్య తెలిపారు.

# ఆర్ఎస్ఎల్ బ్యాడ్మింటన్ ప్రథమ వార్షికోత్సవం

**బొబ్బిలి, ఆగస్టు 17, ప్రభాతవార్త:**



ఆర్.ఎస్.ఎల్ బ్యాడ్మింటన్ జోన్ ఇండోర్ స్టేడియం బొబ్బిలి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఆగస్టు 15,16 తేదీల్లో బ్యాడ్మింటన్ (ప్రథమ వార్షికోత్సవం) షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించడమైనది ఈ టోర్నమెంట్ను బొబ్బిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ నారాయణరావు ప్రారంభించారు. ఈ పోటీల్లో ఏ క్యాటగిరిలో 14 టీములు బి కేటగిరిలో 48 టీంలు పాల్గొన్నాయి. ఏ కేటగిరిలో విజేతలుగా బలిజిపేట కు చెందిన శివ అండ్ నవీన్ , బాడంగి చెందిన సాయి ధర్మ తేజ రన్నప్పుగా నిలిచారు మూడో స్థానాన్ని సాలూరు కి చెందిన హరి జోష్వా సంపాదించారు .కేటగిరి బి విభాగంలో పాచిపెంటకు చెందిన ... విజేతలుగా నిలిచారు ద్వితీయ స్థానాన్ని గంట సత్యనారాయణ పూడి సింహాచలం పొందారు మూడో స్థానాన్ని సాధించారు. ప్రథమ స్థానం పొందిన వారికి ?6000 రూపాయలు నగదు బహుమతి మరియు మెమొంటోని, ద్వితీయ స్థానం పొందిన వారికి 3000 రూపాయలు నగదు మెమొంటో ,తృతీయ స్థానం పొందిన వారికి మెమొంటోళ్లను ముఖ్య అతిథిగా విచ్చేసిన సుంకర సాయి రమేష్, అభ్యుదయ విద్యా సంస్థ ప్రతినిధి ఐతీ.శారద మేడం, నల్ల వెంకట నాయుడు ,ఏడి శ్రీనివాసరావు మొదలగు వారి చేతుల మీదుగా అందజేశారు మొత్తం కార్యక్రమం అంతా బ్యాడ్మింటన్ జోన్ ప్రతినిధులు లోకేష్ ,శ్యామ్, రమేష్, శ్రీను ఆధ్వర్యంలో చక్కగా నిర్వహించారు.

# మహిళల భద్రతే పోలీసుల లక్ష్యం : ఎస్ఐ జ్ఞాన ప్రసాద్



**రామభద్రపురం,ఆగస్టు 17,ప్రభాత వార్త:**

ఎనుబరువు గ్రామంలో ఎస్ఐ జ్ఞాన ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామసభ నిర్వహించి గ్రామస్తులకు చట్టాలపై సమగ్ర అవగాహన కల్పించారు. డ్రగ్స్, గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, ఇతర అసాంఘిక కార్యకలాపాలు సమాజాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయని పేర్కొంటూ వాటి నిర్మూలనకు ప్రజల సహకారం అత్యంత అవసరమని వివరించారు.మహిళలపై వేధింపులు, అసభ్య ప్రవర్తన, ఈవ్‌టీజింగ్, గృహహింస వంటి నేరాలకు పాల్పడితే కఠిన చట్టాల ప్రకారం రాజీ లేకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళల రక్షణ కోసం అందుబాటులో ఉన్న భద్రతా యాప్‌ల వినియోగంపై అవగాహన కల్పించి, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. గ్రామంలో ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు, గంజాయి విక్రయాలు, మాదకద్రవ్యాల రవాణా లేదా ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని, ప్రజల సహకారంతోనే నేరరహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పోలీసులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతిచెందిన టెన్త్ విద్యార్థికి 5 లక్షల నష్టపరిహారం

## స్కూల్ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి సంధ్యారాణి

**సాలూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త :**



సాలూరు పట్టణ ప్రభుత్వోన్నత పాఠశాల్లో సోమవారం టెన్త్ క్లాస్ విద్యార్థి తుపాకుల.అరుణ్ తేజ్ మృతిచెందిన ఘటనపై రాష్ట్రమంత్రి గుమ్మిడి సంధ్యారాణి తీవ్రదిగ్భ్రాంతి చెందారు.అలాగే విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ కి విషయం వివరించగ ఆయన విచారం వ్యక్తం చేసారని ఆమె చరవాణి ద్వారా స్థానిక విలేకరు లకు తెలియజేసారు.అలాగే మృతి చెందిన విద్యార్థికి 5 లక్షలు నష్టపరిహారం ప్రకటించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.అంతేకాకుండా గాయపడిన విద్యార్థికి మెరుగైన చికిత్స అందించడం జరుగుతుందని మంత్రి స్పష్టం స్పష్టం చేసారు.

# డీ.ఎల్.ఎడ్ ప్రథమ సెమిస్టర్ ఫలితాలు విడుదల



**నెల్లిమర్ల, ఆగస్టు 17, ప్రభాతవార్త :**

ఏప్రిల్ నెలలో జరిగిన డి. ఎల్.ఎడ్ ప్రథమ సెమెస్టర్ పరీక్షల ఫలితాలు సోమవారం విడుదలయ్యాయిని ఇక్కడి వేణుగోపాలపురం ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ ( డైట్) ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణారావు తెలిపారు. 2025 -27 బ్యాచ్ రెగ్యులర్ విద్యార్థులతో పాటు 2023-25, 2024-26 బ్యాచ్ లకు చెందిన ఒకసారి ఫెయిల్ అయిన అభ్యర్థులకు ఈ పరీక్షలు నిర్వహించామని ఆయన తెలిపారు .ఏప్రిల్ 20 నుంచి 25 వరకు జరిగిన ఈ పరీక్షలకు మొత్తం 1,795 మంది అభ్యర్థులు హాజరుకాగా, 1599 మంది ఉత్తీర్ణత సాధించారని అన్నారు. మొత్తం ఉత్తీర్ణత శాతం 89.08 శాతంగా నమోదైందన్నారు.అభ్యర్థుల మార్కుల వివరాలను డమ్మీ మెమోరాండం ఆఫ్ మార్క్స్ రూపంలో డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. బి ఎస్ ఈ. ఏపీ. జి ఓ వి. ఇన్ వెబ్ సైట్ అందుబాటులో ఉంచారని విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన సూచించారు. రీకౌంటింగ్‌కు సెప్టెంబర్ 1 వరకు అవకాశం ఉందన్నారు. మార్కులపై రికౌంటింగ్ కోరుకునే అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టును స్పష్టంగా పేర్కొంటూ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు . ఒక్కో సబ్జెక్టుకు రూ.500 రికౌంటింగ్ ఫీజ్ చెల్లించాలన్నారు. దరఖాస్తుతో డమ్మీ మార్క్స్ మెమో కాపీ,స్వీయ చిరునామా రాసిన కవర్ను తప్పనిసరిగా జతచేయాలని డాక్టర్ రామకృష్ణారావు తెలిపారు.రీకౌంటింగ్ ఫీజును ఏపీ సి ఎఫ్ ఎం ఎస్ ద్వారా మాత్రమే చెల్లించాలన్నారు. డిమాండ్ డ్రాఫ్టులు స్వీకరించబోరని ఆయన స్పష్టం చేశారు. అభ్యర్థులు తమదరఖాస్తులను సెప్టెంబర్ ఒకటో తేదీ లోపు ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయానికి సంపాల్సి ఉంటుందన్నారు.దరఖాస్తులను పివిఆర్ ప్రభావతి , అదనపు సంయుక్త కార్యదర్శి, ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయం, గరుడ వేగా టవర్స్, లక్ష్మీ నరసింహ కాలనీ, సర్వీస్ రోడ్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522505 చిరునామాకు పంపాలన్నారు.

# విద్యార్థులకు పౌష్టికాహారం అందివ్వాలి : మెజిస్ట్రేట్ సౌమ్య జాస్పిన్

**కురుపాం,ఆగస్టు17,ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో గల ఆశ్రమ పాఠశాలలో వసతి గృహాలను అకస్మాత్తుగా కురుపాం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్, మండల న్యాయ సేవా సంస్థ కన్వీనర్ సౌమ్యజోస్పిన్ తనిఖీ సోమవారం చేశారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, ప్రీమెట్రిక్ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్, గిరిజన సంక్షేమ ప్రీ మెట్రిక్ బాలురు బాలికల వసతి గృహాలు, గిరిజన సంక్షేమ ఏకలవ్య పాఠశాలను, ఆశ్రమ పాఠశాలలో , వసతి గృహాలలో గల పరిసర ప్రాంతాలు వంటగది బాత్రూములను, వంటచేసి ఉన్న పదార్థాలు పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ మెరుగైన ఆహారంతో పాటు విద్యార్థులకు ఇవ్వాలని అలాగే పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆమె సూచించారు. మండల లీగల్ సర్వీస్ సిబ్బంది పి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలను పరిశీలించిన డి.ఎస్.పి గోవిందరావు



**దత్తిరాజేరు ఆగస్టు 17 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పోరలి యూపి స్కూల్. కేజీబీవీ హై స్కూల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను డి.ఎస్.పి గోవింద రావు స్థానిక ఎస్సైకళాధర్‌తో కలిసి సోమవారం పరిశీలించారు. అనంతరం పాఠశాలలో ఉన్న. హెచ్ఎంలు ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థులు చదువులు, క్రమశిక్షణ గురించి అడిగి తెలుసుకున్నారు.

# హరితాంధ్ర నిర్మాణంలో నాగబాబు పాత్ర కీలకం

## ఎమ్మెల్యే లోకం నాగ మాధవి



**నెల్లిమర్ల, ఆగస్టు 17,ప్రభాతవార్త:**

ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా నియమితులైన కొణిదెల నాగబాబుకు నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి శుభాకాంక్షలు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణ, హరితాభివృద్ధి, పునర్వనీకరణ, అడవుల విస్తరణ, పచ్చదనం పెంపు వంటి కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యత లభిస్తుందని ఆమె పేర్కొన్నారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్--2047 లక్ష్యానికి అనుగుణంగా పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్‌ను అందించేందుకు ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. నాగబాబు అనుభవం, అంకితభావం, నాయకత్వంలో హరితాంధ్ర నిర్మాణ కార్యక్రమాలు మరింత వేగవంతంగా, సమర్థవంతంగా ముందుకు సాగుతాయనే విశ్వాసాన్ని ఎమ్మెల్యే వ్యక్తం చేశారు. ఈ కీలక బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తిస్తూ రాష్ట్ర పర్యావరణ పరిరక్షణలో విశేషమైన సేవలు అందించాలని ఆమె ఆకాంక్షించారు.

# దుర్గంధ వాతావరణంలో కొండపాలెం ప్రజానీకం

## పేరుకుపోతున్న చెత్త నిల్వలు.. కొనసాగుతున్న పారిశుధ్య సిబ్బంది సమ్మె



**గరివిడి, ఆగస్టు 17, ప్రభాత వార్త:**

కొండ పాలెం(గరివిడి)మేజర్ పంచాయతీలో అపార శుద్ధ్యం తాండవిస్తోంది. ఎక్కడ చెత్త అక్కడే పేరుకుపోతోంది. రోగాలతో ప్రజలు సహవాసం చేసే పరిస్థితులు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి. ప్రజలు దుర్గంధ వాతావరణంలో మగ్గే దుస్థితి నెలకొంది. పారిశుధ్య సిబ్బంది సమ్మె తో పంచాయతీ లో పారిశుద్ధ్యం లోపం నిత్య కృత్యమైంది.గత రెండు నెలల్లో పంచాయతీ పారిశుధ్య సిబ్బంది రెండు సార్లు సమ్మె కు ఉపక్రమించే పరిస్థితులు ఏర్పడటం పంచాయతీ ప్రజలు శాపమా,అధికారులు లోపమా ,పాలకులు ఉదాసీన వైఖరికి నిదర్శనమా అనే ప్రశ్నలు ఉద్భవించే పరిస్థితి ఏర్పడింది. సిబ్బంది సమ్మెకు వారి జీతాలు కారణాలు గా శ్రమ జీవులు పేర్కొంటుండగా,పంచాయితీలో నిధుల కొరత,రాబడి లేని దుస్థితి ని అధికారులు చెబుతున్నారు. జీతాలు చెల్లించలేని పరిస్థితుల్లో ఆకలి పెన వేసుకున్న బతుకులు శ్రమించేందుకు ఉత్సుకత చూపని స్థితి. మరోపక్క ఆదాయం లేని పంచాయితీ లో విధులు నిర్వహించే అధికారులు పంచాయితీ లో సమస్యలు పరిష్కారానికి ముందుకు వెళ్లలేని స్థితి. ఏదేమైనా కొండ పాలెం పంచాయతీ లో పారిశుధ్య సిబ్బందికి 14 నెలలుగా జీతాలు అందలేదు. జీతాలు అందలేదని గత నెలలో పక్షం రోజులు పనికి దూరమై సమ్మె బాట పట్టారు. ఆగస్టు5 న ఐదు నెలల జీతాలు చెల్లిస్తామని పంచాయితీ ఈ వో వేణుగోపాల్ రావు హామీ ఇచ్చారు. ఆయన హామీ మేరకు సమ్మె విరమించిన సిబ్బంది ఈ నెల 5 న 4 నెలలు జీతాలు చెల్లిస్తాను, నిధులు సమకూరితే మరో నెల వేతనాలు చెల్లిస్తానని పేర్కొన్నారు. అందుకు సిబ్బంది సమ్మతించలేదు. దీంతో మళ్ళీ ఈ నెల 7 నుండి కార్మికులు సమ్మె కు ఉపక్రమించారు. దీంతో పంచాయితీ లో చెత్త నిల్వలు పేరుకు పోయాయి. ప్రజలు చెత్త నిల్వలు చెంతనే ,దుర్గంధ పూరిత వాతావరణం మధ్యనే కలుషిత వాయువులు పీల్చుతునే బతికే స్థితి ఏర్పడింది. సమస్య పరిష్కారానికి పాలకులు చర్యలు చేపట్టక పోవడంపై ప్రజల్లో ఆగ్రహం పెల్లుబికుతోంది. ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా ఉండేందుకు తక్షణమే పారిశుధ్య సమస్యకు పరిష్కారం చూపాలని ప్రజలు వేడుకుంటున్నారు. కాగా పంచాయితీ కార్యనిర్వహణాధికారి వేణుగోపాల్ రావు ప్రభాత వార్త తో మాట్లాడుతూ 16 వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు కాలేదు,స్టాంప్ డ్యూటీ నిధులు సమకూరలేదు, ఇంటి పన్నులు వసూలుకి సమయం ఉంది ఈ నేపథ్యంలో నిధులు కొరత వలన సిబ్బందికి జీతాలు చెల్లించలేక పోతున్నామన్నారు.

# రసాభాసగా రైల్వే లైన్ల విస్తరణ పనుల గ్రామసభ



**కొత్తవలస ,ఆగస్టు 17, (ప్రభాతవార్త):**

కొత్తవలస రైల్వే స్టేషన్ పరిధిలో కొత్తగా మూడు, నాలుగో రైల్వేలైన్ల ఏర్పాటుకు రైల్వే అధికారులు చేపడుతున్న చర్యలు రసాభాసగా మారాయి. సోమవారం కొత్తవలస సచివాలయంలో జరిగిన గ్రామసభలో బాధిత కుటుంబాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. కొత్తగా ఏర్పాటు చేసే ప్రదేశాలలో ఉన్న షాపులు, ఇళ్లు, ఇతర నిర్మాణాలకు సంబంధించి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, అలాగే సర్వే జరపకుండా గ్రామసభ నిర్వహించడంపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై అధికారులు పునరాలోచించాలని వారంతా వాపోయారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, బాధితులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ మన్యం పోలీస్



**కురుపాం,ఆగస్టు17,ప్రభాతవార్త:**

ఇంటింటికి మన్యం పోలీస్" కార్యక్రమాన్ని కురుపాం పోలీస్ స్టేషన్ పరిధిలోన రస్తాకుంటుబాయి గ్రామంలోప్రారంభించినట్లు ఎస్ఐ పి. నారాయణ రావు తెలిపారు. సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వారి ఆదేశాల మేరకు ప్రజలకు మరింత చేరువగా పోలీస్ సేవలను అందించేందుకు చేపట్టిన "ఇంటింటికి మన్యం పోలీస్" కార్యక్రమాన్ని ఎల్విన్‌పేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. హరి ఆధ్వర్యంలో, కురుపాం పోలీస్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్ పి. నారాయణరావు సమక్షంలో పోలీస్ సిబ్బంది గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో నేరుగా మాట్లాడారు.ఈ సందర్భంగా ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా వినియోగానికి దూరంగా ఉండాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. అలాగే మహిళలపై జరిగే నేరాలు, వేధింపులు, గృహహింస తదితర ఘటనలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మహిళలు తమకు ఎదురయ్యే సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని అవగాహన కల్పించారు.అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100/112కు ఎలా ఫోన్ చేయాలి, తమ పరిధిలో నేరాలు జరిగినప్పుడు లేదా అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించినప్పుడు పోలీసులను ఎలా సంప్రదించాలి అనే విషయాలను ప్రజలకు వివరించారు.ప్రజలకు పోలీస్ శాఖ మరింత చేరువగా ఉండేలా, ప్రజల భద్రతకు భరోసా కల్పించేలా "ఇంటింటికి మన్యం పోలీస్" కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని పోలీసు అధికారులు తెలిపారు.

# శాశ్వత లోక్ అదాలత్‌ను వినియోగించుకోండి

**విజయనగరం, ఆగస్టు 17 ప్రభాతవార్త:**




శాశ్వత లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీ. బబితా అన్నారు. జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు ఈరోజు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ యొక్క ఆధ్వర్యంలో శాశ్వత ప్రజా న్యాయ పీఠంపై న్యాయ అవగాహన సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన బబితా గారు మాట్లాడుతూ శాశ్వత ప్రజా న్యాయ పీఠం ఏ ఏ సేవలు అందిస్తుందో వివరించారు. పలు సేవలకు సంబంధించిన తగాదాలను రాజీ మార్గం ద్వారా లేదా తుది తీర్పు ద్వారా పరిష్కరిస్తుందని తెలిపారు. బీమా రంగానికి సంబంధించిన సేవలు, బ్యాంకింగ్,ఆర్థిక సంస్థల సేవలు, విద్యా లేదా విద్యాసంస్థలకు సంబంధించిన తగాదాలు,నివాసము వాస్తవ ఆస్తికి సంబంధించిన సేవలు,ఉపాధి హామీ పథకం సంబంధించిన తగాదాలు, ప్రయాణికులు లేదా వస్తువులు చేర వేసే రోడ్డు రవాణా, వాయు రవాణా జల రవాణా సేవలు,పోస్టల్, టెలిఫోన్, టెలిగ్రాఫ్ సేవలు,ప్రజలకు సప్లై చేసే విద్యుత్ సరఫరా, కాంతి సరఫరా,నీటి సరఫరా సేవలు, ప్రజారక్షణ వ్యవస్థ, పారిశుధ్య సేవలు, ఆసుపత్రి లేక నర్సింగ్ హోమ్ సేవలు పై తగాదాలు రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చు అని వివరించారు. శాశ్వత లోక్ అదాలత్ ద్వారా కోర్టు ఫీజు కూడా ఉచితం మరియు శాశ్వత అదాలత్ ద్వారా వచ్చిన కోర్టు తీర్పును అప్పీల్ చేసుకొనే అవకాశం లేదు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో శాశ్వత లోక్ అదాలత్ ఛైర్మన్ దుర్గయ్య ,న్యాయ అధికార సంస్థ కార్యదర్శి. కృష్ణ ప్రసాద్ బ్యాంకు అధికారులు, ఇన్సూరెన్సు కంపెనీ అధికారులు, అడ్వకేట్స్ , తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త
25

# ఉత్తరాంధ్రలో నూతన చరిత్ర ఆవిష్కృతమైన రోజు

## - అల్లూరి అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం
## - భూములు ఇచ్చిన రైతన్నలకు కృతజ్ఞతలు
## - ఎర్ర బస్సు రాదన్న ప్లేసులో ఎయిర్ బస్ రాకపోకలు
## - వైజాగ్ ఎయిర్పోర్ట్ సిబ్బంది ఎమోషనల్ త్యాగం
## - మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయనగరం, ఆగస్టు 17, ప్రభాతవార్త:**

ఉత్తరాంధ్రలో ఆగస్టు 17 వ తేదీ నూతన చరిత్ర ఆవిష్కృతమైన రోజుగా అభివర్ణించుకోవాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం భోగాపురం అల్లూరి అంతర్జాతీయ విమానాశ్రయం నుండి విమానాల రాకపోకలు ప్రారంభించడంతో ఉత్తరాంధ్ర ప్రజల కల సాకారమైందని మంత్రి కొండపల్లి పేర్కొన్నారు. లాంఛనంగా సోమవారం నుండి విమానాల రాకపోకలు సాగించటాన్ని చూడటం చాలా గర్వంగా ఉందన్నారు. గొడ్డలి పార్టీ అధినేత, వైకాపా నాయకులు ఎర్ర బస్సు కూడా రాదన్న ప్లేస్ కు ఎయిర్ బస్సు రావడం చూసి తట్టుకోలేకపోతున్నారన్నారు. ఈ సందర్భంలో విమానాశ్రయానికి భూములు ఇచ్చిన రైతన్నలందరికీ కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని జిఎంఆర్ సంస్థ ఆధ్వర్యంలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అతి తక్కువ సమయంలో పూర్తి చేయడం జరిగిందన్నారు. సోమవారం కేంద్ర విమానయాన శాఖ మాత్యులు కింజరపు రామ్మోహన్ నాయుడు సారథ్యంలో విమానాశ్రయం నుండి రాకపోకలు సాగించిన ప్రయాణికులకు స్వాగతం పలకడం జరిగిందన్నారు. ఉత్తరాంధ్ర ఉత్తమాంధ్రగా మార్చే బృహత్తరమైన, సుందరమైన భోగాపురం విమానాశ్రయం దేశంలోనే కాకుండా ప్రపంచంలో గుర్తింపు సాధిస్తుందన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజలందరూ కూడా హర్షధ్వానాల మధ్య విమానాశ్రయాన్ని స్వాగతించటం గర్వంగా ఉందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు.

### వైజాగ్ విమానాశ్రయ సిబ్బంది ఎమోషనల్ త్యాగం

వైజాగ్ విమానాశ్రయానికి వీడ్కోలు పలుకుతూ సిబ్బంది కన్నీటి పర్యంతమవటం వారి ఎమోషనల్ త్యాగాన్ని చాటి చెప్తుందన్నారు. గత ఎంతో కాలంగా ఉద్యోగ విధులు నిర్వహించి ఆ ప్రాంతంపై మక్కువ పెంచుకుని ప్రయాణికుల రాకపోకల సందర్భంలో చేదోడువాదోడుగా ఉన్న వారందరి త్యాగాన్ని వెలకట్టలేమని మంత్రి కొండపల్లి పేర్కొన్నారు. సాధారణంగా ఇరుగుపొరుగు వారితో కొన్ని రోజులు స్నేహం చేసి ఇతర ప్రాంతాలకు వెళుతుంటేనే తట్టుకోలేనంత బాధ ఉంటుందని, సుమారు 60 సంవత్సరాలుగా ఉద్యోగ విధులు చేసిన సంస్థను విడనాడటం మనసుకు చాలా బాధ కలిగిస్తుందన్నారు. అందులో ఆంధ్ర ప్రాంత ప్రజలు అంటే ప్రేమకు, ఆప్యాయతకు, మమకారానికి నిలువెత్తు నిదర్శనంగా ఇతర రాష్ట్రాల ప్రజలు సైతం మన ప్రాంత ఔన్నత్యాన్ని కొనియాడటం మనం చూస్తూనే ఉంటామని, భావోద్వేగములతో ముడిపడి ఉన్న విమానాశ్రయ ఉద్యోగ బంధాన్ని జీర్ణించుకోవడం కష్టమేనన్నారు. మొన్నటి వరకు వైజాగ్ విమానాశ్రయం నుండి రాకపోకలు సాగించిన వాడినేనని, నాకు కూడా ఆ ప్రాంతాన్ని, అక్కడ సిబ్బంది ఆత్మీయత దూరమవటం మనసులో తీవ్రమైన బాధను, ఆవేదనను కలిగిస్తుందన్నారు. వైజాగ్ అనేది ఎప్పటికీ ఒక వండర్ఫుల్ సిటీ అని, రానున్న రోజులలో ముఖ్యమంత్రి సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీచ్ కారిడార్‌తో మరింత సుందరంగా మారుతుందనే ఆశాభావం మంత్రి వ్యక్తం చేశారు.

# విమానాశ్రయం నుంచి వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభం

**భోగాపురం,ఆగస్టు17, ప్రభాతవార్త:**

విశాఖపట్నం/విజయనగరం, ఆగస్టు 17, 2026 జీఎంఆర్ విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ అభివృద్ధి చేసిన అల్లూరి సీతారామ రాజు అంతర్జాతీయ విమానాశ్రయం నేడు వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభించింది. దీంతో ఉత్తర ఆంధ్రప్రదేశ్‌లో కనెక్టివిటీ, ఆర్థిక అవకాశాలు, ప్రాంతీయ అభివృద్ధిలో నూతన శకం ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్ విమానయాన రంగంలో ఇది ఒక కీలక మైలురాయిగా నిలిచింది. దేశీయ, అంతర్జాతీయ విమాన ప్రయాణాలకు రాష్ట్రాన్ని తూర్పు ముఖద్వారం గా మరింత బలోపేతం చేస్తోంది. విమానాశ్రయం వాణిజ్య కార్యకలాపాల ప్రారంభం పలు చారిత్రాత్మక తొలి విమాన సర్వీసులతో ఘనంగా జరిగింది. దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసుల ద్వారా విశాఖపట్నం భారతదేశంలోని కీలక నగరాలతో పాటు మధ్యప్రాచ్యం, ఆగ్నేయాసియాలోని ముఖ్య గమ్యస్థానాలకు అనుసంధానమైంది. ఈ తొలి విమాన సర్వీసులు ఉత్తర ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచంతో అనుసంధానించే వ్యూహాత్మక విమానయాన కేంద్రంగా విమానాశ్రయం సిద్ధంగా ఉందని చాటిచెప్పాయి. గౌరవనీయ పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఉన్నతాధికారులు, ఇతర ప్రముఖులు, విమానాశ్రయ వర్గాలకు చెందిన భాగస్వాములతో కలిసి ఈ చారిత్రాత్మక మైలురాయి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా, తొలి ఇండిగో మరియు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానాల్లో ప్రయాణించే ప్రయాణికులకు ఆయన లాంఛనంగా బోర్డింగ్ పాస్‌లను అందజేశారు. అలాగే, విమానాశ్రయ కార్యకలాపాల ప్రారంభానికి గుర్తుగా జ్ఞాపికలను అందజేశారు

### తొలి రోజున చారిత్రాత్మక విమాన సర్వీసులు

**రోజులో తొలి విమానం**

- ఇండిగో విమానం 6జు 6408: హైదరాబాద్ - విశాఖపట్నం- అరైవల్స్
-ఇండిగో విమానం 6జు 9051: విశాఖపట్నం - హైదరాబాద్- డిపార్చర్స్

**తొలి భారతీయ విమానయాన సంస్థ అంతర్జాతీయ విమానం**

-ఇండిగో విమానం 6జు 1443: అబుదాబి - విశాఖపట్నం- అరైవల్స్
-ఇండిగో విమానం 6జు 1444: విశాఖపట్నం - అబుదాబి - డిపార్చర్స్

**తొలి అంతర్జాతీయ విమానయాన సంస్థ విమానం**

-స్కూట్ విమానం 784: సింగపూర్ - విశాఖపట్నం - అరైవల్స్
- స్కూట్ విమానం 785: విశాఖపట్నం - సింగపూర్ - డిపార్చర్స్

రోజులో వచ్చిన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఎయిర్ ఇండియా, ఇండిగో, స్కూట్, ఇండియా వన్ విమానాలకు సంప్రదాయబద్ధమైన వాటర్ క్యానన్ సెల్యూట్‌తో స్వాగతం పలికారు. ఇది ప్రాంతీయ విమానయానంలో నూతన అధ్యాయానికి నాంది పలికిన వేడుకగా నిలిచింది. తొలి రోజున 52 ఎయిర్ ట్రాఫిక్ మూవ్‌మెంట్స్ నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించడంతో, విమానాశ్రయం సందడిగా మారి తన కార్యకలాపాల ప్రయాణాన్ని ఉత్సాహభరితంగా ప్రారంభించింది.జీఎంఆర్ విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కన్వర్‌బీర్ సింగ్ కల్రా మాట్లాడుతూ "అల్లూరి సీతారామ రాజు అంతర్జాతీయ విమానాశ్రయంలో వాణిజ్య కార్యకలాపాల ప్రారంభం ఉత్తర ఆం ధ్రప్రదేశ్‌కు ఒక పరివర్తనాత్మక ఘట్టమన్నారు. ఈ విమానాశ్రయం నుంచి కనెక్టివిటీని మరింత విస్తరించేందుకు కృషి చేస్తాము. వాణిజ్యం, పర్యాటకం, పెట్టుబడులు, ఉపాధికి ఈ విమానాశ్రయం శక్తివంతమైన ఉత్ప్రేరకంగా నిలుస్తుంది. అదే సమయంలో ప్రాంతీయ, అంతర్జాతీయ కనెక్టివిటీని బలోపేతం చేస్తూ, ఉత్తర ఆంధ్రప్రదేశ్ దీర్ఘకాలిక ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుంది" అని ఆయన తెలిపారు.ఏటా ప్రారంభంగా 60 లక్షల మంది ప్రయాణికుల సామర్థ్యంతో రూపొందించిన ఈ విమానాశ్రయాన్ని దశలవారీ విస్తరణకు అనుగుణంగా మాస్టర్‌ప్లాన్ చేశారు. భవిష్యత్తులో ఏటా నాలుగు కోట్లకు పైగా ప్రయాణికులను నిర్వహించేలా విస్తరించేందుకు అవకాశం ఉంది.

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
సిరిపురం బ్రాంచ్ (09571), సిరిపురం, వయా పొందూరు,
విజయనగరం జిల్లా. ఫోన్ : 08941-252992. ఇ-మెయిల్ : ubin0809578@unionbankofindia.bank.in

**బంగారు నగల వేలం ప్రకటన**

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకున్నారు. రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా ఋణగ్రహీతలకు పంపిన నోటీసు వారి తీసుకోని కారణంగా బ్యాంకు వారికి తిరిగి వచ్చినవి. **తేది. 29-08-2026 లోపు** వారు తమ బకాయిలను తిరిగి చెల్లించి తాకట్టు పెట్టిన బంగారు ఆభరణములను విడిపించుకొనవలసినదిగా కోరడమైనది. లేనిచో **తేది.31-08-2026, ఉ॥ 12.00 గం॥ల నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దిగువ తెలిపిన బ్రాంచ్** ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలము వేయగా వచ్చిన సొమ్ముతో సదరు అకౌంటు పూర్తిగా చెల్లుబాటు కాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయి వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారులు ఎవరైనా మరణించి యున్నచో వారి వారసులకు ఈ నోటీసు వర్తిస్తుంది. అప్పు నోటీసులు అందని వారికి మరియు నోటీసులను తిరస్కరించిన వారికి పత్రికా ముఖమున చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| క్ర.స | బ్రాంచ్ పేరు | ఋణగ్రహీత పేరు & చిరునామా | ఖాతా నెం. | లోన్ యొక్క తేది |
|---|---|---|---|---|
| 1 | సిరిపురం ఫోన్: 9776239598 | పొగిరి రాము, తండ్రి:కృష్ణయ్య, 3-9, దమ్మల వీధి, సిరిపురం, సంతకవిటి, విజయనగరం-532 168. | 095716630000977 | 25-03-2025 |

నియమ నిబంధనలు: (1) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. (2) ఏ స్థితిలోనైనా వేలం రద్దు చేయుటకు గాని, నిలుపుదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 3) వేలంలో పాల్గొనే ప్రతి బిడ్డరు మొత్తము విలువలో కనీసం 25% లేదా రూ.5,000/- (అక్షరాల ఐదు వేల రూపాయలు మాత్రమే) బిడ్ ధరావత్తు చెల్లించవలెను.

తేది : 17-08-2026
స్థలం: విజయనగరం

సం/- బ్రాంచ్ మేనేజర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



## ది హండ్రెడ్ మెన్స్ ఛాంపియన్‌గా

# సూపర్ జెయింట్స్

### ఫైనల్లో ట్రెంట్ పై అద్భుత విజయం

**లండన్:** ది హండ్రెడ్ మెన్స్ 2026 ఫైనల్‌లో మాంచెస్టర్ సూపర్ జెయింట్స్ డిఫెండింగ్ ఛాంపియన్స్ అయిన ట్రెంట్ రాకెట్స్‌పై ఘన విజయం నమోదు చేసి ఛాంపియన్‌గా నిలిచింది. లండన్‌లోని లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన ఈ పోరులో, జెయింట్స్ ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించి తమ తొలి టైటిల్‌ను కైవసం చేసుకుంది. టిమ్ సీఫెర్ట్ యొక్క అద్భుత ప్రదర్శన మాంచెస్టర్ సూపర్ జెయింట్స్ టైటిల్‌ను కైవసం చేసుకోవడానికి సహాయపడింది. రాకెట్స్ మొదట బ్యాటింగ్ చేయడంతో ఈ పోరు ప్రారంభమైంది. బెన్ డకెట్, ఫిన్ అలెన్ వరుసగా 31, 15 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను ప్రారంభించారు. అన్యూరిన్ డొనాల్డ్ 38 పరుగులు, మిచెల్ శాంట్నర్ 20 పరుగులతో నాటౌట్‌గా నిలవగా, లూయిస్ గ్రెగొరీ 32 పరుగులు జోడించాడు. దీంతో రాకెట్స్ తొలి ఇన్నింగ్స్‌లో మొత్తం 158 పరుగులు చేసింది. ఈ ఇన్నింగ్స్‌లో 3 వికెట్లతో జెయింట్స్ తరఫున నూర్ అహ్మద్ అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. సోనీ బేకర్ 2 వికెట్లు, జోష్ టంగ్, లియామ్ డాసన్ కూడా చెరో వికెట్ పడగొట్టారు. లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన సూపర్ జెయింట్స్ టిమ్ సీఫెర్ట్, పాల్ వాల్టర్‌లతో ఇన్నింగ్స్‌ను ప్రారంభించింది. సీఫెర్ట్ 72 పరుగులు చేయగా, పాల్ వాల్టర్ 22 పరుగులు చేసి మంచి ప్రదర్శన కనబరిచాడు. జోస్ బట్లర్ మరో 23 పరుగులు జోడించగా, ల్యూస్ డు ప్లూయ్ 27 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. దీంతో జెయింట్స్ 98 బంతుల్లోపే లక్ష్యాన్ని ఛేదించి, 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. రాకెట్స్ తరఫున మహమ్మద్ అమీర్ 3 వికెట్లతో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. కాల్విన్ హారిసన్ 2 వికెట్లు తీశాడు.

## మహిళల ఛాంపియన్స్ లీగ్..
## బంగ్లాదేశ్‌పై భారత్ విజయం



**మలేషియా:** ఏఎఫ్‌సి మహిళల ఛాంపియన్స్ లీగ్ ప్రిలిమ్స్‌లో బంగ్లాదేశ్‌కు చెందిన జట్టు రాజ్‌షాహి స్టార్స్‌పై ఈస్ట్ బెంగాల్ (భారత్ జట్టు) సునాయాసంగా విజయం సాధించింది. మలేషియాలోని కోటా కినాబాలులోని లికాస్ స్టేడియంలో సోమవారం బంగ్లాదేశ్‌కు చెందిన రాజ్‌షాహి స్టార్స్ ఎఫ్‌సిపై 4-0 తేడాతో విజయం సాధించి, ఈస్ట్ బెంగాల్ ఛాంపియన్స్ లీగ్ 2026-27 ప్రాథమిక దశ ప్రచారాన్ని ఘనంగా ప్రారంభించింది. ఘనా క్రీడాకారిణి ఒలివియా అనోక్యే రెండు గోల్స్ చేయగా, భారత అంతర్జాతీయ క్రీడాకారిణులు అస్తమ్ ఒరాన్, సౌమ్య గుగులోత్ చెరొక గోల్ చేసి ఘన విజయాన్ని ఖాయం చేశారు. ఈస్ట్ బెంగాల్ బలంగా ప్రారంభించి, తొమ్మిది నిమిషాల తర్వాత 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. గోల్ కీపర్ రూప్నా చక్మా ఎంతగానో ప్రయత్నించినప్పటికీ, ఒలివియా పెనాల్టీని సునాయాసంగా గోల్‌గా మలిచింది. 26వ నిమిషంలో అస్తమ్ ఒరాన్ ద్వారా ఐడబ్ల్యుఎల్ ఛాంపియన్ తన ఆధిక్యాన్ని మరింత పెంచుకోగా, విరామానికి ముందు బంగ్లాదేశ్ జట్టుకు పరిస్థితి మరింత దిగజారింది. 38వ నిమిషంలో రింపా హల్దార్ పంపిన క్రాస్ రూప్నాను దాటి వెళ్లగా, వెనుక పోస్ట్ వద్ద సులంజన రౌల్ అత్యంత వేగంగా స్పందించి బంతిని వెనక్కి పంపగా, ఒలివియా ఆ సాయంత్రపు తన రెండవ గోల్‌ను సాధించింది. విరామం తర్వాత రాజ్‌షాహి పుంజుకుంది, కానీ మరింత ప్రతిఘటన చూపినప్పటికీ, మోనికా చక్మా కొట్టిన ఒకే ఒక్క లాంగ్‌రేంజ్ షాట్‌ను పాంథోయ్ చాను ఎలాంగ్‌బామ్ అడ్డుకుంది. మోషల్ గర్ల్స్ తమ చేతిలో ఉన్న అనుకూలతతో ఓపికతో 71వ నిమిషంలో ప్రత్యర్థి రక్షణలో జరిగిన పొరపాటును సద్వినియోగం చేసుకుని స్కోరును పెంచారు. సులంజన అందించిన పాస్‌ను సౌమ్య గోల్‌గా మలచడంతో భారత జట్టు అద్భుతమైన ప్రదర్శనకు ముగింపు పలికింది.

# 284 రన్స్‌తో కుప్పకూలిన శ్రీలంక

### టీమిండియా 178 పరుగుల ఆధిక్యం

**న్యూఢిల్లీ:** శ్రీలంకతో తొలి టెస్ట్‌లో భారత్‌కు భారీ ఆధిక్యం లభించింది. మూడో రోజు సోమవారం ఆట ముగిసే సమయానికి శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 79.4 ఓవర్లలో 284 పరుగులకు కుప్పకూలింది. అంతకుముందు 460/9 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను కొనసాగించిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 462 పరుగులకు ఆలౌట్ అయింది. దేవదత్ పడిక్కల్(167) సెంచరీతో రాణించగా, కేఎల్ రాహుల్(82) శతకాన్ని చేజార్చుకున్నాడు. ధ్రువ్ జురెల్(51) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. శ్రీలంక బౌలర్లలో ప్రభాత్ జయసూర్య(4/109) నాలుగు వికెట్లు, కేశర నువాంత(3/175) మూడు వికెట్లు, అసితా ఫెర్నాండో(2/63) రెండు వికెట్లు తీసాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంకకు భారత బౌలర్లు షాకిచ్చారు. సిరాజ్, జడేజా, మానవ్ సుతార్ నిప్పులు చెరగడంతో శ్రీలంక 90 పరుగులకే 5 వికెట్లు కోల్పోయింది. దాంతో శ్రీలంక 99/5 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్‌లో సొనాల్ దినుషా, నిరోషణ్ డిక్‌వెల్లా అద్వితీయమైన బ్యాటింగ్ ప్రదర్శనతో భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగి శ్రీలంకను ఆదుకున్నారు. ఈ క్రమంలో నిరోషన్ డిక్‌వెల్లా 67 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించగా, దినుషా 92 బంతుల్లో అర్థశతకాన్ని అందుకున్నాడు. దాంతో శ్రీలంక 215/5 స్కోర్ టీ బ్రేక్‌కు వెళ్లింది. ఆఖరి సెషన్‌లో 146 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో పాతుకుపోయిన ఈ జోడీని ప్రసిధ్ కృష్ణ విడదీసాడు. సెంచరీ దిశగా సాగిన నిరోషన్ డిక్‌వెల్లా(80)ను కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. ఈ వికెట్‌తో మ్యాచ్ భారత్‌వైపు మలుపు తిరిగింది. ఆ వెంటనే కేశర నువాంత(2)ను జడేజా ఔట్ చేయగా, ప్రభాత్ జయసూర్య(10)ను మానవ్ సుతార్ వెనక్కిపంపాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా మరోవైపు సోనాల్ దినూషా 167 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ మరుసటి బంతికే అతన్ని జడేజా ఎల్బీగా పెవిలియన్ మార్చాడు. లాహిరు కుమార(10)ను మానవ్ సుతార్ ఔట్ చేయడంతో శ్రీలంక ఇన్నింగ్స్‌కు తెరపడింది. ఆ వెంటనే వర్షం రావడంతో అంపైర్లు మూడో రోజు ఆటను ముగించారు.








## వరల్డ్ ఛాంపియన్‌షిప్..
## రెండో రౌండ్‌లోకి సింధు

**న్యూఢిల్లీ:** న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో సోమవారం జరిగిన బిడబ్ల్యూఎఫ్ బ్యాడ్మింటన్ ప్రపంచ ఛాంపియన్‌షిప్స్ ప్రారంభ రౌండ్‌లో, మాజీ ఛాంపియన్ పివి సింధు అనుభవం లేని ఐరిష్ షట్లర్ సోఫియా నోబుల్‌పై వరుస గేమ్‌లలో విజయం నమోదు చేసింది. ఐదుసార్లు పతక విజేత అయిన సింధు, ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లలో తొలిసారిగా ఆడుతున్న నోబెల్‌పై కేవలం 29 నిమిషాల్లోనే 21-7, 21-11 తేడాతో సునాయాసంగా గెలుపొందింది. తొలి గేమ్‌లోనే 8-0 ఆధిక్యంతో దూసుకుపోయిన సింధు ఆ తర్వాత వెనుతిరిగి చూడలేదు. రెండవ సెట్‌లో నోబుల్ మెరుగ్గా ఆడింది, ఆట మధ్య విరామ సమయానికి ఆమె కేవలం మూడు పాయింట్ల తేడాతో వెనుకబడి ఉంది. అయితే ఆ తర్వాత వచ్చిన 13 పాయింట్లలో 10 పాయింట్లను గెలుచుకుని ఆమె విజయాన్ని ఖాయం చేసుకుంది. ఇదే సమయంలో ట్రీసా జాలీ-గాయత్రి గోపీచంద్‌ల మహిళల డబుల్స్ జోడీ, ఎంఆర్ అర్జున్-హరిహరన్ అమ్సకరుణన్‌ల పురుషుల డబుల్స్ జోడీ కూడా రెండో రౌండ్‌లో తమ స్థానాలను ఖరారు చేసుకున్నాయి. ట్రీసా-గాయత్రి స్పెయిన్‌కు చెందిన పౌలా లోపెజ్-లూసియా రోడ్రిగ్జ్‌లను 21-9, 21-13 తేడాతో ఓడించింది. అలాగే గాయం కారణంగా ఐరిష్ ద్వయం స్కాట్ గిల్డియా-పాల్ రేనాల్డ్స్ మ్యాచ్ నుండి వైదొలగడంతో, అర్జున్-హరిహరన్ వారిపై 21-16, 6-4 ఆధిక్యంలో ఉన్నారు.

# టీమిండియాకు బంగ్లా షాక్

### డబ్ల్యూటిసి ఫైనల్‌పై పెను ప్రభావం

**న్యూఢిల్లీ:** టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే బలహీన జట్టుగా భావించిన బంగ్లాదేశ్ ఆస్ట్రేలియాపై సంచలన విజయం పాయింట్ల పట్టిక ముఖచిత్రాన్నే మార్చేసింది. ఈ చారిత్రక విజయంతో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టిక ఒక్కసారిగా తలకిందులైంది. కంగారూ జట్టు అగ్రస్థానానికి గండిపడగా, బంగ్లాదేశ్ తన నాలుగో స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది. మరోవైపు భారత జట్టు అవకాశాలపై ఈ ఫలితం పెను ప్రభావాన్ని చూపుతోంది. ఆడిన ఐదు మ్యాచ్‌లలో మూడో విజయం సాధించడంతో ఆ జట్టు పాయింట్ల శాతం 58.33 నుంచి ఏకంగా 66.67 శాతానికి ఎగబాకింది. మరోవైపు అగ్రస్థానంలో కొనసాగుతున్న ఆస్ట్రేలియాకు ఈ ఓటమి పెద్ద ఎదురుదెబ్బగా మారింది. ఆ జట్టు పాయింట్ల శాతం 87.50 నుంచి 77.77 శాతానికి పడిపోయింది. ప్రస్తుతం రెండో స్థానంలో ఉన్న దక్షిణాఫ్రికా (75.00శాతం) ఆస్ట్రేలియాకు అత్యంత చేరువగా వచ్చింది. మూడో స్థానంలో న్యూజిలాండ్ 72.22 శాతంతో కొనసాగుతోంది.



కాగా బంగ్లాదేశ్ విజయం భారత్‌పై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ అనూహ్య మార్పుల వల్ల ఐదో స్థానంలో ఉన్న భారత జట్టు (48.15 శాతం), ఆరో స్థానంలో ఉన్న శ్రీలంక (41.67 శాతం) తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. బంగ్లాదేశ్ దూకుడుతో ఫైనల్ రేసు మరింత ఉత్కంఠగా మారింది. ఈ సైకిల్‌లో భారత్‌కు ఇంకా తొమ్మిది టెస్టు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడకుండా నేరుగా ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకోవాలంటే శ్రీలంకతో జరుగుతున్న రెండు టెస్టుల సిరీస్‌ను టీమిండియా 2-0 తేడాతో క్లీన్ స్వీప్ చేయాల్సి ఉంటుంది. అయితే తొలి టెస్టులో ఊహించని పరాజయం ఎదురైనా ఫైనల్ తలుపులు పూర్తిగా మూసుకుపోవు. మిగిలిన టెస్టుల్లో కనీసం 7 మ్యాచ్‌లు గెలిస్తే పాయింట్ల శాతాన్ని 60 శాతానికి పైగా చేరి భారత్ ఫైనల్ రేసులో నిలబడగలదు. టీమిండియా ముందున్న తొమ్మిది టెస్టుల ప్రయాణం అంత తేలికైనదేమీ కాదు. శ్రీలంక పర్యటనలో రెండు టెస్టుల సిరీస్ తర్వాత స్వదేశంలో న్యూజిలాండ్‌తో రెండు టెస్టుల సిరీస్ ఆడాల్సి ఉంది. ఆ తర్వాత అత్యంత కీలకమైన ఆస్ట్రేలియా పర్యటనలో ఐదు టెస్టుల బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీ ఎదురుచూస్తోంది. ఈ కఠినమైన షెడ్యూల్‌లో మెజారిటీ మ్యాచ్‌లు గెలవడం భారత జట్టుకు పెద్ద సవాలుగా మారనుంది.

# ఆర్‌బీఐ కీలక నిర్ణయం

### ఎఫ్సీఎన్ఆర్‌బి స్వాప్ విండో ముందుగానే మూసివేత



**ముంబయి, ఆగస్టు 17:** విదేశీ కరెన్సీ నిధులు అంచనాలకు మించి భారీగా రావడంతో ప్రత్యేకఎఫ్‌సిఎన్ఆర్-బి స్వాప్ విండోను ముందుగానే మూసివేయాలని రిజర్వ్ బ్యాంకు నిర్ణయించింది. ఈనెల 13 నాటికి బ్యాంకులు ఈ డిపాజిట్ల ద్వారా 52.3 బిలియన్ డాలర్లు సమీకరించాయి. సెప్టెంబర్ 30 వరకు ఈ పథకం అందుబాటులో ఉంటే మొత్తం నిధుల సమీకరణ 100 బిలియన్ డాలర్లు దాటే అవకాశం ఉండేది. దీంతో గడువును కుదించిన ఈ విండో ముగిసే నాటికి మొత్తం ఎఫ్‌సిఎన్ఆర్ సమీకరణ సుమారు 70-80 బిలియన్ డాలర్లకు చేరుతుందని ఆర్‌బీఐ అంచనా వేస్తోంది.

ఈ స్వాప్ విండోను ముందుగానే మూసివేయడానికి ప్రధాన కారణాల్లో ఒకటి ఆర్‌బీఐపై పెరిగే హెడ్జింగ్ ఎక్స్‌పోజర్. ఎఫ్‌సిఎన్ఆర్ డిపాజిట్ల కాలపరిమితి సాధారణంగా 3-5 సంవత్సరాలు ఉంటుంది. దీంతో డిపాజిట్ల పరిమాణం పెరిగే కొద్దీ, రానున్న అనేక సంవత్సరాల్లో ఆర్‌బీఐ నిర్వహించాల్సిన విదేశీ కరెన్సీ ఎక్స్‌పోజర్ కూడా పెరుగుతుంది. అదే సమయంలో రాబోయే మూడు నుంచి ఐదేళ్లలో అంతర్జాతీయ వడ్డీ రేట్ల పరిస్థితిపై స్పష్టత లేదు. భవిష్యత్ గ్లోబల్ వడ్డీ రేట్లు, హెడ్జింగ్ వ్యయాలను ముందుగా అంచనా వేయడం కష్టంగా ఉన్న నేపథ్యంలో భారీగా అదనపు విదేశీ కరెన్సీ ప్రవాహాలను ప్రోత్సహించడం వల్ల ఆర్‌బీఐపై దీర్ఘకాలిక హెడ్జింగ్ భారం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. అందువల్ల ఈ పథకానికి ఊహించిన దానికంటే ఎక్కువ స్పందన రావడంతో పూర్తి గడువు వరకు విండోను కొనసాగించాల్సిన అవసరం తగ్గిందని ఆర్‌బీఐ భావిస్తోంది. భవిష్యత్తులో విదేశీ మారక ద్రవ్య లిక్విడిటీ పరిస్థితులు అదనపు డాలర్ల నిధులను కోరుకుంటే, ఆర్‌బీఐ ఇలాంటి స్వాప్ సదుపాయాన్ని తిరిగి ప్రవేశపెట్టవచ్చు.

మొత్తంగా చూస్తే, అంచనాలకు మించి వచ్చిన డాలర్ ప్రవాహాలను నియంత్రించడం, దీర్ఘకాలిక హెడ్జింగ్ ఎక్స్‌పోజర్‌ను సమతుల్యం చేయడమే ఎఫ్‌సిఎన్ఆర్ స్వాప్ విండోను ముందుగానే మూసివేయడం వెనుక ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది.

**వాణిజ్యం**

# వారంలో నష్టాల బోణీ

### నష్టాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ



**ముంబయి, ఆగస్టు 17:** బెంచ్‌మార్క్ సూచీలు సోమవారం నష్టాలతో వారం ప్రారంభించాయి. ఇరాన్ వివాదం ముగింపునకు సంబంధించి ఎలాంటి పురోగతి కనిపించకపోవడంతో ముడిచమురు ధరలు అధిక స్థాయిలో కొనసాగడం మార్కెట్ సెంటిమెంట్‌పై ఒత్తిడి తెచ్చింది. బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 89 డాలర్ల వద్ద కొనసాగింది. ఐటీ, ఎఫ్ఎంసీజీ, కన్జ్యూమర్ డ్యూరబుల్స్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించగా, మెటల్ షేర్లు లాభపడ్డాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 281.09 పాయింట్లు నష్టపోయి 77,728.16 వద్ద ముగిసింది. నిఫ్టీ 50 సూచీ 78.35 పాయింట్లు క్షీణించి 24,287.65 వద్ద స్థిరపడింది. నిఫ్టీని ఎక్కువగా దెబ్బతీసిన షేర్లలో ఇన్ఫోసిస్ 2.51 శాతం, సన్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీస్ 2.49 శాతం, భారతి ఎయిర్‌టెల్ 1.14 శాతం చొప్పున పడిపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ సూచీ 0.18 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.06 శాతం చొప్పున పెరిగాయి. మార్కెట్ వెడల్పు ప్రతికూలంగా ఉంది. బీఎస్ఈలో 2,087 షేర్లు లాభపడగా, 2,353 షేర్లు నష్టపోయాయి. మరో 240 షేర్లలో ఎలాంటి మార్పు లేదు. బ్రెంట్ ముడిచమురు అక్టోబర్ ఫ్యూచర్స్ 93 సెంట్లు పెరిగి బ్యారెల్‌కు 89.45 డాలర్లకు చేరింది. ఎంసీఎక్స్‌లో అక్టోబర్ 5 సెటిల్‌మెంట్ గోల్డ్ ఫ్యూచర్స్ 0.46 శాతం పెరిగి 10 గ్రాములకు రూ.1,55,190 వద్ద ముగిశాయి. విదేశీ మారక మార్కెట్‌లో డాలర్‌తో పోలిస్తే రూపాయి స్వల్పంగా క్షీణించి 95.6500 వద్ద కొనసాగింది. మోల్బియో డయాగ్నోస్టిక్స్:బీఎస్ఈలో తొలి ట్రేడింగ్ రోజును రూ.1,036.30 వద్ద ముగించింది. ఇది ఇష్యూ ధర రూ.807తో పోలిస్తే 28.41 శాతం ప్రీమియం. షేరు రూ.980 వద్ద లిస్ట్ అయి 21.44 శాతం ప్రీమియం నమోదు చేసింది. ట్రేడింగ్‌లో రూ.925.80 నుంచి రూ.1,064.85 మధ్య కదిలింది. హారిజన్ ఇండస్ట్రియల్ పార్క్స్ 4:48 గంటల సమయానికి 3,52,05,000 షేర్లకు బిడ్లు వచ్చాయి. మొత్తం 25,13,56,273 షేర్లు ఆఫర్‌లో ఉండగా, ఇష్యూ 0.14 రెట్లు మాత్రమే సబ్‌స్క్రైబ్ అయింది. ధరల శ్రేణి ఒక్కో షేరుకు రూ.57-60గా ఉంది. కనీసం 250 షేర్లు, ఆ తర్వాత వాటి గుణిజాల్లో బిడ్ చేయాలి. లలితా జ్యువెలరీ మార్ట్ సోమవారం4:48 గంటల సమయానికి 4,32,49,448 షేర్లకు బిడ్లు వచ్చాయి. మొత్తం 6,27,61,403 షేర్లు ఆఫర్‌లో ఉండగా, ఇష్యూ 0.69 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ట 17న ప్రారంభమైన ఐపీఓ 19న ముగుస్తుంది. ధరల శ్రేణి ఒక్కో షేరుకు రూ.190-201గా నిర్ణయించారు. కనీసం 74 షేర్లకు, ఆ తర్వాత వాటి గుణిజాల్లో బిడ్ చేయవచ్చు.

## ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ ఛైర్‌పర్సన్‌గా శబ్నమ్ సిన్హా

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్‌లో నాయకత్వ మార్పు చోటుచేసుకోనుంది. మూడు దశాబ్దాలకు పైగా అభివృద్ధి ఆర్థిక వ్యవస్థ, ఆర్థిక సేవలు, ప్రజా విధాన రంగాల్లో అనుభవం ఉన్న శబ్నమ్ సిన్హా.. ప్రస్తుత ఛైర్‌పర్సన్ సునీల్ భారతి మిత్తల్ స్థానంలో బాధ్యతలు చేపట్టనున్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుమతికి లోబడి 2026 అక్టోబర్ 1 నుంచి ఆమె ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. సునీల్ భారతి మిత్తల్ సెప్టెంబర్ 30, 2026తో నాన్




ఎగ్జిక్యూటివ్ ఛైర్‌పర్సన్ పదవి నుంచి తప్పుకోవడంతో పాటు బ్యాంక్ బోర్డు నుంచి వైదొలగనున్నారు. దీంతో 2016 ఏప్రిల్‌లో ప్రారంభమైన ఆయన పదవీకాలం ముగియనుంది. ప్రస్తుతం ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ బోర్డులో స్వతంత్ర డైరెక్టర్‌గా ఉన్న శబ్నమ్ సిన్హా మూడేళ్ల పాటు ఛైర్‌పర్సన్‌గా కొనసాగనున్నారు. మిట్టల్ హయాంలో ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ వినియోగదారులు, సంస్థల కోసం అందించే బ్యాంకింగ్ సేవలను విస్తరించడంతో పాటు ఆదాయం పరంగా దేశంలోనే అతిపెద్ద పేమెంట్స్ బ్యాంక్‌గా ఎదిగిందని కంపెనీ తెలిపింది.

## బ్యాంకుల్లో అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు రూ.1లక్షకోట్లు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** దేశంలోని వివిధ బ్యాంకుల్లో డిపాజిట్ చేసి, మర్చిపోయిన, క్లెయిమ్ చేసుకోని సొమ్ము విలువ దాదాపు రూ.1 లక్ష కోట్లు ఉంటుందని ఆర్బీఐ తెలిపింది. పార్లమెంట్‌లో ఆర్థిక శాఖ ఇటీవల వెల్లడించిన వివరాల ప్రకారం జనవరి 31, 2026 నాటికి దేశంలోని బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని సొమ్ము రూ.98,073. దీనికి సంబంధించిన వివరాల్ని గతంలోనే వెల్లడించింది. ఈ సొమ్మును గురించి తెలుసుకునేందుకు అవకాశాలు కూడా కల్పించింది. ఇందుకోసం ఆర్బీఐ ఉద్గామ్ అనే పోర్టల్‌ను కూడా ఏర్పాటు చేసింది. ఈ పోర్టల్ ద్వారా ఎవరైనా తమకు సంబంధించిన లేదా మర్చిపోయిన లేదా మరణించిన తమ వారి బ్యాంకు డిపాజిట్లకు సంబంధించిన వివరాలు తెలుసుకోవచ్చు. సంబంధిత బ్యాంకుల్ని సంప్రదించి, తమ డబ్బు అందడానికి




కావాల్సిన ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఆ డబ్బు వారికి అందుతుంది. చాలా మంది తమ డబ్బును రహస్యంగా దాచుకోవడం కోసం తమవారికి తెలియకుండా బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తుంటారు. అలాంటి వారు వాటి వివరాల్ని మర్చిపోవచ్చు. లేదా వారు మరణించి ఉండొచ్చు. దీంతో ఆ డబ్బు బ్యాంకులో అలాగే, నిలిచిపోతుంది. ఒక బ్యాంకులో రెండేళ్లకంటే ఎక్కువ కాలం డిపాజిట్లకు సంబంధించి ఎలాంటి లావాదేవీ జరగకుంటే ఆ ఖాతాను నిర్వహణలో లేని లేదా నిలిచిపోయిన ఖాతాగా గుర్తిస్తారు. ఆ తర్వాత పదేళ్లపాటు ఆ ఖాతాను ఎవరూ క్లెయిమ్ చేసుకోకుంటే ఆ నిధిని డీఈఏకు తరలిస్తారు. ఈ డబ్బు బదిలీ అయినంత మాత్రాన సంబంధిత వ్యక్తులు లేదా వారి కుటుంబ సభ్యులు, చట్టబద్ధమైన అర్హతదారులకు చెందకుండా పోదు.



## రికార్డు స్థాయికి సోయా ఆయిల్ దిగుమతులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధం కారణంగా నల్ల సముద్రం నుంచి సన్‌ఫ్లవర్ ఆయిల్ సరఫరాలకు అంతరాయం ఏర్పడటంతో భారత్ ప్రత్యామ్నాయంగా సోయా నూనె దిగుమతులను భారీగా పెంచుతోంది. ఆగస్టులో దేశంలోకి సోయా నూనె దిగుమతులు రికార్డు స్థాయిలో 6.20 లక్షల టన్నులకు చేరుకోవచ్చని అంచనా. ఆగస్టు సోయా నూనె దిగుమతులు ప్రస్తుత మార్కెటింగ్ సంవత్సరంలోని నెలవారీ సగటు 4,24,549 టన్నుల కంటే దాదాపు 46 శాతం అధికం కానున్నాయి. ప్రస్తుత మార్కెటింగ్ సంవత్సరం నవంబర్‌లో ప్రారంభమైంది. భారత్ సన్‌ఫ్లవర్ ఆయిల్ అవసరాల్లో ఎక్కువ భాగం రష్యా, ఉక్రెయిన్ నుంచే వస్తుంది. రెండు దేశాల మధ్య యుద్ధం కారణంగా ఆగస్టు, సెప్టెంబర్‌లో రావాల్సిన సుమారు 1.50 లక్షల టన్నుల సన్‌ఫ్లవర్ ఆయిల్ సరుకులు ఆలస్యమయ్యాయి. దీంతో ఆగస్టులో సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతులు జూలైతో పోలిస్తే 28 శాతం తగ్గి 1.80 లక్షల టన్నులకు పడిపోవచ్చని అంచనా. ఇది ఫిబ్రవరి తర్వాత అత్యల్ప స్థాయి. రష్యా, ఉక్రెయిన్‌లు పరస్పరం పోర్టులు, సముద్ర మౌలిక వసతులను లక్ష్యంగా చేసుకుంటుండటంతో బ్లాక్ సీ మార్గంలో వంటనూనెల రవాణా కష్టతరంగా మారింది. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలోని రిఫైనర్లపై దీని ప్రభావం ఎక్కువగా ఉంది. పండుగల సీజన్ సమీపిస్తుండటంతో దేశంలో వంటనూనెలకు డిమాండ్ కూడా పెరుగుతోంది. జూలైలో మొత్తం వంటనూనెల దిగుమతులు 10 నెలల గరిష్ఠానికి చేరుకుని 14.8 లక్షల టన్నులుగా నమోదయ్యాయి. అదే సమయంలో సోయా నూనె దిగుమతులు 31 శాతం పెరిగి 4,98,881 టన్నులకు చేరాయి. సెప్టెంబర్‌లోనూ 6 లక్షల టన్నులు దాటే అవకాశంసోయా నూనెకు పెరిగిన డిమాండ్ ఆగస్టుతో ముగిసే అవకాశం కనిపించడం లేదు. సెప్టెంబర్-డిసెంబర్ డెలివరీ కోసం భారత్ ఇప్పటికే దాదాపు 14 లక్షల టన్నుల సోయా నూనెను బుక్ చేసుకున్నట్లు వ్యాపారులు తెలిపారు. సెప్టెంబర్‌లో కూడా నెలవారీ దిగుమతులు 6 లక్షల టన్నులు దాటవచ్చని ఓ డీలర్ అంచనా వేశారు. అర్జెంటీనా, బ్రెజిల్ లతోపాటు చైనా, ఈజిప్ట్, థాయ్‌లాండ్, టర్కీ నుంచి కూడా సరుకులను రిఫైనర్లు కొనుగోలు చేస్తున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.